ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
31-12-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 331 పేజీలు : 10+4 వెల : 8.00

ప్రజాపాలన దరఖాస్తులకు
నేడు, రేపు సెలవు 2లో

సినీనటి జయప్రద అరెస్టుకు ప్రత్యేక టీమ్ 5లో

# జనవరి 22న ఇంటింటా 'రామజ్యోతి'

ఆ రోజు కోసం ప్రపంచం ఎదురుచూస్తోంది..

## అయోధ్యలో 'మహర్షి వాల్మీకి' అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ

రెండు 'అమృత్ భారత్' రైళ్లకు పచ్చజెండా ఊపిన ప్రధాని

15 కి.మీ మేర సాగిన ప్రధాని మెగా రోడ్‌షో



అయోధ్యలో శనివారం అమృత్‌భారత్ రైలును జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని మోడీ

**అయోధ్య, డిసెంబర్ 30:** అయోధ్యలో శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ జరిగే జనవరి 22 చరిత్రలో విశిష్ఠమైన రోజుగా నిలుస్తుందని ప్రధాని మోడీ అన్నారు. ఆ రోజు ప్రతి ఇంటా దీపాలు వెలిగించాలని దేశ ప్రజలను కోరారు. ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్యలో మరికొద్దిరోజుల్లో రామమందిర ప్రారంభోత్సవం అట్టహాసంగా జరగనుంది. ఆ మహాత్కార్యం కోసం యావత్ ప్రపంచం ఎదురు చూస్తోందని ప్రధానమంత్రి అన్నారు. శనివారం అయోధ్య పర్యటనలో ఉన్న ప్రధాని ఈ ఆధ్యాత్మిక నగరంలో నూతనంగా నిర్మించిన వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. 'అయోధ్య విమానాశ్రయానికి త్రికాలదర్శి అయిన మహర్షి వాల్మీకి పేరు పెట్టడం జన్మధన్యంగా భావిస్తున్నా. రోజుకు 10లక్షల మందికి సేవలు అందించేలా ఈ ఎయిర్‌పోర్టును నిర్మించాం. రద్దీ మేరకు రహదారులు విస్తరిస్తాం. అయోధ్యధామ్‌లో ఎక్కడ చూసినా రామనామం వినిపించాలి. ఇక్కడకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం ≫2



# రేపటికి ప్రపంచ జనాభా 800 కోట్లు

అమెరికా జనాభా గణన బ్యూరో వెల్లడి

**వాషింగ్టన్, డిసెంబరు 30:** ప్రపంచ జనాభా ఈ ఏడాది 7.5 కోట్లతవరకూ పెరిగింది. వచ్చే జనవరి ఒకటినాటికి జనాభా 800 కోట్లకు చేరుతుందని యుఎస్ సెన్సస్‌బ్యూరో ప్రకటించింది. ఈ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా జనాభా వృద్ధిరేటు ఒకటిశాతం లోపేనని అదేఅమెరికాలో 0.53శాతం అని తెలిపింది. 2024 ప్రారంభంలో ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సెకనుకు 4.3మంది జన్మిస్తున్నారు. ప్రతి సెకనకు ఇద్దరుమరణిస్తున్నట్లు సెన్సస్‌బ్యూరో అంచనావేసింది. అదే అమెరికాలో ప్రతి తొమ్మిది సెకన్లకు ఒకరు జన్మిస్తుంటే, ప్రతి 9.5 సెకన్లకు ఒకరు మరణిస్తున్నట్లు అధ్యయనంలో తేలింది. అమెరికా చరిత్రలో 2020 దశాబ్దం అత్యంత నిఆదానంగా నాలుగుశాతంలోపే జనాభావృద్ధినమోదుచేసిన దశాబ్దంగా నిలిచిపోఉన్నదని బ్రూకింగ్స్ ఇన్‌స్టిట్యూట్ వెల్లడించింది. ఏడాదికాలంగా ప్రపంచ వ్యాప్తంగా ఒకటిశాతం జనాభా వృద్ధిచెందిందని తెలిపారు. అమెరికాలో కొత్తగా 1.7 మిలియన్ల మంది జన్మించారని, కొత్తసంవత్సరం నాటికి 335.8 మిలియన్ల జనాభాగా మారుతుందని యుఎస్‌సెన్సస్ బ్యూరో ≫2

# బడిలేని ఊరు ఉండొద్దు

మూసేసిన పాఠశాలలు వెంటనే తెరవాలి




శనివారం విద్యాశాఖ సమీక్ష అనంతరం విద్యార్థులతో సిఎం రేవంత్. చిత్రంలో లింబాద్రి

## రాష్ట్రంలో డిఎస్సీ నిర్వహణకు ఏర్పాట్లు

టీచర్ల ప్రమోషన్లు, బదలీల సమస్యలను పరిష్కరించాలి

విద్యాశాఖ సమీక్షలో అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు లేరని మూసేసిన పాఠశాలలను వెంటనే తెరపించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు ఎంతమంది ఉన్నా ప్రభుత్వ పాఠశాలను కొనసాగించాల్సిందేనని.. రాష్ట్రంలో పాఠశాల లేని పంచాయతీ ఉండకూడదన్నారు. ఆఖరికి మారుమూల తండా అయినా తప్పకుండా ఒక ప్రభుత్వ పాఠశాల ఉండాల్సిందేనని.. ఏ ఒక్క బాలుడు, బాలికగానీ చదువుకై ఇతర గ్రామాలకు, పట్టణాలకు వెళ్లే పరిస్థితి ఉండొద్దన్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు తీసుకున్న తరువాత మొదటిసారి విద్యాశాఖపై సమీక్షను నిర్వహించారు. ఇప్పటి వరకు విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడంతో.. శాఖ ప్రస్తుతం ముఖ్యమంత్రి దగ్గరే ఉంది. శనివారం సచివాలయంలో జరిగిన విద్యాశాఖ సమీక్ష సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతవిద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, పాఠశాల విద్య కమిషనర్ శ్రీదేవసేన, సీఎంవో అధికారులు శేషాద్రి, షానవాజ్ ఖాసీం పాల్గొన్నారు. ఎంతమంది పిల్లలున్నా ప్రభుత్వ పాఠశాలలను నడపాల్సిందేనని.. విద్యార్థులు లేరనే నెపంతో మూసివేసిన అనిన పాఠశాలలను తెరిపించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం వెంటనే మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులను భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయడానికి డీఎస్సీ నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. సమీక్షలో మన ఊరు-మన బడికార్యక్రమంలో జరిగిన పనుల పురోగతి సమీక్షించారు. ఇంకా మిగిలిపోయిన పనులను పూర్తి చేసి, రాష్ట్రంలోని అన్ని పాఠశాలలను ఉత్తమ పాఠశాలలుగా తీర్చిదిద్దాలన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదలీలలో ఉనన అవాంతరాలపై దృష్టి సారించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బదలీల అంశంలో ఉన్న అవాంతరాలను, అభ్యంతరాలను అధిగమించడానికి ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో చర్చలు జరపాలని, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలన్నారు. విద్యాలయాలకు విద్యుత్ బిల్లులకు సంబంధించి కేటగిరి మార్పునకు తీసుకోవల్సిన చర్యల గురించి అధికారులకు సీఎం రేవంత్ సూచనలు చేశారు. విద్యాలయాలకు వ్యాపార, పారిశ్రామిక కేటగిరి కింద బిల్లులు వసూలు ≫2



గమనిక:
ఆదివారం అనుబంధం బదులుగా నేటి సంచికతో 2024 'వార్త' క్యాలెండర్ ఉచితంగా అందుకోండి.
-సర్క్యులేషన్ మేనేజర్

# అప్పుల ఊబిలో విద్యుత్



శనివారం మణుగూరులో పవర్ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న డిప్యూటీ సిఎం భట్టి

జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కమ్‌ల ద్వారా రూ.లక్ష కోట్ల రుణాలు తెచ్చిన కెసిఆర్ ప్రభుత్వం

అన్ని లెక్కలూ అవకతవకలే

భద్రాద్రి, యాదాద్రి పేరుతో మరో రూ. 50 వేల కోట్ల అప్పు

డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 30:** ప్రభుత్వం ఏర్పాటు కాగానే గత ప్రభుత్వం చేసిన అప్పులపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసినట్లు, మిగులు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద అప్పుల ఊబిలోకి నెట్టివేసిందని డిస్కమ్‌లు, జెన్కోలు, ట్రాన్స్‌కో పేర్లతో లక్ష కోట్ల రూపాయలు అప్పులు చేసి ఆర్థికంగా రాష్ట్రాన్ని ఆందోళనకర పరిస్థితిలోకి నెట్టిందని తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనపై తెలంగాణ రాష్ట్ర డిప్యూటి సీఎం, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆవేధన వ్యక్తం చేశారు. ఆయన శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్)ను సందర్శించి పరిశీలించారు. తొలుత బీటీపీఎస్ ఆవరణలోని స్విచ్ యార్డు నందు విద్యుత్ శాఖ ఇంజనీర్లతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికారికంగా శ్వేతపత్రం ద్వారా విద్యుత్ సంస్థలు అందించిన లెక్కల ప్రకారం తెలంగాణ పవర్ సెక్టార్ పూర్తి ఆందోళనకర పరిస్థితిలో ఉందన్నారు. ప్రభుత్వం చెల్లించాల్సిన అప్పులు బకాయిలతో విద్యుత్ రంగం పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయిందన్నారు. పదేళ్ల తెలంగాణ నూతన రాష్ట్రంలో పాలకులుగా వ్యవహరించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందన్నారు. జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కమ్‌ల ద్వారా రూ.81,516 కోట్ల అప్పులు తీసుకువచ్చిన గత ప్రభుత్వం పదేళ్లలో ప్రభుత్వం నుండి డిస్కమ్ సంస్థలకు బకాయిలు పడ్డ రూ.28,842 కోట్ల రుణాల ద్వారా మొత్తంగా రూ.1,10,358 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పడ్డ అప్పులు తెలంగాణ ప్రజలపై భారంగా పడ్డాయన్నారు. మీ వస్తేనే కరెంటు ఉంది. మీ ఇస్తేనే కరంటు వస్తుంది. మేము మాత్రమే 24 గంటల కరెంటు ఇచ్చామంటూ ప్రకటనలు చేసిన బీఆర్ఎస్ పాలకులు విద్యుత్ పేరుతో చేసిన అప్పులు రాబోయే తరాలను కూడా తాకట్టుపెట్టే విధంగా ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారు. విద్యుత్ కొనుగోళ్ల పేరుతో రూ. 30,406 కోట్లు వెచ్చించిన గత ప్రభుత్వం సింగరేణి సంస్థకు విద్యుత్ కొనుగోళ్ల రూపంలో కట్టాల్సిన బకాయిలు రూ.19,431 కోట్లు కాగా జెన్‌కో నుంచి కొనుగోలు చేసిన విద్యుత్ 9,743 కోట్లు వెచ్చించడం ద్వారా తెలంగాణ ప్రభుత్వం కేవలం విద్యుత్ కొనుగోలు రూపంలో రూ.59,580 కోట్లు అప్పులు చూపిస్తుందన్నారు. 2014 నాటికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఈవ్యయంకేవలం రూ.2,759 కోట్లు కాగా తొమ్మిదిన్నరేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం పవర్ పర్చస్ పేరుతో ఇంత మొత్తంలో అప్పులు చేసిందన్నారు. ఇదే కాక కొత్త ప్రాజెక్టులు కడుతున్నామంటూ భద్రాద్రి, యాదాద్రి పేరుతో మరో రూ.50వేల కోట్లు అప్పు చేసిందని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క బీఆర్ఎస్ పాలనపై మండిపడ్డారు. అందివచ్చిన ప్రతి శాఖని తాకట్టు పెట్టి తెలంగాణ ఆర్థిక రంగాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం ఆందోళనలోకి నెట్టేసిందన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల తర్వాత నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన తొలిశాసన ≫2



ప్రజాపాలన దరఖాస్తులు

# అమ్మితే ఖబడ్దార్

ముఖ్యమంత్రి రేవంత్ ఆగ్రహం

రైతుభరోసా, పింఛన్లపై అపోహాలు వద్దు

కొత్త వారే దరఖాస్తు చేయాలి

అధికారులతో సిం రేవంత్‌రెడ్డి సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్30:** ప్రజాపాలన దరఖాస్తుల అమ్మకాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దరఖాస్తుదారులకు అవసరమైనన్ని దరఖాస్తులు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన దరఖాస్తుల సరళి, క్షేత్రస్థాయిలో పరిస్థితులపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సిఎం కార్యదర్శి శేషాద్రి, ఇతర ఉన్నతాధికారులతో శనివారం సచివాయలంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ అధికారులకు పలు ఆదేశాలు జారీచేశారు. దరఖాస్తులు ఎవరైనా అమ్మితే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చారు. ఈమేరకు అవసరమైనన్ని ప్రజాపాలన దరఖాస్తులను అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతుబంధు, పింఛన్లపై అపోహాలు వద్దని స్పష్టం చేశారు. గతంలో లబ్దిపొందని వారు, కొత్తగా లబ్ధి పొందాలనుకునేవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతుబంధు,పింఛన్లు పాత లబ్దిదారులకు యథావిధిగా ఈ పథకాలు అందుతాయని, ఈ విషయంలో ప్రజలు ఎలాంటి గందరగోళానికి గురికావొద్దన్నారు. రాష్టంలో ఈనెల 28వ తేది నుంచి ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభమైన నేపథ్యంలో ఇప్పటి వరకు జరిగిన గ్రామసభలు, దరఖాస్తుల వివరాలు, ప్రజాపాలన దరకాస్తులు స్వీకరిస్తున్న విధానం, ప్రజల్లో స్పందనకు ≫2

## హైకోర్టు అడ్వొకేట్ జనరల్‌గా సుదర్శన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్30, ప్రభాతవార్త:** తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ జనరల్‌గా సీనియర్ న్యాయవాది ఎ సుదర్శన్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శి రెండ్ల తిరుపతి శనివారం జీఓ 636 ఉత్తర్వులు జారీ చేశారు. ఎజి నియామకానికి సంబంధించి రాష్ట్రప్రభుత్వం పంపించిన సిఫార్సుల ఫైలును శుక్రవారం పొద్దుపోయాక గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆమోదించగా ఇవాళ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. అడ్వకేట్ జనరల్‌గా నియమితులైన సుదర్శనరెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రస్తుత జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం రేచ్‌పల్లి గ్రామంలో సామాన్య రైతు కుటుంబంలో 1959 జూలై 25న జన్మించారు. జగపతిరెడ్డి, బుచ్చమ్మ ఆయన ≫2

## రేపటి నుంచి నుమాయిష్

ప్రారంభించనున్న సిఎం రేవంత్

**హైదరాబాద్ (గోషామహల్), డిసెంబర్ 30:** జనవరి మాసం వస్తుదంటే చాలు నగర ప్రజలకు అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన(ఎగ్జిబిషన్) గుర్తుకు వస్తుంది. ప్రతి ఏడు మాదిరిగానే ఈ యేడు కూడా ఎగ్జిబిషన్‌ను ఘనంగా నిర్వహించేందుకు సొసైటి నాయకుల ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు. జనవరి ఒకటవ తేది నుంచి నలభై ఐదు రోజుల పాటు నగర ప్రజలను అలరించేందుకుగాను ఎగ్జిబిషన్ సర్వాంగులతో తీర్చిదిద్దుతున్నారు. 83వసం తాల అఖిలభారత ఎగ్జిబిషన్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ≫2

# న్యూఇయర్ వేడుకలకు భారీగా ఆంక్షలు



ఆదివారం రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు ట్యాంక్‌బండ్, ఓఆర్ఆర్, పివిఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే సహా పలు మార్గాలు మూసివేత

మందు బాబులు, డ్రగ్స్ సేవించిన వారి భరతం పట్టేందుకు స్పెషల్ డ్రైవ్.. బార్ అండ్ రెస్టారెంట్లు, పబ్‌లపై గట్టి నిఘా

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** నూతన సంవత్సర వేడుకలకు హైదరాబాద్ ముస్తాబవడంతో ఇందుకు అనుగుణంగా పోలీసు శాఖ భద్రతా చర్యలు చేబట్టి ంది. 2024కు స్వాగతం పలికేందుకు ప్రజలు రోడ్లపై ఇష్టానుసారం రాకుండా వుండేందుకు అనేకచోట్ల ఆంక్షలు విధించింది. ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్ లను ఆదివారం రాత్రి పది గంటల నుంచి తెల్లవారు జామున రెండు గంటల వరకు మూసివేయనున్నారు. ఇదే సమయంలో సైబరాబాద్, రాచకొండ పరిధుల్లోనూ ట్రా ఫిక్ ఆంక్షలు అమల్లో వుంటాయి. హైదరాబాద్ వరకు వస్తే ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్, ఎన్టీఆర్ మార్గ్ మార్గాలు మూసివేయనుండడంతో ఈ మార్గాలలో రాకపోకలు సాగించే వాహనదారులు ఆంక్షల సమయంలో సమీపంలోని ఇతర మార్గాల గుండా ప్రయాణాలు సాగించాల్సి వుంటుంది. ఈ మార్గాలలో పోలీసులు సూచనల మేరకు వాహనదారులు ప్రయాణాలు సాగించాల్సి వుంటుంది. నగరంలోని బేగంపేట్, లంగర్‌హౌస్ పై ఓవర్ బ్రిడ్జి మినహా అన్ని ఫ్లై ఓవర్‌లను ఆంక్షల సమయంలో మూసి వేస్తారు. ఇక సైబరాబాద్, రాచకొండ పరిధుల వరకు వస్తే అవుటర్ రింగు రోడ్డును రాత్రి పది గంటల నుంచి తెల్లవారు జామున ఐదు గంటల వరకు మూసి వేస్తారు. ఈ సమయంలో కేవలం విమానాశ్రయ ప్రయాణీకులు, తగిన అనుమతులు వుండి దూర ప్రయాణం చేసే భారీ వాహనాలకు మాత్రమే అనుమతిస్తారు. దీంతో పాటు దుర్గం చెరువు, ≫2

## మార్చి 18 నుంచి టెన్త్ పరీక్షలు

ఏప్రిల్ 2 దాకా కొనసాగింపు

సైన్స్ పరీక్ష రెండు రోజులు

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో 10వ తరగతి వార్షిక పరీక్షలు మార్చి 18 నుంచి ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 2వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. ఇందుకు సంబంధించి పరీక్షల షెడ్యూల్‌ను ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ కృష్ణారావు శనివారం విడుదల చేశారు. ఈ సారి సైన్స్ పరీక్షను రెండు రోజులపాటు నిర్వహించనున్నారు. మొదటిరోజుపార్ట్-1లో ఫిజికల్ సైన్స్‌ను, రెండో రోజు ఫార్ట్-2లో బయాలాజికల్ పరీక్షను నిర్వహించనున్నారు. మిగిలిన పరీక్షలను ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నాం 12.30గంటల వరకు నిర్వహించనుండగా.. సైన్స్ పరీక్షను ఉదయం ≫2



శనివారం హైదరాబాద్‌లో సిఎం రేవంత్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొన్న సింధూ

# హైకోర్టు అడ్వొకేట్ జనరల్‌గా సుదర్శన్‌రెడ్డి

≫ తల్లిదండ్రులు. సుదర్శనరెడ్డికి భార్య రేణుక, కూతురు మహిత, కొడుకు ఆదిత్య ఉన్నారు. సాఫ్‌వేర్ ఇంజినీరు ఆయిన మహిత డాక్టర్ సంతోష్ రెడ్డిని వివాహం చేసుకుని అమెరికాలో స్థిరపడ్డారు. కుమారుడు ఆదిత్య ,కోడలు ఆకాంక్ష ఐఎస్‌బిలో ఎంబిఎ పూర్తి చేశారు. ముగ్గురు అక్కలు విజయ, వనజ, జలజ ఉన్నారు. నగరంలోని సెయింట్ పాల్స్ స్కూల్‌లో సుదర్శన్ రెడ్డి పాఠశాల విద్యను అభ్యసించారు. నిజాం కళాశాలలో డిగ్రీ చదివారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. 1984-85 మధ్య ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థిసంఘం అధ్యక్షుడిగా కూడాబాధ్యతలు నిర్వహించి మంచి పేరు తెచ్చుకున్నారు. 1985లో బార్ కౌన్సిల్ లో ఎన్‌రోల్ అయ్యారు. రాజ్యాంగం, సివిల్, క్రిమినల్ కేసులు వాదించడంలో దిట్టగా పేరుంది. 2009 - 2010 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా ఉన్నారు. 2011 నుంచి 2014 వరకు ఉమ్మడి రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ జనరల్‌గా సేవలందించారు. ఉమ్మడి రాష్ట్రానికి చివరి ఎజిగా ఉన్న ఘనత సుదర్శనరెడ్డికి దక్కింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బిఆర్‌ఎస్ హాయాంలో ఎజిగా నియమితులైన బిఎస్ ప్రసాద్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి అడ్వకేట్ జనరల్‌గా ముగ్గురు పేరున్న సీనియర్ న్యాయవాదుల పేర్లను పరిశీలించి తుదకు సుదర్శన్ రెడ్డి పేరునే ఫైనల్ చేశారు.

# అప్పుల ఊబిలో విద్యుత్

≫ సభ సమావేశాల్లో సాధ్యమైనంత మేరకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం తమ రెండు పర్యాయాల పాలనలో అభివృద్ధి పేరుతో చేసిన అప్పుల చిట్టాను శ్వేతపత్రం రూపంలో ప్రజలకు తెలిపే ప్రయత్నం చేసిందన్నారు. ఇన్నివేల కోట్ల రూపాయల అప్పులతో ఆందోళనకరంగా ఉన్న ఈ రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి విజ్ఞతతో ప్రణాళికబద్ధంగా ముందుచూపుతో ఆలోచన చేసి ముందడుగు వేస్తున్నామన్నారు. 2017 నాటికి సబ్ క్రిటికల్ టెక్నాలజీ ద్వారా గతంలో నిర్మించిన థర్మల్ పవర్ ప్రాజెక్టులను మార్పులు చేయాలన్న నిబంధనలు కూడా బీఆర్‌ఎస్ పాలకులు ఉల్లంఘించడం ద్వారా బీటీపీఎస్ నిర్మాణం ప్రభుత్వంపై పెద్ద భారంగా పరిణమించిందన్నారు. ఈ నిర్మాణం ద్వారా పర్యావరణానికి కూడా పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ పర్యటనలో ఆయన వెంట జెన్కో సీఅండ్ఎండీ సయ్యద్ ఆలీ మూర్తాజా రిజ్వీ, టీఎస్ఎన్‌పీడీసీఎల్ సీఅండ్ఎండీ కె.వరుణ్‌రెడ్డి, సీఎంఓఎస్డీ కృష్ణభాస్కర్, పినపాక, వైరా శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, రాములు నాయక్, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య, జెన్కో డైరెక్టర్లు లక్ష్మయ్య, సచ్చిదానందం, సీఈలు హనుమాన్, బాలరాజు, బిచ్చన్న, రత్నాకర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ పరీక్షలు

≫ 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహిస్తారు. గత ఏడాది నుంచి టెన్త్ విద్యార్థులకు 11 పేపర్లను కాకుండా 6 పేపర్లతో పరీక్షలను నిర్వహించారు. ఈ ఏడాది 6 పేపర్లను 7 రోజుల్లో నిర్వహించనున్నారు.

**ఎస్ఎస్‌సీ పరీక్షల షెడ్యూల్**

మార్చి 18- ఫస్ట్ లాంగ్వేజ్
మార్చి 19- సెకండ్ లాంగ్వేజ్
మార్చి 21- థర్డ్ లాంగ్వేజ్(ఇంగ్లీష్)
మార్చి 23- గణితం
మార్చి 26- సైన్స్(పార్ట్-1 భౌతిక శాస్త్రం)
మార్చి 28- సైన్స్(పార్ట్-2 జీవ శాస్త్రం)
మార్చి 30- సోషల్ స్టడీస్
ఏప్రిల్ 01- ఓఎస్ఎస్‌సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-1
ఏప్రిల్ 02- ఓఎస్ఎస్‌సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-2

**జనవరి 2 నుంచి విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు జనవరి 2 నుంచి స్పెషల క్లాసులను నిర్వహించనున్నారు. ఎస్ఎస్‌సీలో ఉత్తీర్ణత శాతం పెంచడానికి ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంది. ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు సాయంత్రం 4.45 గంటల నుంచి 5.30 గంటల వరకు స్పెషల్ క్లాసులను నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 29 వరకు స్పెషల్ క్లాలులను నిర్వహించనున్నారు.

# జనాభా 800 కోట్లు

≫ వెల్లడించింది. 2020నుంచి 2030 వరకూ పదేళ్లపాటు నాలుగుశాతం మాత్రమే జనాభావృద్ధి రేటు ఉంటుందని తెలిపింది. 1930లో ఏర్పడిన భారీ మాంద్యం తర్వాత వృద్ధి రేటు కూడా 7.3శాతంగానే నమోదయింది. 2024 ప్రారంభంలో అమెరికా ప్రతి తొమ్మిది సెకన్లకు ఒకరి జననం, ప్రతి 9.5 సెకన్లకు ఒకరి మరణం సంభవిస్తుందని బ్యూరో అంచనా వేసింది.

అయితే జనాభా తగ్గదలను వలసలు అరికట్టవచ్చని సూచించింది. ప్రతి 28.3 సెకన్లకు ఒకరు వలస వస్తున్నట్లు అంచనావేసింది. జననమరణాలు, అంతర్జాతీయంగా వలసలు కారణంగా అమెరికా జనాభా ప్రతి24.2సెకన్లకు ఒకరుచొప్పున పెరిగే అవకాశం ఉందనిసెన్సస్‌బ్యూరో తెలిపింది. 2050 నాటికి ప్రపంచంలో మొత్తంజనాభా 970 కోట్లకు చేరుతుందని ఐక్యరాజ్య సమితి కూడా ఇప్పటికే అంచనా వేసిన సంగతి తెలిసిందే.

# న్యూఇయర్ వేడుకలకు భారీగా ఆంక్షలు

≫ కేబుల్ బ్రిడ్జి, జెఎన్‌టియు ఫ్లై ఓవర్, గచ్చిబౌలి శిల్పా లే అవుట్, గచ్చిబౌలి ఫ్లై ఓవర్, మైండ్ స్పేస్ ఫ్లై ఓవర్, బయో డైవర్సిటీ పార్క్ ఫ్లై ఓవర్ లెవల్ 1, 2, రోడ్ నంబర్ 45 ఫ్లై ఓవర్, షేక్ పేట్ ఫ్లై ఓవర్, సైబర్ టవర్ ఫ్లై ఓవర్, ఫోరం మాల్ ఫ్లై ఓవర్, బాలాన గర్ బాబు జగజీవన్ రాం ఫ్లై ఓవర్, కెలాపూర్ ఫ్లై ఓవర్‌లపై వాహనాలను ఆదివారం రాత్రి 10 గంటల నుంచి తెల్లవారుజామున రెండు గంటల వరకు అనుమతించరు. ఆంక్షల సమయంలో వాహనదారులు ఇతర ప్రాంతాల మీదుగా వెళ్లాల్సి వుంటుంది. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని మందు బాబులు, డ్రగ్స్ సేవించిన వారి భరతం పట్టేందుకు ట్రై కమిషనరేట్ల పోలీసులు ఆదివారం రాత్రి నుంచి తెల్లవారుజామున ఆరు గంటల వరకు డ్రంకన్ డ్రైవ్‌లు నిర్వహించనున్నారు. ఇదే సమయంలో రహదారులు, బహిరంగ ప్రాంతాలలో ఎవరైనా మద్యం సేవించినా, నూతన సంవత్సర వేడుకలు నిర్వహించినా కఠినంగా వ్యవహరిస్తారు. నూతన సంవత్సర వేడుకల సమయంలో వాహనదారులు ఎక్కడా అతివేగంతో వెళ్లరాదని పోలీసులు కోరారు.

**బార్ అండ్ రెస్టారెంట్లు, పబ్‌ల వద్ద నిఘా**

ఇదిలావుండగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించే సంస్థలతో పాటు బార్ అండ్ రెస్టారెంట్లు, పబ్‌ల నిర్వాహకులు పరిమితికి మించి పాసులు ఇవ్వడం లేదా టికెట్లు విక్రయించడం చేయకూడదని, వేడుకలకు సంబంధించిన వివరాలను ముందుగానే తెలియపరచాలని పోలీసులు సూచించారు. వేడుకలు సాఫీగా సాగేందుకు నిర్వా హకులు ఎక్కువ మంది ఉద్యోగులను నియమించుకోవాలని, రాకపోకలకోసం వేరు వేరుగా మార్గాలు వుండాలని వారు తెలిపారు. వేడుకలు జరిగేచోట తప్పించి బయట ఎలాంటి డిజెలు పెట్టరాదని పోలీసు అధికారులు పేర్కొన్నారు. వేడుకలు జరిగే ప్రాంతం తప్పించి బయట ఎలాంటి ధ్వని కాలుష్యం రాకూడదని, ఇరుకుపొరుగు వారికి ఎలాంటి ఇబ్బంది కలిగించినా చర్యలు తప్పవని పోలీసు అధికారులు హెచ్చరించారు. వేడుకల్లో పాటలు పాడేవారు ముందుగా నిర్ణయించిన వేదికలోనే వుండాలని, జ నం మధ్యకు రాకూడదని, ఈ సందర్భంగా అశ్లీలంగా వ్యవహరించకూడద`ని అధికారులు తెలిపారు. వేడుకల్లో ఎలాంటి మాదకద్రవ్యాలకు ఆస్కారం వుండకూడదని, ఈ విషయంలో తేడావస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. వేడుకలు జరిగేచోట సిసి కెమెరాలు వుండాలని, రాకపోకలు జరిగే ప్రాంతాలలో 50 గజాల వరకు కనిపించేలా చూడాలని అధికారులు కోరారు. వేడుకలు జరిగేచోట ఎలాంటి గొడవలు జరగకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని వారు సూచించా రు. ఈ క్రమంలో పోలీసుల సూచనలను పాటించాలని అధికారులు తెలిపారు. వేడుకల కోసం సర్కారు అనుమతి ఇచ్చిన అర్ధరాత్రి ఒంటి గంట తరువాత మద్యం సర ఫరా చేయరాదని, ఎక్కడా బాణాసంచా కాల్చరాదని, వేడుకల్లో మద్యం తాగిన వారు గలాటా చేయకుండా చూడాల్సి న బాధ్యత నిర్వాహకులదేనని పోలీసు అధికారులు పేర్కొన్నారు. వేడుకలు జరిగేచోట్ల పార్కింగ్‌కు ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలని, ఇందుకోసం తగిన సిబ్బందిని నియమించాలని, మద్యం తాగిన వారు వాహనాలు నడపకుండా చూసే బాధ్యతను నిర్వాహకులు తీసుకోవాలని పోలీసులు తెలిపారు. అతిగా మద్యం తాగే వారి విషయంలో జాగ్రత్తగా వుండాలని, మద్యం తాగి వాహ నాలు నడిపే వారిపై కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు. నూతన సంవత్స వేడుకలు ముగిసిన తరువాత అతి వేగంతో వెళ్లేవారిపైనా చర్యలు తీ సుకుంటామని, మైనర్లు వాహనాలు నడపకుండా చూడాలని నిర్వాహకులను అధికారులు ఆదేశించారు. వేడుకల రోజున షీ బృందాలను రంగంలో దించనున్నారు. ఎక్క డైనా ఎవరైనా మహిళలను ఇబ్బందులకు గురిచేస్తే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటారు.

# దరఖాస్తులు అమ్మితే ఖబడ్దార్

≫ సంబంధించి పూర్తి వివరాలను అధికారులకు అడిగి తెలుసుకున్నారు. రెండు రోజులుగా సుమారు 15లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయని సిఎం రేవంత్‌రెడ్డికి అధికారులు వివరించారు. ప్రతి రోజు ఉదయం నుంచి ఆర్జీదారులు బారులు తీరారని తెలిపారు. దరఖాస్తుల కొరత,నిబంధనలపై అనుమానాలపై సమీక్షలో చర్చ జరిగింది. దరఖాస్తుల కొరతలేకుండా అవసరమైనన్ని దరఖాస్తులు అందుబాటులో ఉంచాలన్నారు. దరఖాస్తు చేసుకోవాలనుకునేవారికి ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు. ప్రజాపాలన క్యాంపులలో దరఖాస్తుదారులకు తాగునీరు, సరైన నీడ కోసం టెంట్లు, ఇతర ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలంటూ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

మరోవైపు ప్రజా పాలన కార్యక్రమానికి దరఖాస్తుల వెల్లువ కొనసాగుతోంది. ఆరు గ్యారంటీ పథకాల కోసం రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజుల్లో 15,59,276 దరఖాస్తులు వచ్చాయి. తొలిరోజు దరఖాస్తులు 7లక్షలకు పైగా వస్తే, రెండో రోజు తెలంగాణ వ్యాప్తంగా 8,12,862 వచ్చాయి. దరఖాస్తులు తామే ఉచితంగా ఇస్తామని అధికారులు చెబుతున్నారు. అయినా కేంద్రాల సమీపంలో బయటి వ్యక్తులు రూ.20 నుంచి 100 వరకు ఫారాలను అమ్ముతున్నారు. మరోవైపు దరఖాస్తుల్లో నింపాల్సి న అంశాలు, పథకాలకు సంబంధించిన నిబంధనలపై ప్రజల్లో అనేక అనుమానాలు నెలకొన్నాయి. అధికారులు ఒక్కొక్కరు ఒక్కో తీరుగా చెబుతుండటంతో మరింత గందరగోళానికి దారి తీస్తోంది.



అయోధ్యలో శనివారం అమృత్‌భారత్ రైలును ప్రారంభించిన అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తున్న ప్రధాన మంత్రి మోడీ

# జనవరి 22న ఇంటింటా 'రామజ్యోతి'

≫ కలగకుండా ఉండేందుకు అన్ని వసతులతో టౌన్‌షిప్‌లు నిర్మిస్తున్నాం అని తెలిపారు. అనంతరం వచ్చే నెల జరగబోయే రామమందిర ప్రారంభోత్సవంపై ప్రధాని మాట్లాడుతూ 2024 జనవరి 22వ తేదీన అయోధ్యలో జరిగే ప్రాణప్రతిష్ఠ కోసం ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురు చూస్తోంది. హిందూస్థాన్ చరిత్రలో జనవరి 22 విశిష్ఠమైన రోజుగా నిలుస్తుంది. ఆ రాత్రి దేశంలోని ప్రతి ఇంట రామ జ్యోతి వెలిగించాలి. ఒకప్పుడు రామ్‌లల్లా టెంట్(షామియానా)లో ఉండాల్సి న పరిస్థితి నెలకొంది. ఇప్పుడు ఆయనకు పక్కా ఇంటిని అత్యంత సుందరంగా నిర్మించాం. ఆయనతోపాటు దేశంలో 4 కోట్ల మందికి మేం పక్కా గృహాలు కట్టించాం అని మోడీ తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రధాని కీలక సూచన చేశారు. జనవరి 22న ప్రాణ ప్రతిష్ఠకార్యక్రమాన్ని ప్రత్యక్షంగా తిలకించాలని కోరుకుంటారు. కానీ అది అందరికీ సాధ్యపడదని మీకు తెలుసు. అందుకే, రద్దీ దృష్ట్యా జనవరి 22న భక్తులు అయోధ్యకు రావొద్దు. ఆ మరుసటి రోజు అంటే జనవరి 23 నుంచి జీవితాంతం శ్రీరాముడిని దర్శించుకోవచ్చు అని మోడీ సూచించారు. భక్తులు ఇబ్బంది పడకూడదనే ఈ సూచన చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఉదయం అయోధ్య చేరుకున్న ప్రధాని మోడీ తొలుత 15 కిలోమీటర్ల మేర మెగా రోడ్‌షోలో పాల్గొన్నారు. అనంతరం ఆయోధ్యకు చేరుకున్న ప్రధాని తొలుత 15 కి.మీ మేర మెగారోడ్ షోలో పాల్గొన్నారు. అనంతరం ఆధునిక హంగులతో అభివృద్ధి చేసిన అయోధ్య ధామ్ రైల్వే స్టేషన్‌ను ప్రారంభించారు. రెండు అమృత్ భారత్ రైళ్లను పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. అక్కడి నుంచి నేరుగా విమానా శ్రయం చేరుకున్న ప్రధాని వాల్మీకి ఎయిర్ పోర్టును ప్రారంభించారు. దీంతోపాటు రూ.15,700కోట్ల విలువైన పలు అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేశారు.

**అయోధ్య విమానాశ్రయ విశేషాలు..**

అయోధ్యలోని మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయం పనులను రికార్డు సమయంలో కేవలం 20 నెలల్లోనే పూర్తిచేసినట్లు విమానాశ్రయ ప్రాధికార సంస్థ ఛైర్మన్ సంజీవ్ కుమార్ వెల్లడించారు. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో రామాయలయ ప్రారంభోత్సవం వేళ స్థానికంగా నిర్మించిన అంతర్జాతీయ విమానాశ్రయం సకల హంగులతో ముస్తాబైంది. మహర్షి వాల్మీకి అంతర్జాతీ విమానాశ్రయంగా పేరు పెట్టిన దీన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేడు ప్రారంభించారు. ఎయిర్‌పోర్టులోని సౌకర్యాలను పరిశీలించారు. అయోధ్య ఏడాది పొడవునా తీర్థయాత్ర పర్యాటకాన్ని, వ్యాపారాలను ఈ విమానాశ్రయం సులభతరం చేస్తుందన్నారు. భవిష్యత్తులో దీన్ని మరింత విస్తరిస్తామని తెలిపారు.

**అమృత్ భారత్ రైళ్లను ప్రారంభించిన ప్రధాని**

ఉత్తరప్రదేశ్‌లోని ఆధ్యాత్మిక నగరి అయోధ్యలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తన పర్యటనలో అయోధ్యలో ఆధునిక హంగులు రామమందిర చిత్రాలతో పునరుద్ధరించిన అయోధ్య రైల్వేస్టేషన్‌ను ప్రధాని ప్రారంభించారు. ఆయన వెంట యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తదితరులు ఉన్నారు. రైల్వే స్టేషన్ విశేషాలను మంత్రి అశ్విన్ ప్రధానికి వివరించారు. అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ నాన్ ఎసి రైలు పుష్-పుల్‌రైలును ప్రారంభించిన ప్రధానికి రైలు విశేషాలను వివరించారు. అంతేకాకుండా అయోధ్యనుంచే ఆరు అమృత్‌భార్‌రైళ్లనుప్రారంభిస్తున్నట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈసందర్భంగాప్రధానికి వివరించారు. ఈ రైలుకు ముందు వెనుక ఇంజిన్లు ఉంటాయి దీని వలన తక్కువ సమయంలోనేరైలువేగాన్ని అందుకోవడంతోపాటు,ప్రయాణ సమయం ఆదా అవుతుంది. ఇందులో 22 కోచ్‌లు ఉంటాయి. 12 సెకండ్ క్లాస్ త్రీటైర్ స్లీపర్ కాగా .. 8 జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు, రెండు గార్డు కంపార్ట్‌మెంట్స్ ఉంటాయి. ఈ 2 కంపార్ట్‌మెంట్లలో కొంత భాగాన్ని మహిళలకు దివ్యాంగులకు ప్రత్యేకంగా కేటాయిస్తారు. ఈ రైళ్లు గరిష్ఠంగా 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి. ఉదయం అయోధ్యకు చేరుకున్న ప్రధానికి రాష్ట్ర గవర్నర్ ఆనందిబెన్ పటేల్, సీఎం యోగి ఆదిత్యనాథ్ స్వాగతం పలికారు. అనంతరం 15కిలోమీటర్ల మేర జరిగిన రోడ్‌షోలో పాల్గొన్నారు. ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. వివిధ ప్రాంతాలకు చెందిన 1400 మంది కళాకారులు ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 31-12-2023, ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
చవితి ఉ.11.56, మఖ పూర్తి,
వ.రా.7.09-8.56,
దు.సా.4.15-4.59, పూర్వాషాఢ కార్తె
శుభసమయం ఉ.7.00-7.45
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వారఫలం

**మేషం :** సంతకాల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. విలక్షణమైన శైలిని కనబరుస్తారు.

**వృషభం :** ఆదాయ, వ్యయాలు, కొనుగోలు అమ్మకాలు క్రమపద్ధతిలో ఉంటాయి. దైవదర్శనం చేసుకుంటారు.

**మిథునం :** ఎగుమతి, దిగుమతి వ్యాపారాలకు సంబంధించి లాభాలను అందుకోగలు గుతారు.

**కర్కాటకం :** ముఖ్యమైన కార్యక్రమాలకు గాను తేదీలు ఖరారు చేసుకుంటారు.

**సింహం :** ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ మిత్ర వర్గం వలన లాభపడతారు. శుభవార్తాశ్రవణం.

**కన్య :** లౌక్యంగా పనులను చక్కబెట్టుకోగలుగుతారు. సౌమ్యంగా వ్యవహరిస్తారు.

**తుల :** వృత్తి, ఉద్యోగ వ్యాపారాల పరంగా అనుకూల ఫలితాలను అందుకుంటారు. వాహనయోగం.

**వృశ్చికం :** ఎదుటివారి మనోభావాలను చక్కగా అర్థం చేసుకోగలుగుతారు. ధనలాభం.

**ధనుస్సు :** చాలా విషయాలలో ప్రత్యేకతను సంతరించుకుంటారు. హడావుడిగా కాలాన్ని గడుపుతారు.

**మకరం :** ఆర్థిక వ్యవహారాలు అనుకూలిస్తాయి. మాటమీద నిలబడే వ్యక్తిగా కొనియాడబడతారు.

**కుంభం :** అనూహ్యమైన సంఘటనలు చోటు చేసుకుంటాయి. లాభించేవిగా ఉంటాయి.

**మీనం :** మీలోని మిత భాషిత్వం, ప్రియభాషిత్వం ఉపకరిస్తాయి. స్త్రీల సహాయ సహకారాలు లభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

# ప్రజా పాలన దరఖాస్తులకు నేడు, రేపు సెలవు

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణకు రెండు రోజుల పాటు బంద్ కానుంది. ఈ నెల 31, జనవరి 1వ తేదీ రెండు రోజులు అధికారిక సెలవును ప్రకటిస్తూ తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. మళ్లీ జనవరి 2వ తేదీ నుండి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ తిరిగి ప్రారంభమై 6వ తేదీ వరకూ కొనసాగనుంది. ఈ నెల 28వ తేదీ నుండి ప్రజా పాలన కింద ఆరు గ్యారంటీ హామీల అమలుకు సంబంధించిన పథకాలకు దరఖాస్తులను స్వీకరించడం ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో 2024 జనవరి 6వ తేదీ వరకూ దరఖాస్తులు చేసుకోవచ్చని గతంలోనే ప్రభుత్వం ప్రకటించింది. అయితే తాజాగా రెండు రోజుల పాటు సెలవు ప్రకటించడంతో వీటిని తీసేస్తే కేవలం 8 రోజుల పాటే దరఖాస్తులను స్వీకరించినట్లవుతుంది. ఇప్పటికే దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ల వద్ద భారీగా క్యూ కట్టారు. ఈ నేపథ్యంలో దరఖాస్తుల గడువును పెంచాలని ప్రజల నుండి డిమాండ్ వస్తోంది.

# బడిలేని ఊరు ఉండొద్దు

≫ చేయడమపై తగిన ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలన్నారు. పాఠశాలల్లో స్వీపర్లు, పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేయడానికి ఉన్న మార్గాల గురించి అధికారులకు తగిన ఆదేశాలను సీఎం జారీ చేశారు. రాష్ట్రంలోని 10ఉమ్మడిజిల్లాల్లో స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం రేవంత్ ప్రకటించారు. రాష్ట్రంలో పారిశ్రామిక అవసరాలకు కావల్సి న నైపుణ్యంగల ఉద్యోగాలను సాధించేవిధంగా ఈ స్కిల్ యూనివర్సిటీలు ఉండాలన్నారు. వాటిలో ఉపాధి ఆధారిత స్వల్పకాల, దీర్ఘకాల కోర్సులను ప్రవేశ పెట్టాలని సీఎం పేర్కొన్నారు. ఇందులో గుజరాత్, హర్యానా, రాజస్థాన్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉన్న స్కిల్ యూనివర్సిటీలను అధ్యయనం చేయాలన్నారు. కొడంగల్ నియోజకవర్గంతోపాటు తొమ్మిది జిల్లాల్లో ఈ స్కిలన యూనివర్సిటీలను ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఇందుకోసం విద్యాశాఖ, పరిశ్రమల శాఖ కార్మిక శాఖల కార్యదర్శులతో ప్రత్యేక కమిటి వేసి ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# రేపటి నుంచి నుమాయిష్

≫ చేతులమీదుగా ప్రారంభించనున్నట్లు తెలంగాణ ఐ.టి.శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి,ఎగ్జిబిషన్ సొసైటి అధ్యక్షులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలోని గాంధీ సెంటనరీ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎగ్జిబిషన్ కార్యదర్శి బి.హన్‌మంత్‌రావు,ఉపాధ్యక్షులు వి.సత్యేందర్,సంయుక్త కార్యదర్శి చంద్రజీత్‌సింగ్,కోశాధికారి ఈ.రాజేందర్‌కుమార్‌లతో కలిసి ఆయన మాట్లాడుతూ ఎగ్జిబిషన్ (నుమాయిష్)వివిధ పారిశ్రామిక ఉత్పత్తులకు సంబంధించిన స్టాళ్లు దేశ నలుమూలలో ఉన్న పరిశ్రమల వారు తమ ఉత్పత్తులను ప్రదర్శించుకునేందుకుగాను స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:30/12/23

DAY - SINGAM SERIES Dr No:219
1st Prize Rs.100000/- 677250
2nd Prize Rs.7000/- 19675
3rd Prize Rs.3500/-
00616 05041 16668 19161 42176
53008 84542 90578 93048 98651
4th Prize Rs.200/-
2231 2262 2366 2596 3844 3998 4136
4572 5419 8888
5th Prize Rs.100/-
1287 1743 2130 2810 3654 4120 4913
5021 9135 9310
6th Prize Rs.50/-
0106 1544 2852 4710 6316 7504 9113
0151 1546 3014 4810 6342 7704 9195
0200 1659 3291 4825 6365 7983 9265
0254 1896 3351 4904 6560 8034 9286
0266 1986 3365 4924 6681 8056 9295
0365 2184 3432 5103 6761 8061 9439
0380 2191 3501 5195 6835 8327 9473
0457 2205 3523 5349 6850 8419 9745
0470 2474 3548 5480 6865 8459 9842
0587 2486 3584 5563 6889 8659 9856
0603 2634 3864 5933 7006 8932
0607 2743 3932 5944 7205 9037
1182 2746 4147 5993 7286 9067
1357 2821 4289 6069 7380 9079
1485 2823 4382 6208 7404 9108

DAY - KUIL SERIES Dr No:219
1st Prize Rs.100000/- 583923
2nd Prize Rs.7000/- 26581
3rd Prize Rs.3500/-
12683 16627 28319 45966 47228
55709 58080 70422 80987 82035
4th Prize Rs.200/-
0878 1046 1167 4049 6807 7081 8079
8467 8561 9816
5th Prize Rs.100/-
0402 1101 1437 1750 2761 4237 4679
4868 4912 9699
6th Prize Rs.50/-
0248 1618 3267 4704 6315 7630 9140
0350 1763 3366 4891 6410 7688 9295
0418 1826 3617 5023 6412 7695 9300
0500 1871 3666 5184 6906 7912 9471
0642 1983 3670 5236 7014 7950 9683
0701 2096 3803 5240 7030 8002 9821
0723 2219 3933 5559 7076 8250 9846
0919 2409 3942 5649 7085 8409 9862
1132 2509 3969 5791 7107 8580 9873
1159 2792 4153 5797 7259 8588 9875
1176 2903 4230 5961 7405 8646
1288 2926 4272 6176 7433 8697
1337 3006 4384 6202 7450 8947
1381 3104 4545 6204 7550 9013
1557 3145 4653 6230 7552 9104

**ROSA DEAR DIAMOND SATURDAY**
DrawDate on:30/12/23

DAY - ROSA SERIES Dr No:219
1st Prize Rs.100000/- 946164
2nd Prize Rs.7000/- 56825
3rd Prize Rs.3500/-
00884 10716 12073 13990 14461
16938 36331 53271 55146 75807
4th Prize Rs.200/-
0242 1386 3475 4604 5040 6001 7246
8772 8990 9053
5th Prize Rs.100/-
0315 1330 2131 3031 3109 4032 5226
6772 7721 8593
6th Prize Rs.50/-
0118 1106 3118 4321 5412 6388 8485
0187 1145 3353 4333 5478 6462 8693
0380 1151 3440 4463 5549 6675 8837
0401 1227 3485 4530 5592 6713 8853
0477 1471 3636 4590 5671 6850 9021
0568 1604 3890 4636 5701 6853 9024
0586 1616 3895 4838 5848 7041 9038
0667 1714 3931 4895 5860 7225 9178
0685 2050 3944 5002 5869 7326 9369
0739 2129 4004 5003 5885 7370 9863
0770 2248 4066 5048 6049 7430
0904 2410 4079 5059 6197 7972
0947 2480 4101 5101 6206 8100
1010 2646 4249 5110 6316 8197
1100 2752 4291 5183 6360 8436

DAY - DEAR SERIES Dr No:219
1st Prize Rs.100000/- 227542
2nd Prize Rs.7000/- 99994
3rd Prize Rs.3500/-
01991 17425 20874 32510 63221
64296 73660 82125 85605 97365
4th Prize Rs.200/-
0525 1950 3345 3727 3819 4038 5024
6682 7012 7888
5th Prize Rs.100/-
0458 1106 1864 2472 4666 6695 6794
8722 9047 9266
6th Prize Rs.50/-
0042 1232 2492 3735 5412 6744 8676
0143 1386 2654 3748 5480 6785 8715
0195 1513 2664 3953 5488 7125 9027
0302 1536 2743 3988 5685 7239 9101
0351 1566 2751 4086 5758 7456 9344
0382 1594 2910 4138 5783 7930 9417
0415 1841 2989 4185 5906 7950 9420
0564 1914 2998 4709 6010 7961 9511
0594 1921 3208 4742 6122 8102 9848
0802 1938 3231 4808 6178 8124 9849
0867 2086 3378 4817 6183 8365
0876 2163 3434 4889 6206 8417
0897 2236 3439 5023 6366 8595
1015 2255 3477 5050 6540 8638
1150 2305 3623 5101 6625 8667

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:30/12/23

DAY - THANGAM SERIES Dr No:219
1st Prize Rs.100000/- 632637
2nd Prize Rs.7000/- 16564
3rd Prize Rs.3500/-
02426 09301 11800 46159 57386
66583 68013 70367 77830 78652
4th Prize Rs.200/-
0293 3141 3532 4021 5505 6752 6898
6992 9106 9969
5th Prize Rs.100/-
0873 1246 1348 2435 4447 4450 4474
6099 7634 7785
6th Prize Rs.50/-
0012 1356 3390 4391 6098 7463 9502
0041 1547 3412 4394 6263 7767 9512
0153 1596 3519 4411 6341 7867 9537
0233 1909 3588 4437 6345 8061 9632
0245 2007 3751 4502 6362 8132 9670
0255 2208 3855 4863 6370 8147 9680
0573 2276 3869 5024 6504 8255 9784
0649 2328 3882 5074 6585 8554 9788
0700 2393 3897 5234 6642 8641 9938
0876 2422 3974 5675 6643 8799 9971
0973 2493 4077 5741 6669 8802
1046 2745 4084 5763 6848 8836
1072 2872 4129 5905 7049 8945
1118 2905 4357 5924 7293 9240
1229 3128 4387 5957 7382 9455

DAY - VAIRAM SERIES Dr No:78
1st Prize Rs.50000/- 417750
2nd Prize Rs.7000/- 90335
3rd Prize Rs.3500/-
03576 17522 25446 26183 33368
34260 49907 57541 65563 92210
4th Prize Rs.200/-
1628 1657 2219 3139 4425 5094 8200
9062 9461 9811
5th Prize Rs.100/-
1050 1983 2288 3854 4218 4880 6160
8647 9956 9973
6th Prize Rs.50/-
0020 1156 2964 4311 5520 6968 8609
0150 1168 2978 4408 5579 7255 8682
0159 1184 3015 4436 5705 7447 8700
0163 1256 3069 4448 5835 7516 8753
0244 1348 3291 4534 6034 7692 8979
0716 1369 3409 4542 6060 7727 9269
0839 1575 3479 4615 6091 7820 9610
0858 1587 3580 4777 6103 7976 9623
0878 1871 3800 5038 6114 8044 9727
0924 1931 4036 5153 6128 8122 9867
0964 2510 4091 5172 6182 8127
0995 2672 4125 5307 6634 8270
1007 2699 4153 5438 6880 8378
1042 2782 4186 5491 6923 8385
1048 2788 4284 5502 6947 8607

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:30/12/23

DAY - NALLANERAM SERIES Dr No:219
1st Prize Rs.50000/- 715428
2nd Prize Rs.7000/- 62794
3rd Prize Rs.3500/-
34600 34959 37213 42073 48709
62179 67001 78337 82454 98346
4th Prize Rs.200/-
1285 1687 2168 2205 2531 2909 6779
7227 7932 8233
5th Prize Rs.100/-
1489 1519 1808 2618 4037 4096 4574
5913 6646 9522
6th Prize Rs.50/-
0027 1736 2991 4711 6264 7648 9346
0065 1783 3086 4798 6329 7788 9373
0117 1883 3238 4841 6411 7794 9542
0284 1946 3390 4881 6531 7861 9611
0413 2054 3471 4893 6550 7868 9763
0636 2098 3684 5102 6552 8150 9804
0674 2135 3691 5231 6559 8152 9813
0819 2403 3785 5272 6574 8244 9931
0896 2437 3893 5624 6631 8314 9935
0901 2617 4013 5735 6647 9018 9991
0905 2655 4203 5830 6751 9024
1088 2735 4344 5995 6847 9077
1106 2807 4437 6098 7004 9107
1298 2831 4452 6223 7127 9311
1671 2896 4528 6228 7390 9318

DAY - MANI SERIES Dr No:78
1st Prize Rs.50000/- 863849
2nd Prize Rs.7000/- 57994
3rd Prize Rs.3500/-
00679 00908 02791 17243 19994
31734 59063 64088 76087 92827
4th Prize Rs.200/-
0231 0279 0614 1332 2339 3069 3751
6055 7091 9131
5th Prize Rs.100/-
0241 2050 2379 3779 5411 5485 6213
6261 6672 7804
6th Prize Rs.50/-
0132 1997 3759 5420 7111 8036 8979
0201 2117 3816 5619 7159 8124 9236
0321 2336 3859 5673 7198 8159 9292
0372 2465 3939 5706 7201 8244 9370
0447 2554 4252 5749 7230 8302 9499
0573 2603 4289 5827 7244 8324 9574
0694 2606 4298 5943 7253 8392 9702
0893 2720 4394 6057 7259 8398 9887
0931 2864 4430 6072 7287 8696 9911
1211 2940 4464 6103 7455 8726 9955
1405 3028 4495 6118 7541 8745
1544 3056 4537 6308 7865 8751
1729 3254 4643 6329 7915 8802
1868 3305 4756 6634 7931 8929
1974 3600 5058 6769 7944 8949

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:30/12/23

DAY - KUMARAN SERIES Dr No:219
1st Prize Rs.50000/- 823822
2nd Prize Rs.7000/- 53436
3rd Prize Rs.3500/-
04991 16986 19003 32462 51760
74938 79608 84112 85178 87905
4th Prize Rs.200/-
0788 2892 3340 4710 6015 6442 6583
6990 7180 9436
5th Prize Rs.100/-
2248 3559 3809 4574 4952 5660 7229
7992 9212 9215
6th Prize Rs.50/-
0083 1850 3171 5062 7100 8285 8852
0106 1896 3219 5591 7114 8463 8899
0243 1919 3252 5629 7178 8529 9011
0269 2168 3296 5671 7198 8542 9104
0407 2201 3500 5730 7241 8554 9182
0521 2244 3596 5810 7273 8560 9513
1111 2256 3598 5915 7441 8601 9702
1161 2432 3732 6020 7443 8606 9718
1196 2809 3800 6213 7510 8648 9777
1365 2848 4095 6271 7547 8678 9886
1368 2921 4266 6392 7563 8679
1390 2955 4495 6420 7606 8734
1644 2962 4560 6690 7720 8814
1743 2964 4679 6857 7945 8824
1831 3107 4709 7091 8175 8842

DAY - VISHNU SERIES Dr No:219
1st Prize Rs.50000/- 132644
2nd Prize Rs.7000/- 54574
3rd Prize Rs.3500/-
05863 11861 12939 15661 21621
26261 30093 43654 57736 80916
4th Prize Rs.200/-
0186 1589 3094 3997 4668 5490 5823
6694 8451 9679
5th Prize Rs.100/-
0618 0837 2315 3308 4297 4890 4947
5659 6256 9937
6th Prize Rs.50/-
0011 1208 3484 4830 6827 7936 9281
0044 1493 3696 5074 6922 7974 9395
0157 1507 3798 5469 7014 8026 9397
0254 1755 3848 5681 7062 8032 9621
0546 2101 3966 5691 7103 8191 9669
0568 2125 4171 5851 7222 8202 9691
0584 2133 4269 5879 7232 8215 9835
0605 2355 4277 6017 7369 8254 9861
0762 2628 4356 6074 7381 8381 9868
0836 2782 4372 6100 7482 8568 9878
0857 2982 4514 6135 7780 8577
1004 3031 4583 6309 7806 8678
1013 3340 4591 6372 7851 8761
1078 3368 4605 6434 7904 8805
1176 3433 4667 6693 7926 9012

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:30/12/23

SWARNALAXMI SERIES Dr No:219
1st Prize Rs.50000/- 153928
2nd Prize Rs.7000/- 97501
3rd Prize Rs.3500/-
18500 29418 31287 31810 42607
42981 64542 75441 86124 86916
4th Prize Rs.200/-
0060 0824 1362 3148 3757 5260 5836
8358 8820 8861
5th Prize Rs.100/-
2152 3783 3873 5055 5252 7105 9036
9636 9811 9938
6th Prize Rs.50/-
0034 2035 4105 5179 6217 7627 9060
0155 2133 4110 5246 6464 7662 9195
0542 2163 4135 5347 6558 7748 9331
0546 2256 4276 5531 6567 8028 9501
0554 2318 4343 5558 6595 8064 9506
0731 2411 4428 5562 6802 8246 9662
0784 2468 4484 5630 6846 8259 9682
0819 3042 4626 5650 6863 8334 9782
1015 3186 4726 5698 6950 8421 9895
1142 3361 4778 5702 6957 8440 9935
1220 3426 4795 5938 7048 8488
1446 3489 4829 5948 7050 8517
1546 4022 4843 5966 7287 8902
1805 4047 4890 6045 7512 8929
2017 4104 5166 6058 7564 8938

DAY - LION SERIES Dr No:78
1st Prize Rs.50000/- 863872
2nd Prize Rs.7000/- 39558
3rd Prize Rs.3500/-
17192 17726 28288 39806 41347
52436 63683 74856 85699 96987
4th Prize Rs.200/-
0484 0953 1088 2191 2260 2903 5516
5797 7699 9779
5th Prize Rs.100/-
0420 3220 3549 3564 3622 4154 6247
6502 8217 9126
6th Prize Rs.50/-
0139 1645 3722 5901 6968 7837 9341
0216 1880 3920 6070 6971 7913 9364
0347 2002 4110 6122 6982 7919 9394
0398 2220 4210 6299 7078 7979 9409
0450 2440 4312 6410 7092 8084 9535
0523 2876 4343 6413 7159 8266 9689
0596 3120 4382 6680 7249 8327 9775
0708 3229 4476 6713 7259 8471 9861
0748 3260 4704 6743 7427 8574 9890
0891 3312 4765 6801 7509 8595 9929
0955 3386 5016 6802 7612 8640
1164 3412 5126 6807 7651 8787
1373 3444 5278 6830 7719 8970
1423 3534 5510 6833 7734 9143
1474 3636 5595 6912 7798 9247

## అంబులెన్స్‌కు దారిచ్చిన సిఎం కాన్వాయ్

**హైదరాబాద్, డిసెంబరు 30 ప్రభాతవార్త:** ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తం ఇవ్వడంతో సిఎం రేవంత్‌రెడ్డి ఎప్పుడూ ముందుంటారు. మరోసారి తన హోదా, అధికారం కంటే మానవత్వం మిన్నా అంటూ నిరూపించారు. శనివారం ముఖ్యమంత్రి తన నివాసం నుంచి సచివాలయానికి వెళ్లే క్రమంలో కెబిఆర్ పార్కువద్దకు చేరుకున్నారు. అదే సమయంలో ఓ అంబులెన్స్ అటుగా రావడం కనిపించింది. ఇది గమనించిన సిఎం అంబులెన్స్‌కు దారివ్వాలని సూచించారు. దీంతో సిఎం కాన్వాయ్ అంబులెన్స్‌కు దారిచ్చింది. అటుగా వెళ్తున్న కొందరు ఈ ఘటనను వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. గతంలో తన కోసం ట్రాఫిక్ ఆపొద్దంటూ సిఎం తీసుకున్న నిర్ణయం, తాజా ఘటనపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## కేంద్రంనుంచి పేదల కోసం 'జాతీయ కుటుంబ ప్రయోజన పథకం'

**న్యూఢిల్లీ, డిసెంబరు 30:** కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు మరో కొత్తపథకం తీసుకువస్తోంది. ఏదేని అనుకోని కారణాలతోమృతిచెందిన కుటుంబంలోని వారికి కుటుంబ పెద్దమరణించిన పక్షంలో ఆకుటుంబానికి 10 వేల రూపా యలు లబ్ధిచేకూరుస్తోంది. ఈ పథకం 18నుంచి 64 ఏళ్లలోపువారందరికీ వర్తిస్తుంది. ఎవరైనా కుటుంబపెద్ద మరణించినపక్షంలో ఆతని ఆదాయమే కుటుంబానికి మొత్తంగా అవసరమైన పక్షంలో ఈ పథకం ఆ కుటుంబానికి వర్తిస్తుంది. అయితే ఆకుటుంబ పెద్ద 18 ఏళ్లకుపైబడి 60 ఏళ్లలోపువారయి ఉండాలి. గృహిణిగా ఉన్న మహిళ కుటుంబానికి పెద్దదిక్కుగా ఉంటే ఆమెకు సైతం వర్తిస్తుంది. ఆకుటుంబంపై ఆధారపడి ఉన్నవారికి ఆర్థిక సాయం అందుతుంది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఈపథకం అమలవుతుంది. లబ్ధిదారులు పథకం ప్రకటించిన తర్వాత పూరించిన దరఖా స్తులను జిల్లాపరిషత్ సంబంధిత స్థానిక స్థాయి అధికారులకు అందచేయాల్సి ఉంటుంది. ఇందుకోసం పంచాయితీ, మున్సిపల్‌స్థాయిలో కూడా ప్రత్యేక సిబ్బందిని రాష్ట్రాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అయితే ఈపథకం ఇప్పటికే పంజాబ్‌లో అమలవుతోంది. ఎవరైన కుటుంబపెద్ద మరణించినపక్షంలో ఆ కుటుంబంలోని వారికి 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తారు. సహజమరణం అయినా లేదా ఇతరత్రా కారణాలతో మరణించినాసరే ఆ కుటుంబపెద్దపై ఆధారపడిన వారికి ఈసాయం అందిస్తారు. అయితే ఈపథకంకేవలం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారికి మాత్రమే అమలవుతుంది. సామాజిక ఆర్థికకులగణన ఆధారంగా ఈ పథకం కింద అర్హులను నిర్ణయిస్తున్నారు.

## కల్తీ పాల కలవరం

### 6 వేల లీటర్లు పారబోసిన సిబ్బంది

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణలో కల్తీ పాలు కలకలాన్ని సృష్టించాయి. పాల శీతలీకరణ కేంద్రంలో సిబ్బంది 6 వేల లీటర్ల పాలను పారబోశారు. స్థానికుల కథనం ప్రకారం రాష్ట్రంలోని సిద్దిపేట్ జిల్లా చేర్యాల పాశీతలీకరణ కేంద్రంలో కల్తీ పాల విషయంలో కొన్నేళ్లుగా గొడవ జరుగుతోంది. ఇటీవల చేర్యాల నుండి హైదరాబాద్ ప్రధాన కేంద్రానికి ట్యాంకర్లలో పాలను సరఫరా చేశారు అయితే ఇక్కడి అధికారులు ట్యాంకర్లలోని పాలను పరిశీలించి 6 వేల లీటర్లు కల్తీ పాలుగా గుర్తించారు. దీంతో పాల ట్యాంకర్లను అధికారులు వెనక్కి పంపించారు. హైదరాబాద్‌కు పంపించిన పాలు తిరిగి వాపస్ రావడంతో వాటిని పారబోశారు. ఇది వరకు కూడా ఇలాంటి ఘటనే జరిగింది. మరోసారి అదే పరిస్తితి తలెత్తడంతో పాల ఉత్పత్తిదారుల సంఘం ప్రతినిధులు స్థానిక మేనేజర్‌ను నిలదీశారు. పరీక్షలు చేయకుండా నకిలీ పాలని ఆరోపించడం సరికాదని అభ్యంతరం వ్యక్తంచేశారు. ఏ రోజుకా రోజు పాలను పరీక్షించి కల్తీ ఉంటే నిలిపివేయాని స్పష్టం చేశారు. అయితే పరీక్షలు చేయకుండా నిర్లక్ష్యం చేశారని,దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని నిలదీశారు. ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోవడంవల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నట్లు పాడి పశువుల యజమానులు వాపోతున్నారు. ఇప్పటికైనా పాలకేంద్రం తగు జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# హైదరాబాద్ టింబర్ డిపో నుంచి అయోధ్య ద్వారాలు

**కంటోన్మెంట్,డిసెంబర్ 30 ప్రభాతవార్త:** ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన అయోధ్య రామ మందిర ముఖ ద్వారానికి తలుపులు, కిటికీలు వంటి ఉడ్ వస్తువులతో పాటు అనురాధ టింబర్ డిపో నిర్వాహకులు, కళాకారులు రూపొందించడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర్ రాజన్ తెలిపారు. శనివారం కంటోన్మెంట్ నియో జకవర్గం బోయిన పల్లిలోని అనురాధ టింబర్ డిపోను ఆమె సందర్శించారు. టింబర్ డిపోలో దారు శిల్పా రీతిలో అనంత శేష పద్మనాభుని ప్రతిమను నిర్మించడం, అయోధ్యలో నిర్మించిన శ్రీరాముడి ఆలయానికి ముఖ ద్వార తలుపులను అనురాధ టింబర్ డిపోకు దక్కిందన్నారు. అనంత పద్మనాభ స్వామి, రామ చంద్రస్వామి ప్రతిమలను చూసి సంతోషం వ్యక్తం చేశారు. చారిత్రాత్మకమై ఆచార వ్యవహారాలను పరిరక్షించుకోవాల్సిన అవశ్యకత ఎంతో ఉందన్నారు. ఇలాంటి దైవ ప్రతిమ మూర్తులను టేకు కట్టెమీద రూపొందించడం పట్ల కళాకారులను అభినందించారు. 8 అడుగుల ఎత్తు, 21 అడుగుల వెడల్పుతో ప్రధాన ద్వారం 118 ఇతర ద్వారాల శిల్పాలకు పొందు పర్చడం పట్ల కళాకారులను అభినందించారు. ఇలాంటి అపురూపమైన చిత్ర కళారూపాన్ని చెప్పే మాటలు విన్నామ్ కానీ, ప్రత్యేక్షంగా చూడడం ఆనందంగా ఉందన్నారు. బోయిన్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన అనురాగ టింబర్ డిపోను దర్శించుకునేందుకు రాజ భవనమే రావడం జరిగిందన్నారు. అనురాధ టింబర్ డిపో నిర్వాహకులు శరత్ బాబు, మాట్లాడుతూ అయోధ్య రామ మందిరానికి అనురాధ టింబర్ డిపో ద్వారా తలుపులు ఏర్పాటు చేయుటకు తనకు అరుదైన అవకాశం కల్పించడం సంతోషకంగా ఉందన్నారు. తన వ్యాపారంతో ధార్మిక కార్యక్రమాలకు సేవలను అందిస్తామన్నారు. యాదాద్రి దేవాలయానికి, అయోధ్య రామ మందిరాలకు ప్రధాన ద్వారాల తలుపులు టింబర్ డిపో ద్వారా అందించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.



బోయిన్‌పల్లి అనురాధ టింబర్ డిపోలో టేకు కట్టెపై రూపొందించిన చిత్రాలను శనివారం పరిశీలిస్తున్న గవర్నర్ తమిళిసై

# సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ డిఎస్‌పి నళిని



శనివారం సిఎం రేవంత్ రెడ్డిని సచివాలయంలో కలిసిన మాజీ డిఎస్‌పి నళిని

**హైదరాబాద్, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమ సమయంలో పోలీసు ఉద్యోగానికి రాజీనామా చేసిన మాజీ డిఎస్‌పి నళిని శనివారం సిఎం రేవంత్ రెడ్డిని సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యోగాలు పోగొట్టుకున్న వారు, రాజీనామా చేసి ఉద్యమంలో పాల్గొన్న వారి విషయంలో ఔదార్యంగా వ్యవహరించడం తెలిసిందే. ఈ క్రమంలోనే అప్పట్లో డిఎస్‌పి ఉద్యోగానికి రాజానామా చేసిన నళినికి తిరిగి ఆ ఉద్యోగం ఇచ్చే అవకాశం వుంటే పరిశీలించాలని డిజిపి రవి గుప్తాను కోరడం విదితమే. ఒకవేళ డిఎస్‌పి పోస్టుకు నళిని ఫిట్‌గా లే కుంటే అదేస్థాయిలో మరేదైనా ఉద్యోగం ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి సూచించారు. అయితే దీనిపై నళిని సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ తన పట్ల కరుణ చూపిన సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తాను పోలీసు ఉద్యోగానికి ఫిట్‌గా లేనని, ఇదే సమయంలో తాను సర్కారు ఉద్యోగం చేయలేనని, ప్రస్తుతం అధ్యాత్మిక మా ర్గం వైపు వున్నానని, వీలైతే తనకు ఎంతో కొంత ఆర్థిక సహాయం చేయాలని నేరుగా సిఎంనే కోరారు. త్వరలోనే తాను సిఎం రేవంత్ రెడ్డిని కలుస్తానని వెల్లడించిన నళిని ఇందులో భాగంగా శనివారం సచివాలయంలో సిఎంతో భేటీ అయ్యారు.

### ఉద్యోగం అవసరం లేదు, నాది ఆధ్యాత్మిక మార్గం: నళిని

అనంతరం నళిని సచివాలయం బయట మీడియాతో మాట్లాడుతూ ఇప్పుడు నాకు ఉద్యోగం అవసరం లేదు, నాది అధ్యాత్మిక మార్గం. వేద కేంద్రాలకు ప్రభుత్వ సహకారం అడిగాను, సిఎం సానుకూలంగా స్పందించారు. త్వరలోనే వేదం, యజ్ఞం పుస్త కాలు పూర్తి చేస్తున్నాను, అనంతరం సనాతన ధర్మ ప్రచారం కోసం పనిచేస్తానని అన్నారు. పోలీసు శాఖలో అప్పట్లో తాను ఎదుర్కొన్న సమస్యలను తాను సిఎంకు వివ రించానని నళిని తెలిపారు. అప్పట్లో బ్యూరోక్రసిపై నమ్మకం పోయింది, అందుకే అధ్యాత్మిక మార్గంలో నడుస్తున్నానని, ఇంత కాలం తానుపడ్డ మనోవేదనను సర్కారు గుర్తించినందుకు సంతోషంగా వుందని ఆమె తెలిపారు.

# ప్రైవేటు వర్సిటీల మార్గదర్శకాలపై విచారణ

### మన ఊరు- మన బడి నిధుల వినియోగంపై విచారణకు సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు యూనివర్సిటీల్లోనూ రిజర్వేషన్లు అమలు జరిగేలా ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. రాజ్యాంగబద్ధంగా ఉండాల్సిన ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు అమలు చేయకుండా ప్రైవేటు యూనివర్సిటీలు ఇష్టారాజ్యంగా నడిపించుకోవడం సరైంది కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రైవేటు యూనివర్సిటీల మార్గదర్శకాలపై సమగ్రంగా విచారణ చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించాలనేది రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని, రాష్ట్రంలోని ప్రైవేటు యూనివర్సిటీల్లోనూ రిజర్వేషన్లు అమలు చేయడానికి అవసరమైతే అసెంబ్లీలో చట్టం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రంలో ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతులు, మార్గదర్శకాలు, ప్రభుత్వం నుంచి పొందుతున్న సౌకర్యాలు, విద్యార్థుల సంఖ్య వసూలు చేసిన ఫీజులు, ఫీజు రీయింబర్స్‌మెంట్, టీచింగ్ సిబ్బంది, నాన్ టీచింగ్ సిబ్బంది వంటి వాటి అన్నింటిపైనా నివేదికను ఇవ్వాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మౌలికవసతులు, అర్హతలున్న సిబ్బంది లేకుండా ప్రమాణాలతో కూడిన విద్యను ప్రైవేటు యూనివర్సిటీలు ఎలా విద్యను అందిస్తున్నాయో నివేదికను ఇవ్వాలన్నారు. ఇండ్ల ప్లాట్లకు రిజిస్ట్రేషన్లు అయిన భూములను ధరణిలో చూపించినా, ప్రైవేటు యూని వర్సిటీకి అనుమతిని ఇచ్చారని, అలాంటి వాటిలో ఎలాంటి విద్యను అందిస్తున్నాయనే నివేదికను ఇవ్వాలని సీఎం ఆదేశాలిచ్చారు. ఇండ్ల స్థలాల కింద రిజిష్టర్ అయిన వివాదంలో ఉన్న భూముల్లో యూనివర్సిటీలకు అనుమతులు ఇవ్వడం వల్ల ఎంతోమంది ఇబ్బందులు పడుతున్నారని సీఎం అన్నారు. వీటిపై సమగ్ర నివేదికను ఇవ్వాలని సీఎం ఆదేశించారు. యూనివర్సిటీకి అనుమతులు రాకుండానే అడ్మిషన్లు నిర్వహించిన ఒక కాలేజీ వ్యవహారం వల్ల గత విద్యా సంవత్సరంలో చాలా మంది విద్యార్థులు ఇబ్బందులు పడిన విషయాన్ని రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. సర్వశిక్షా అభియాన్(ఎస్ఎస్ఏ) నిధులతో మన ఊరు- మన బడి కింద ఖర్చు చేసిన నిధులకు సంబంధించి సమగ్రంగా విచారణ జరపాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మన ఊరు- మన బడి కార్యక్రమం కింద ఇప్పటిదాకా జరిగిన నిదుల వినియోగంపైనా సమగ్రంగా విచారణ జరిపి నివేదికను ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.



# కాంగ్రెస్ 6 గ్యారంటీలను అమలు చేయడం మంచి పరిణామం

### బీజేపీ ఓటమికి కలసి వెళ్లడంపై ఆలోచిస్తాం: సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సీపీఎం ప్రతినిధుల బృందం



**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల అనంతరం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక మొదటిసారి సీపీఎం ప్రతినిధులు ముఖ్యమంత్రిని సచివాలయంలో కలిసి పలు సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం నేతృత్వంలో నాయకులు చెరుపల్లి సీతారాములు, ఎస్ వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, జాన్‌వెస్లీ, టి జ్యోతి, పోతినేనిసుదర్శన్ సీఎంని కలిసిన వరిలో ఉన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు చేసిన హామీల్లో భాగంగా 6 గ్యారంటీలను అమలు చేయడం హర్షణీయమన్నారు. మిగిలిన వాగ్ధానాలు కూడా తగువిధంగా అమలుకు పూనుకుంటారని ఆశిస్తున్నట్టు తమ్మినేని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. పోడుభూములకు పట్టాలు ఇవ్వాలని, 2011 కౌలురైతుల చట్టం ప్రకారం గుర్తింపు కార్డులు ఇచ్చి హాయం చేయాలని సీఎంని కోరారు. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల కోసం జీవో సవరణ చేయాలని, పేదలకు ఆక్రమణ పట్టాలు ఇవ్వాలని కోరినట్టు తమ్మినేని తెలిపారు. ప్రతిగ్రామానికి బస్సు సైకర్యం కల్పించాలని, ఉపాధ్యాయ బదలీలను చేపట్టాలని, ధరణి పోర్టల్‌లో సవరణలు చేయాలని కోరినట్టు చెప్పారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టులకు సహాయం చేయాలని కోరామన్నారు. అసెంబ్లీఎన్నికల్లో కలిసి పోటీ చేయకపోయినప్పటికీ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ బీజేపీని ఓడించేందుకు సహకరించాలని కోరినట్టు తెలిసింది. అలాగే కౌలురైతుల అంశంపై అఖిలపక్షంలో చరిస్తారనే అంశాన్ని సీఎం చెప్పారని తమ్మినేని వీరభద్రం తెలిపారు.

# ప్రణాళికతోనే విద్యుత్ అప్పులను అధిగమించాలి

### విద్యుత్ సంస్థలపై రూ.1,10,358 కోట్ల రుణాలు

### గత ప్రభుత్వ హయంలో అన్నీ గందరగోళ లెక్కలే

### విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** పీకల లోతు అప్పుల్లో కూరుకుపోయిన విద్యుత్ సంస్థలను తిరిగి ట్రాక్‌లో పెట్టాలంటే ప్రణాళికా బద్ధంగా ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రాష్ట్రం ఏర్పడే నాటికి 7,259 కోట్ల రూపాయలు బకాయిలు ఉండగా, కేవలం తొమ్మిదన్నరేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ రంగంపై 81,516 కోట్ల రూపాయల అప్పులు చేసిందన్నారు. భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను శనివారం సందర్శించిన మంత్రి అధికారులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ యాదాద్రి పవర్ ప్లాంట్ ఏర్పాటు అంటూ అప్పులు తెచ్చిందని చెప్పారు. పర్యావరణ సమస్య రాకుండా సూపర్ క్రిటికల్ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాల్సి ఉండగా, సబ్ క్రిటికల్ సాంకేతికను వినియోగించడం వల్ల రా మెటీరియల్ ధరలు పెరగడంతో పాటు, పర్యావరణ సస్యలతో భారం పడిందని పేర్కొన్నారు. ప్రభుత్వం ద్వారా పంపిణీ సంస్థలైన డిస్కంలకు చెల్లించాల్సిన బకాయిలు 28,842 కోట్ల రూపాయలు కలిపి మొత్తం 1,10,358 కోట్ల రూపాయల అప్పులు ఉన్నాయని వివరించారు. 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్ ఇచ్చామని చెప్పినలెక్కలను చూస్తే భవిష్యత్ తరాలను కూడా తాకట్టు పెట్టనట్లు అర్థమవుతోందన్నారు. కాగా విద్యుత్ కొనుగోలు కోసం 30,406 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని పేర్కొన్నారు. అలాగే సింగరేణికి విద్యుతన సరఫరా చేసిన నిమిత్తం బకాయిలు కింద 19,431 కోట్ల రూపాయలు, జెన్కోకు 9,743 కోట్ల రూపాయలు చొప్పున విద్యుత్ కొనుగోలుకు సంబంధించి మొత్తం 59,580 కోట్ల రూపాయలు ఉన్నట్లు వెల్లడించారు. మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పులు పాలు చేయడమే కాకుండా, ఆ లెక్కలన్నీ ఆందోళనకరం, ఆశ్చర్యకరంగా ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తుజారిజ్వి, మంత్రి కార్యాలయ ప్రత్యేక అధికారి క్రిష్టభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పెరగనున్న ఉష్ణోగ్రతలు

### రెండు రోజులు పొడి వాతావరణం

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణను వణికిస్తున్న చలి తీవ్రతక్రమేపీ తగ్గే అవకాశాలు ఉన్నాయి. రాష్ట్రంలో పగటి పూట ఉష్ణోగ్రతలు ఒకింత పెరిగే వీలుందని వాతావరణ కేంద్రం అంచనా వేసింది.ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రెండు రోజుల పాటు పొడి వాతావరణం ఏర్పడ నుందని ప్రకటించింది. కింది స్థాయిలోని గాలులు ఆగ్నేయ దిశ నుండి తెలంగాణ వైపునకు వీస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఈనెల 31వ తేదీ, 2024 జనవరి 1 వ తేదీన పొడి వాతావరణానికి అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి డాక్టర్ నాగరత్న శనివారం వెల్లడించారు. మరోవైపు రాష్ట్రంలో ఉష్ణోగ్రతల్లో పెరుగుదల ఉంటుందని తెలంగాణ ప్లానింగ్ విభాగం ప్రకటించింది. రాగల మూడు రోజుల పాటు ఉష్ణోగ్రతల్లో పెరుగుదల ఉంటుంది స్పష్టం చేసింది. ఈ మూడు రోజులు క్రమేపీ ఉష్ణోగ్రతలు 1నుండి 4 డిగ్రీల వరకూ పెరుగుదల ఉంటుందని వివరించింది.మూడో రోజు 2వ తేదీ నాటికి ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయికి చేరుకునే అవకాశం ఉందని పేర్కొంది. కాగా గడచిన 24 గంటల్లో రాష్ట్రంలో అత్యల్పంగా ఆసిఫాబాద్ జిల్లాలో సగటున 10.5 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. జిల్లాల్లో ఉష్ణోగ్రతలు పరిశీలిస్తే ఆదిలాబాద్ జిల్లాలో 10.8 డిగ్రీలు, రంగారెడ్డిలో 10.9 డిగ్రీలు, సంగారెడ్డిలో 11.4 డిగ్రీలు,వికారాబాద్‌లో 11.8 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 12.3 డిగ్రీలు, సిద్దిపేట్, మెదక్‌లో 12.5 డిగ్రీలు, నాగర్‌కర్నూల్, నిర్మల్‌లలో 12.6 డిగ్రీలు, మల్కాజిగిరి, కామారెడ్డిలలో 12.8 డిగ్రీలు, భువనగిరిలో 12.9 డిగ్రీలు,హన్మకొండలో 13.1 డిగ్రీలు, సిరిసిల్లాలో 13.1డిగ్రీలు,భూపాలపల్లిలో 13.3డిగ్రీలు, జగిత్యాల, నారాయణ్‌పేట్‌లో 13.4 డిగ్రీలు, మంచిర్యాలలో 13.5డిగ్రీలు, నిజామాబాద్‌లో 13.6 డిగ్రీలు, కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్, గద్వాల్‌లలో 13.7 డిగ్రీలు, నల్లగొండ,ములుగులో 13.8 డిగ్రీలు, జనగామ్‌లో 13.9 డిగ్రీలు, హైదరాబాద్, కొత్తగూడెంలో 14.6 డిగ్రీలు,మహబూబ్‌నగర్‌లో 14.7 డిగ్రీలు, ఖమ్మంలో 15.2 డిగ్రీలు, వనపర్తిలో 15.3 డిగ్రీలు, సూర్యాపేట్ జిల్లాలో 15.7 డిగ్రీల చొప్పున కనిష్ట ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి.

## లోక్‌సభకు పోటీ చేయడంలేదు: గవర్నర్

**కంటోన్మెంట్,డిసెంబర్ 30 ప్రభాతవార్త:** గవర్నర్ పదవికి రాజీనామా చేసి వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు వస్తున్న వార్తలపై రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ స్పందించారు. శనివారం బోయిన్‌పల్లిలోని అనురాధ టింబర్ డిపోను సందర్శించారు. ఈ సందర్భంగా గవర్నర్ మీడియాతో మాట్లా డుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడి కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో తాను తెలం గాణ రాష్ట్ర గవర్నర్‌గా కొనసాగుతున్నామన్నారు. తాను రాజకీయాల్లోకి వెళ్లడం లేదన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తాను ఎంపీగా పోటీ చేయబోతున్నానని వచ్చిన వార్తల్లో వాస్తవం లేదన్నారు.

## భారత్‌లో కనిపించకపోయినా.. కొత్త యేడాదిలో రెండేసి సూర్య, చంద్ర గ్రహణాలు

**హైదరాబాద్, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** కొత్త ఏడాది అంటే 2024లో రెండేసి సూర్య, చంద్ర గ్రహణాలు ఏర్పడనున్నాయి. కొత్త ఏడాదిలో ఏప్రిల్ ఎనిమిదవ తేదీన తొలి సూర్య గ్రహణం ఏర్పడనుంది. ఆ రోజున రాత్రి 9.12 గంటలకు మొదలయ్యే ఈ గ్రహణం అర్ధరాత్రి 1.25 గంటలకు ముగుస్తుంది. భారత్‌లో ఈ గ్రహణం కని పించదు. నైరుతీ ఐరోపా, ఆస్ట్రేలియా. ఆఫ్రికా, ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా, అట్లాంటిక మహా సముద్రం, ఉత్తర ధృవం. దక్షిణ ధృవాల్లో ఈ గ్రహణం కనిపిస్తుంది. కాగా రెండవ, చివరి సూర్య గ్రహణం అక్టోబర్ రెండవ తేదీన ఏర్పడనుంది. రాత్రి 9.13 గంటలకు మొదలై తెల్లవారుజామున 3.17 గంటల వరకు వుంటుంది. ఇది కూడా భారత్‌లో కనిపించదు. ఈ గ్రహణం అమెరికా, దక్షిణ అమెరికా, అట్లాంటిక్ మహా సముద్రం ప్రాంతంలో కనిపిస్తుంది. ఇక చంద్ర గ్రహణం వరకు వస్తే మొదటి ది కొత్త ఏడాదిలో ఫెనుంబ్రా పేరిట మార్చి 25వ తేదీన ఏర్పడనుంది. ఉదయం 10.41 గంటల నుంచి మ ధ్యాహ్నం 3.01 గంటల వరకు ఇది వుంటుంది. అమెరికా, ఆస్ట్రేలియా, ఇండోనేషియా, ఆఫ్రికా, ఫసిఫిక్ మహాసముద్రంలో చంద్రగ్రహణం కనిపిస్తుంది. పగటి పూట ఏర్పడుతున్నందున ఇది భారత్‌లో కనిపించదు. ఇక రెండవది చివరి చంద్ర గ్రహణం సెప్టెంబర్ 18వ తేదీన ఏర్పడనుంది. ఉదయం 6.12 గంటలకు మొదలై 10.17 గంటల వరకు ఈ గ్రహణం వుంటుంది. ఇది కూడా పగటిపూట ఏర్పడుతున్నందున భారత్‌లో కనిపించదు. యూరప్, ఉత్తర, దక్షిణ అమెరికా, ఆఫ్రికా, అట్లాంటిక్ మహా సముద్రం, ఆర్కిటిక్ మహా సముద్రం ప్రాంతాలలో ఈ చంద్ర గ్రహణం కనిపిస్తుంది.

## మంత్రి, ఎమ్మెల్యే మధ్య మాటల యుద్ధం

### కొమురవెల్లి మల్లన్న కళ్యాణం సందర్భంగా కొండా సురేఖ, రాజేశ్వర్‌రెడ్డి వాగ్వాదం

### మధ్యలోనే వెళ్లిపోయిన ఎమ్మెల్యే



సమావేశాన్ని బహిష్కరించి వెళ్లిపోతున్న జనగామ ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి

**సిద్దిపేట అర్బన్, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** సిద్దిపేట పట్టణ శివారులోని హైదరాబాద్ రోడ్డు హరిత హోటల్‌లో దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ కొమురవెల్లి మల్లన్న కళ్యాణం సందర్భంగా శనివారం నిర్వహించిన సమావేశంలో మంత్రి కొండా సురేఖ, జనగామ ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి మధ్య కొద్దిసేపు మాటల యుద్ధం జరిగింది. ఓడిపోయిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రతాప్ రెడ్డిని స్టేజీ పైకి ఎలా పిలుస్తారని ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి మంత్రిని ప్రశ్నించారు. దీంతో మంత్రి స్పందిస్తూ సమావేశం నడవనిస్తారా లేదా ప్రభుత్వ కార్యాలయంలో లేదా కలెక్టరేట్‌లో నిర్వహిస్తే ప్రోటోకాల్ ఉంటుందని సమావేశం నిర్వహించాలావద్దా అంటూ బదులు ఇచ్చారు. తనకు పిలుచుకునే రైట్స్ ఉన్నాయని తెలిపారు. దీంతో ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి ప్రతాప్‌రెడ్డిని ఎలా పిలుస్తారని మరో సారి ప్రశ్నించగా మీకు ఇష్టం లేకుంటే వెళ్లండి మేము సమావేశాన్ని నిర్వహించుకుంటామని చెప్పడంతో ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి సమావేశాన్ని బహిష్కరించి వెళ్లిపోయారు.దీంతో గొడవ సద్దుమణగడంతో మంత్రి సమావేశాన్ని కొనసాగించారు. కాగా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ 30యేండ్ల చరిత్రలో మల్లన్న కళ్యాణం సందర్భంగా సమావేశాన్ని హోటల్‌లో నిర్వహించలేదన్నారు. అలయాలను రాజకీయాలుగా కేంద్రంగా చేయడం సరికాదన్నారు. ప్రజల చేత ఎన్నికైనా ప్రజా ప్రతినిధులను సమావేశం నుంచి వెళ్లిపోవాలని చెప్పడం సరికాదన్నారు.

## ఎఐఎస్‌జిఇఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడుగా టిఎన్‌జిఒ జగదీశ్వర్

### 28 నుంచి 30 వరకు జరిగిన కార్యవర్గంలో ఏకగ్రీవ ఎన్నిక

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** తెలం గాణ అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య(ఏఐఎస్‌జీఈఎఫ్) జాతీయ కార్యవర్గ సమావేశాల్లో జాతీయ ఉపాధ్యక్షులుగా టీఎన్‌జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. ఏఐఎస్‌జీఈఎఫ్ జాతీయ కార్యవర్గ సమావేశాలు ఈ నెల 28 నుంచి 30 వరకు కలకత్తాలో జరిగాయి. అందులో తెలంగాణ ఎన్‌జీవోల సంఘం పక్షాన 33 జిల్లాల నుంచి, రాష్ట్ర సంఘం నుంచి దాదాపు 200 మంది టీఎన్‌జీవో నాయకులు పాల్గొన్నారు. దేశవ్యాప్తం గా ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు వేలాది మంది ప్రతినిధులుగా పాల్గొని జాతీయ కార్యవర్గ సమావేశాలను విజయవంతం చేశారని మారం జగదీశ్వర్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జాతీయస్థాయిలో ప్రయ త్నం చేస్తానని తెలిపారు. జాతీయ కార్యవర్గ సమావేశాల్లో మారం జగదీశ్వర్‌ను జాతీయ ఉపా ధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని టీఎన్ జీవో అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకట్ తెలిపారు. జాతీయ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మారం జగదీశ్వర్‌కి టీఎన్‌జీవో కేంద్ర సంఘం తరపున అభినందనలు తెలిపారు.

## చిత్ర పరిశ్రమలో మళ్లీ నందుల సంబురం

### టిఎస్, ఎపి ప్రభుత్వాల నిర్ణయంపై సినీ పరిశ్రమ హర్షం

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని తెలుగు చలన చిత్ర పరిశ్రమలో మళ్లీ నందుల సంబురం మొదలైంది. వచ్చే ఉగాది నాటకి నంది అవార్డులను ప్రదానం చేసే దిశగా రెండు ప్రభుత్వాలు ఏర్పాట్లు చేస్తున్నాయి. తెలుగు చిత్ర పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మక అవార్డుగా నంది పురస్కారానికి పేరుంది. వాస్తవానికి తెలుగు చలన చిత్ర పరిశ్రమలో నంది వార్డుల ప్రదానం 1964లో మొదలైంది. దాదాపు 50 సంవత్సరాలుగా ఈ పరంపర కొనసాగింది 2014, 2015, 2016 సంవత్సరాలకు గాను 2017లో నంది అవార్డులను ప్రకటించారు. ఆ తర్వాత తెలుగు రాష్ట్రాల్లో నంది అవార్డుల ప్రదానం జరగ లేదు. దీనికి సంబంధించి కొత్త ఏడాది తప్పకుండా నంది అవార్డులు ఇస్తామని తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తాజాగా ప్రకటించారు. వచ్చే ఉగాది నాటికి అవార్డులు ఇచ్చేలా చూస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా అర్హులైన వారికి నంది అవా ర్డులు ఇచ్చి సత్కరిస్తామని ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోసాని కృష్ణ మురళి తాజాగా ప్రకటించారు.

**నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్**
(రాష్ట్ర చట్టం క్రింద స్థాపించబడిన విశ్వవిద్యాలయం)
ఫోన్: 040-23489000/
9244-040-23396552,
ఫ్యాక్స్: 040-23310076,
పంజాగుట్ట, హైదరాబాద్-500082,
తెలంగాణ, వెబ్‌సైట్: www.nims.edu.in

**టెండరు ప్రకటన**
Rc.No.:GR/11/2023/MGPS/Pulmonary, తేది27.12.2023
వైద్య పరికరాల సరఫరా నిమిత్తం మరియు తదుపరి వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ ద్వారా (www. eprocurement. gov.in) బిడ్స్ ఆహ్వానింప బడుతున్నాయి
సం/-. మెడికల్ సూపరింటెండెంట్.
DIPR.No.2369-DP/CL/Advt/1/2023-24, తేదీ:30.12.2023

**తెలంగాణ ప్రభుత్వం**
**అటవీ శాఖ**
**జిల్లా అటవీ శాఖాధికారి కార్యాలయం, హైదరాబాద్**
RC నెం. 1426 టెండర్/2023/S1, **టెండరు ప్రకటన** తేది: 30.12.2023
2023-24 సంవత్సరంలో హైదరాబాద్ జిల్లా హైదరాబాద్ వెస్ట్ రేంజ్ యొక్క హైదరాబాద్, కాసుబ్రహ్మానందరెడ్డి నేషనల్ పార్క్ వద్ద, నం.351 కంపార్ట్‌మెంట్‌లో కాలిబాటల మరమ్మతులకు సీలు టెండర్లు కోరబడుతున్నవి. టెండర్ షెడ్యూల్ మరియు టెండర్ నిబంధనలను డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ హైదరాబాద్ పేరిట రూ.500/- డిమాండ్ డ్రాఫ్ట్ రూపేణా 02.01.2024 నుండి 08.01.2024 వరకు అన్ని పనిరోజులలో ఉ.10.30గం. నుండి. సా.5.00గం.వేళలలో పొందవచ్చును. 09.01.2024న మ.12.00గం. వరకు సీలు టెండర్లు స్వీకరింపబడి మరియు అదే రోజు అనగా 09.01.2024 సా.4.00గం. తెరువబడును. తదుపరి వివరాలకు మొబైల్ నం. 9052628602ను పని వేళలలో సంప్రదించవచ్చును.
DIPR.No.-2377-DP/CL/Advt/1/2023-24 తేది: 30.12.2023 సం/-. జిల్లా అటవీ శాఖాధికారి, హైదరాబాద్.

**తెలంగాణ ప్రభుత్వం**
**జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ కార్యాలయం, PIU డివిజన్, సంగారెడ్డి**
**టెండరు ప్రకటన**
టెండర్ నోటీసు నం.08/T1/DPRESRD/2023-24-(29 to 42) తేది: 29.12.2023
మొత్తం (14) పనులలో: CC రోడ్లు వేయడం, కామన్ షెడ్ నిర్మాణము, కమ్యూనిటీ హాల్, మురికి కాలువలు సివిల్ పనులు ఎస్‌డిఎఫ్, డిఎంఎఫ్‌టీ మరియు జిల్లా పరిషత్ ఇతర పథకముల నుండి దిగువ సంతకందారుచే టెండర్లు కోరబడుచున్నవి. మొత్తం అంచనా వ్యయం: రూ.125.00 లక్షలు. పాల్గొనేందుకు అప్లికేషన్ ముగింపు తేది: 04.01.2024 నాడు మరియు టెండరు షెడ్యూళ్లను 05.01.2024 నుండి పొంది, తేది: 06.01.2024 నాడు టెండర్లో పాల్గొనవచ్చును. ఇ-మెయిల్ ఐడి: ee.pr.srd@gmail.com ఆఫీస్ ల్యాండ్ లైన్ నం: 08455-272890.
సం/- జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీర్, PIU విభాగం, సంగారెడ్డి
DIPR.No.2371-DP/CL/Advt/1/2023-24, తేది: 30.12.2023

మొత్తంగా గతం కంటే ఈసారి కాంగ్రెస్ మెరుపు వేగంతో పనిచేసింది.కొడంగల్ నుంచి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 32,532మెజారిటీతో గెలిచారు. సిఎల్పీ నేత భట్టి విక్రమార్క 35వేల452పైగా మెజారిటీతో గెలిచారు.కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి 54వేల 332 మెజారిటీతో గెలిపారు.ఎమ్మెల్యే శ్రీధర్ బాబు 31వేల380మెజారిటీతో గెలిచారు.సీతక్క33వేల 700 మెజారిటీతో గెలిచారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేంతా మెజారిటీ సాధించడంతో పాటు ప్రముఖులందరనీ గెలుపించుకుంది.కాంగ్రెస్ అంటేనే కుమ్ములాటలే.హస్తం పార్టీలో ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రే... అసమ్మతికి పెట్టింది పేరు అనే పరిస్థితి మారింది. ఏడాది క్రితం జరిగిన మునుగోడు ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి డిపాజిట్ గల్లంతు. కానీ ఇప్పుడు డిపాజిట్ల గల్లంతు కాదు ఏకంగా అధికారంలోకి వచ్చింది.తెలంగాణ'హస్త' గతమైంది. గతంలో ప్రభుత్వం ఇచ్చిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు,దళితులకు మూడెకరాల భూమి వంటి కీలకహామీల అమలుపై ప్రజలు పెదవి విరుస్తున్న సమయంలో హస్తం పార్టీ సరికొత్త వాగ్దానాలతో ప్రజల ముందుకు వచ్చింది. ఈ విషయంలో కర్ణాటకంలోవిజయవంతమైనఫార్ములానే తెలంగాణలో పునరావృతం చేసింది. అన్ని వర్గాలను ఆకట్టుకునేలాఇచ్చిన ఆరు వాగ్దానాలను అమలు చేస్తామని ప్రజలనుమెప్పించడంలో విజయం సాధించింది.వీటిల్లో మహిళలకు ప్రతినెలా 2.500, రూ.500కే వంట గ్యాస్,ఆర్టీసి బస్సులో ఉచితప్రయాణం ముఖ్యమైనవి.రైతు భరోసా పెంపుతో పాటు కౌలురైతులకు భూమిలేని నిరుపేదలకు రూ.12వేలు ప్రకటించారు. గతంలో తమకు రైతుబంధు అందేది కాదని అసంతృప్తితో ఉన్న ఈవర్గాలను కాంగ్రెస్ ఇచ్చిన హామీ అకట్టుకుంది.దీనికితోడు ఏకకాలంలోరూ.2లక్షలు రైతు రుణమాఫీ చేస్తామని కీలకహామీ ఇచ్చింది. ఇక చేయూత పింఛన్లు రూ.4000కు పెంపు, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10లక్షల వైద్యం, గృహజ్యోతిలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల పథకం, రూ.5లక్షల విలువైన విద్యా భరోసా కార్డు అందించనుంది.

# కాంగ్రెస్‌కు కలిసొచ్చిన 2023

డాక్టర్ వై.నాగేశ్వర్‌రావు

గడిచిపోతున్న 2023 సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో అనేక అద్భుతాలకు అవకాశం కల్పించింది. అందులో అధికార మార్పు గురించి చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా ఉన్నాయి. ఇటీవల ఎల్‌బి స్టేడియంలో ప్రభుత్వం తరపున క్రిస్మస్ డే వేడుకల సందర్భంగా నూతన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మిరాకిల్ ప్రస్తావన చేశారు. క్రిస్మస్ పండుగల వేళ క్రిస్టియన్ల జీవితాలలో మిరాకిల్ జరుగుతుందని విశ్వాసం. అందుకనే క్రిస్మస్ పండుగకు ప్రపంచమంతా ప్రజలతో పాటు ప్రభుత్వాలు కూడా చాలా ప్రాధాన్యతను ఇస్తాయి. వాస్తవంగానే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మిరాకిల్ జరిగిందని చెప్పవచ్చు. ఎన్నికల సమయంలో తాను చెప్పినట్లుగానే ఫలితాలు వచ్చాయని, మిరాకిల్ జరిగిందని సిఎం రేవంత్ అన్నారు. కాంగ్రెస్ కోరుకున్నట్లుగానే ప్రజలు మార్పును కోరుకున్నారు. మార్పు కావాలి. కాంగ్రెస్ రావాలి అన్నదే జరిగింది. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ అనూహ్యంగానే ముందు వరుసలోకి వచ్చింది. 2023 అనేది కాంగ్రెస్‌కు పూర్తిగా కలిసొచ్చింది. అత్యల్ప స్థాయిలో ఉన్న కాంగ్రెస్‌కు అద్భుత స్థాయి వచ్చింది. ఈ పరిణామం జాతీయ రాజకీయాల్లో కూడా చర్చనీయాంశంగా మారింది. జాతీయ స్థాయి రాజకీయాల్లో వెళ్లాలనుకున్న బిఆర్ఎస్‌ను తెలంగాణలో చతికిలపడేలా చేసింది. జాతీయ రాజకీయాల్లోకి వెళ్లేందుకు టిఆర్ఎస్‌ను కాస్త బిఆర్ఎస్‌ను మార్చుకోవడం వల్ల అత్యధిక నష్టమే జరిగింది. పరువుతో కూడిన సంఖ్యతో బిఆర్ఎస్ విపక్షంలో కూర్చున్నప్పటికీ, ఆ పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వెళ్లిపోతారనే ప్రచారం జోరుగా సాగుతోంది. తాజాగా సింగరేణి ఎన్నికల్లో బిఆర్ఎస్ మద్దతు కార్మిక సంఘం పూర్తిగా చిత్తుగా ఓడిపోయింది. భవిష్యత్తులో జరిగే పార్లమెంట్ఎన్నికల్లో, పంచాయతీ ఎన్నికల్లో పరువు నిలబెట్టుకోకపోతే బిఆర్ఎస్ ఉనికికే ప్రమాదం ఏర్పడనుంది. అయితే కాంగ్రెస్‌కు 2023 కలిసి రావడానికి అనేక కారణాలున్నాయి. అధికారంలోకి వచ్చేంత స్థాయిలో 64సీట్లు గెలువడానికి ప్రత్యేక కారణాలు ఉన్నాయి. ప్రజలు బిఆర్ఎస్‌ను తీవ్రంగా వ్యతిరేకించడం ఒక కారణమైతే, సీట్లకు అభ్యర్థుల ఎంపికలో చాలా జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో కీలకమైంది. ఏ మాత్రం అభ్యర్థుల ఎంపికలో నిర్లక్ష్యం వహించలేదు. చాలా ముందస్తుగా బిఆర్ఎస్ టిక్కెట్లు ప్రకటించడంతో పాటు సిట్టింగ్‌లను మార్చకపోవడం ఆపార్టీకి తీరని నష్టం చేసింది. అదే కాంగ్రెస్ ఇతరపార్టీల నుంచి వలసొచ్చిన నేతల కోసం ఎదురు చూస్తూ, సొంతపార్టీలో ఎంతమంది అభ్యర్థులు అర్హులో పరిశీలన చేస్తూ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను నిర్వహించింది.



అభ్యర్థుల దరఖాస్తు ఫారాలనుఅమ్మకాలు పెట్టి ఆశావాహులను కొంత వరకు కంట్రోల్ చేసుకుంది. అభ్యర్థుల ఎంపిక విషయంలో స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేసుకుని సర్వేల ఆధారంగానే కసరత్తు చేసింది. గెలుపు గుర్రాలకే అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చింది. అధిష్ఠానంలో కొందరు నేతలు,రాష్ట్రంలో అగ్రనేతల వత్తిడి కారణంగా కొన్ని టిక్కెట్లు గెలుపు స్థోమత లేనివారికి ఇవ్వడం వల్ల కొన్నిసీట్లు కోల్పోవాల్సి వచ్చింది. చేయిగుర్తుమీదనే గెలిచే అవకాశాలు ఎక్కువగానే ఉన్నా, అభ్యర్థిత్వాలు బాగా లేనందున పలుసీట్లు ఓడిపోయారు. పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ స్వల్ప సీట్లనే సాధించింది. గ్రామీణ ప్రాంతాల్లో మాత్రమే కాంగ్రెస్‌కు అత్యధిక సీట్లు రావడం వల్లే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. మొత్తంగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు దేశవ్యాప్తంగా ఆసక్తిని రేపాయి.మార్పుకావాలి-కాంగ్రెస్ రావాలి అని జనంలోకి వెళ్లినహస్తం పార్టీ పగ్గాలు చేజిక్కించుకుంది.నవంబర్ 30న పోలింగ్ జరగ్గా, డిసెంబర్ 3న ఫలితాలు వచ్చాయి. డిసెంబర్ 7న కొత్త ప్రభుత్వం ఏర్పడింది.అదే రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు12మంది మంత్రులు కొలువు దీరారు.ఆరు గ్యారంటీలు, మార్పు నినాదంతో బరిలోకి దిగిన కాంగ్రెస్ పార్టీ మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధిద్దామని భావించిన గులాబీదళం ఆశలపై నీళ్లు చల్లింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్,బిఆర్ఎస్,బిజెపి నుంచి దాదాపు 57 మంది అభ్యర్థులు తొలిసారిగా అసెంబ్లీ ఎన్నికల బరిలోదిగి విజయకేతనం ఎగురవేశారు. ఇదివరకు రాజకీయాలతో అంతగా సంబంధాలు లేకపోయినా తొలి ఎన్నికల్లోనే సత్తా చాటారు. తమకంటే సీనియర్లతో పోటీపడి ఈ ఎన్నికల్లో భారీమెజారిటీతో గెలుపు బావుట ఎగురవేశారు.2023అసెంబ్లీ ఎన్నికల్లో 119 నియోజకవర్గాల్లో ప్రధాన పార్టీల నుంచి మొత్తం 33మంది మహిళలు పోటీచేయగా, వారిలో 10మంది మహిళలు గెలిచారు.మొత్తం 119 స్థానాలకుగాను కాంగ్రెస్ పార్టీ 64 సీట్లలో గెలిచి అధికారం కైవసం చేసుకోగా బిఆర్ఎస్39,బిజెపి 8, ఎంఐఎం 7,సిపిఐ ఒకచోట విజయంసాధించాయి. కాంగ్రెస్‌కు 92,35,792 ఓట్లు(39.40 శాతం)రాగా, బిఆర్ఎస్‌కు 87, 53,924ఓట్లు (37.35 శాతం), బిజెపి 32,57,511 ఓట్లు (13.90శాతం),ఎంఐఎం 5,19,379 ఓట్లు(2.22శాతం), నోటాకు 1,71,940(0.73శాతం) ఓట్లు వచ్చాయని కేంద్ర ఎన్ని కల సంఘం తన అధికారిక వెబ్‌సైట్‌లో గణాంకాలను వెల్లడించింది. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్-0.62శాతం,బిఎస్‌పీ-1.37శాతం, సిపిపి-0.34శాతం, సిపిఎం-0.22శాతం, సిపిఐ ఎంల్ పోటీ చేసినప్పటికీ ఏమాత్రం ఓట్లుసాధించలేదు. నోటాకు 0.73శాతం ఓట్లు వచ్చాయి. ఇతరులు 3.84శాతం ఓట్లు సాధించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానందగౌడ్ 85,576 మెజారిటీ సాధించి రాష్ట్రంలో రికార్డు సృష్టించారు. సిఎంగా ఉన్న కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఒకచోట ఓటమిపాలవ్వగా మరోచోట గెలిచారు. మంత్రులుగా వ్యవహరించిన వారూకూడా పలువురు ఓటమి పాలయ్యారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత దాదాపు పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్‌కి ఇది తొలి ఓటమి కాగా కాంగ్రెస్ పార్టీ(రాష్ట్రం ఆవిర్భావంత తర్వాత) తొలిసారి అధికారంలోకి వచ్చేసింది. గత ఎన్నికల్లో 88 స్థానాల్లో గెలుపొందిన బిఆర్ఎస్ ఈసారి 39 స్థానాలకే పరిమితమైంది. పలువురు మాజీ మంత్రులు గట్టెక్కినా మునుపటి మెజారిటీ హస్తం అందుకోలేకపోయారు.బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్‌తోపాటు కామారెడ్డి నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. ఆయనకు గజ్వేల్‌లో మరోసారి విజయం అందింది. కానీ కామారెడ్డిలో నిరాశ ఎదురైంది.ఇక్కడ బిజెపి అభ్యర్థి వెంకటరమణారెడ్డి విజయం సాధించారు.కెసిఆర్‌కు రెండో స్థానానికి పరిమితమయ్యారు. ఇదే స్థానం నుంచి పోటీ చేసిన రేవంత్‌రెడ్డి మూడో స్థానంలోనిలిచారు.ఈసారి ఎన్నికల్లో ఆరుగురు మాజీ మంత్రులకు షాక్‌తగిలింది.ఇంద్రకరణ్‌రెడ్డి (నిర్మల్),కొప్పుల ఈశ్వర్(ధర్మపురి),ఎర్రబెల్లి దయాకర్ రావు(పాలకుర్తి), నిరంజన్ రెడ్డి(వనపర్తి),పువ్వాడ అజయ్ కుమార్(ఖమ్మం),శ్రీనివాస్‌గౌడ్ (మహబూబ్‌నగర్) ఓటమి పాలయ్యారు.గత ఎన్నికల్లో కేవలం441ఓట్లతో గట్టెక్కినకొప్పుల ఈశ్వర్ ఈసారిమాత్రం ఓటమినుంచి తప్పించుకోలేకపోయారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 53వేలఓట్లతో గెలుపొందిన ఎర్రబెల్లి దయాకర్‌రావు ఈసారి కాంగ్రెస్ అభ్యర్థి మామిడాల యశస్వినిరెడ్డి చేతిలోఓటమి పాలయ్యారు.గత ఎన్నికల్లో 51వేలఓట్లతో గెలుపొందిన మంత్రి నిరంజన్‌రెడ్డి ఈసారి కాంగ్రెస్ అభ్యర్థి టి.మేఘారెడ్డి చేతిలో ఓటమిపాలయ్యారు. గతసారి 57వేల మెజారిటీతో గెలుపొందిన శ్రీనివాస్‌గౌడ్‌కాంగ్రెస్ అభ్యర్థియెన్నంశ్రీనివాస్ రెడ్డి చేతిలో ఓడిపోయారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాక ముందువరకు మంత్రులుగా పనిచేసినకెటిఆర్, హరీశ్‌రావు,తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి,సబితా ఇంద్రారెడ్డి,గంగుల కమలాకర్ గెలుపొందారు.తలసాని,సబితా ఇంద్రారెడ్డి మెజారిటీలు గతంకంటే మెరుగయ్యాయి.సబిత గతఎన్నికల్లో దాదాపు 9వేలఓట్లతో గెలుపొందగా ఈసారి మెజారిటీ 26వేలకు పెరిగింది.తలసాని గతంలో 30వేల మెజారిటీతో గెలుపొందగా ఈసారి 41వేలఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. సిద్దిపేట నుంచి పోటీ చేసినమంత్రి హరీశ్‌రావు మరోసారి విజయం సాధించారు.గతఎన్నికల్లో 1.18 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందిన ఆయన ఈసారి 82,308 మెజారిటీకీ పరిమితమయ్యారు.సిరిసిల్ల నుంచి పోటీచేసినకెటిఆర్ గతంలో 89వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందగా ఈసారి 30 వేలఓట్లకు పరిమితమయ్యారు.మేడ్చల్ నుంచి పోటీచేసిన మల్లారెడ్డి గతఎన్నికల్లో 87వేల ఓట్లతో గెలు పొందగా ఈసారి 33 వేలఓట్ల మెజారిటీతో గెలుపొందారు. గంగుల కమలాకర్ 14వేల ఓట్లతో గెలుపొందగా ఈసారి కేవలం 3,163 ఓట్ల తేడాతో బిజెపి అభ్యర్థి బండి సంజయ్‌పై విజయం సాధించారు. ●

# కన్నడ రగడ..

కర్ణాటక

ఎ.వి.వి ప్రసాద్

కన్నడనాట భాషాపరమైన ఆందోళనలు కొత్త కాకపోయినా, గత వారం తిరిగి చెలరేగి, అవి హింసాత్మకం కావడం ఆందోళన కలిగించే విషయం. వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు, ప్రభుత్వ సంస్థలు ఇతర ప్రజావసర కార్యకలాపాలు జరిపే సంస్థల్లో తొలుత కన్నడ భాషలోనే విధిగా ఏ కార్యక్రమమైనా జరగాలనీ, ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ కన్నడ భాషలోనే ఉండాలనీ, వ్యాపార సంస్థలపై బోర్డులు కన్నడంలోనే ఉండాలనీ అన్నిరకాల విద్యా సంస్థల్లో కన్నడం విధిగా బోధించాలనేడిమాండ్లు ఎప్పటి నుంచో ఉన్నాయి.ఎన్నో ఉద్యమ సంఘాలు బయల్దేరాయి.ఎన్నో ఆందోళనలు జరిపాయి. కానీ ఈ విధంగా హింసాకాండ జరగలేదు. గత బుధ, గురువారాలలో బెంగళూరు, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలలో భాషాభిమానులు ఆందోళనలు జరిపి కొన్నిచోట్ల హింసాకాండకు పాల్పడదంతో పోలీసులు లాఠీచార్జీ కూడా జరపవలసి వచ్చింది.కొన్నివేల మందిని అరెస్టుచేశారు కూడా. బోర్డులపై కన్నడ భాష60శాతం తప్పక కనిపించాలనీ, మిగిలిన 40శాతం ఇతర భాషలు ఉండవచ్చనీ అంటూ దాని అమలుకు సిద్ధరామయ్య ప్రభుత్వం ఆదేశాలు కూడా ఇచ్చింది.వచ్చే ఫిబ్రవరి 28నుంచి ఈ ఆదేశాలు అమలు జరిగేలా చర్యలు తీసుకొంది. అయితే ఈలోగా 'కర్ణాటక రక్షణ వేదిక' అనే సంస్థ పెద్దఎత్తున ఆందోళనలు ప్రారంభించడంతో గతవారమంతా రాష్ట్రంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ప్రభుత్వ ఉత్తర్వులు అస్పష్టంగా ఉన్నాయనీ, 60 శాతాన్ని అంచనా వేయడం కష్టమనీ అంటోంది.40శాతం ఇతర భాషలకు అనుమతిస్తే ఆ భాషల్లోని అక్షరాలే పెద్దవిగా చేసి చూపుతారనీ, కన్నడంలో 60శాతం ఉన్నా ఆ అక్షరాలు చిన్నవిగా చూపుతారనీ, దీనివల్ల కన్నడ భాషా పరిరక్షణ సాధ్యం కాదనీ ఆసంస్థ నాయకులు అంటున్నారు.అయితే ఆ వాదన సబబేనా అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.బెంగళూరు మహానగరంలో పరిస్థితివేరు, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల పరిస్థితి వేరు. గ్రామీణ వాతావరణంలోగాని, సెమి అర్బన్ ప్రాంతాలలో గాని కన్నడ భాషలోనే అన్నీ కనిపిస్తాయి. సమస్య అంతా బెంగళూరు, మైసూరు నగరాలతోనే. ముఖ్యంగా బెంగళూరులో దేశంలోని అన్ని ప్రాంతాల వారు, అన్ని భాషల వారు ఉంటారు. ఉద్యోగాలు, వ్యాపారాలు, ఉన్నత చదువుల కోసం బెంగళూరులో ఉండే ఇతర రాష్ట్రాల వారిసంఖ్య అధికమే. వారి లో తెలుగువారు చాలా ఎక్కువ. బెంగళూరులో కన్నడిగులు 45 శాతం ఉండగా, తెలుగువారు 30 శాతం,తమిళులు, మలయాళీలు, హిందీ, గుజరాతీలు మరో 25 శాతం ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. తెలుగువారి తర్వాత తమిళులు ఎక్కువ. అందుకే బోర్డులపై 60శాతం కన్నడం లో ఉండవచ్చని ప్రభు త్వం పేర్కొంది. బోర్డులు పూర్తిగా కన్నడంలో ఉంటే తెలుగువారు అర్థం చేసుకోవచ్చుగాని ఇతర భాషల వారికి ఏమీ తెలియదు. తెలుగు, కన్నడం మధ్య లిపిలో చాలా సారుప్యతలున్నాయి. ఈ రెండు భాషలు అక్కచెల్లెళ్లని



బోర్డుల తొలగింపు

కూడా అంటారు. ద్రావిడ భాషా కుటుంబంలో తమిళం, మలయాళం మధ్య మళ్లీ అటువంటి పోలికలు ఎక్కువ. మలయాళంలోను, తెలుగు భాషలోను సంస్కృ తం ప్రభావం ఎక్కువైతే, కన్నడం, తమిళంలో వాటి నుడికారమే ఎక్కువ. ఇవన్నీ భాషాపర మైన అంశాలు. అవి అలా ఉంచితే ప్రస్తుత సమస్య పూర్తిగా కన్నడంలోనే బోర్డులు ఉండా లనేది కనుక అంతవరకే చూద్దాం. పూర్తిగా కన్నడ భాషలోనే ఉంటే హఠాత్తుగా రైల్వేస్టేషన్ లోనో, బస్టాండులోనో దిగిన ప్రయాణికులు కనీసం ఎటువెళ్లాలో కూడా తెలియక అయో మయంలో పడతారు. వారికి ఏం చేయాలో తెలియని పరిస్థితి ఏర్పడుతుంది. ముఖ్యంగా ఉత్తరాదివారు, విదేశీయులు ఎక్కువ అసౌకర్యా నికి గురవుతారు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న సమయంలో ఈ విధమైన కంచెలు పెంచితే రాష్ట్రాన్ని ఆర్థికంగా కూడా అది నష్టపరిచే పరిస్థితి ఏర్పడుతుంది. ఎవరి భాషను వారు రక్షించుకోవలసిందే. అది ఎంతో అవసరం కూడా. కానీ అనేక భాషల వారు తిరిగే ప్రదేశాలలో ఒకే భాషలో కార్యకలాపాలు జరగాలంటేనే సమస్యలు ఉత్పన్నమవుతాయి. అందుకే ప్రభు త్వం 60 శాతం పద్ధతిని నిర్ణయించి ఉండ వచ్చు.జాగ్రత్తగా పరిశీలిస్తే అది సమంజసమే అనిపిస్తుంది. కానీ 'కరవే' సభ్యులు, కార్యకర్తలు బోర్డులు పూర్తిగా కన్నడంలోనే ఉండాలంటూ బెంగళూరు నగరంలోని ప్రధాన ప్రాంతాలైన ఎంజిరోడ్, బ్రిగేడ్‌రోడ్, చామరాజపేట, చిక్‌పేట, మెజస్టిక్ మరికొన్ని చోట్ల సృష్టించిన బీభత్సం చూస్తే ఎంతో ఆందోళన కలుగుతుంది. కెంపె గౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలోను, ఎల క్ట్రానిక్ సిటీ ప్రాంతంలో కూడా ఆందోళన కారు లు విధ్వంసకాండకు పాల్పడ్డారు. ఇంగ్లీషులోను, ఇతర భాషల్లోను ఉన్న బోర్డులను కూల్చివేసి దగ్ధం చేశారు. వారి ఆందోళనలు చూసి హోటళ్లు, దుకాణాలు, కార్యాలయాలను మూసివేశారు. వారు సహేతుకంగా ఆలోచించి ఉంటే ఇటువంటి పరిస్థితి రాదనే అనిపిస్తుంది. గతంలో 50:50 నిష్పత్తిలో కన్నడ, ఇతర భాషలు ఉండవచ్చనే ఆదేశాలున్నాయి. కానీ వ్యాపార సంస్థలు ఆ నిబంధనలను సరిగా పాటించకపోవడం వల్లనే తాజా ఆందోళనలకు కారణమని కూడా చెప్పవచ్చు. కన్నడ భాష విస్తృత అభివృద్ధి చట్టం (2022) సెక్షన్ 17ను సవరించి కన్నడ భాష పరిరక్షణకు గట్టి చర్యలు తీసుకొంటున్నామనీ, 60:40 విధానం అమలు జరపడానికి తాము కట్టుబడి ఉన్నామనీ ముఖ్యమంత్రి సిద్దరామయ్య అంటున్నారు. అదిసరైన విధానమే అనిపిస్తుంది. అనేక భాషలు, సంస్కృతులు పరిఢవిల్లుతున్న మహానగరంలో కన్నడానికి ప్రథమ ప్రాధాన్యమిస్తున్నారనే, ఇతర భాషలను కూడా సముచిత రీతిలో గౌరవిస్తే అది నగర, రాష్ట్రాభివృద్ధికి మరింత దోహదం చేస్తుంది. ఆందోళనకారులు ఈ విషయం గ్రహించాలి. ఉద్రిక్తతలు పెరిగే పరిస్థితులు కల్పించకూడదు కదా! ●

# పుతిన్‌కు చెమటలు పట్టిస్తున్న 'నవాల్నీ'!

రష్యా

గన్ని మోహన్

అలెక్సీ నవాల్నీ ఈపేరు ప్రపంచ దేశాలన్నింటికీ అపరిచితమైన పేరు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌కు వ్యతిరేకంగా తన బాణి,వాణిని వినిపించిన నాయకుడు. న్యాయవాది. పౌరహక్కుల నాయకుడుగా రష్యాకు మిత్రదేశాలే కాకుండా శత్రుదేశాలు సైతం ఆయన్ను గౌరవిస్తాయి. పుతిన్ వ్యతిరేక చర్యలను అడుగడుగునా వ్యతిరేకించి ఇపుడు అధ్యక్షుడికి కంటిలో నలుసుగా తయారయ్యాడని ఇప్పటికీ పుతిన్ అనుయాయులు విశ్వసిస్తారు. రష్యాలో ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నారని, హింసాత్మక చర్యలను రెచ్చగొడుతున్నారని చెపుతూ విదేశాల్లో ఆశ్రయం పొందుతున్న నవాల్ని రష్యా ఎయిర్‌పోర్టులో దిగిన వెంటనే ఆయన్ను అరెస్టుచేసి వివిధ సెక్షన్లు, రాజద్రోహం నేరాల కింద విచారణ జరిపి తొమ్మిదేళ్లపాటు జైలుశిక్ష విధించారు. ఆ తర్వాత పెరోల్ నిబంధనలు ఉల్లంఘించారని మళ్లీ జైలుశిక్షను పెంచారు. వచ్చే మార్చిలో ఇప్పుడు రష్యా అధ్యక్ష ఎన్నికలు జరగనున్నందున నవాల్నీ ఉనికి మళ్లీ తనకు ప్రతిబంధకం అవుతుందనుకున్నారో ఏమో కానీ పుతిన్ సర్కారు మళ్లీ ఆయన్ను అతిదూరంగా ఉన్న, దుర్భేద్యమైన జైలుకు తరలించారు. అక్కడ అత్యంత తీవ్రస్థాయి నేరాలున్న ఖైదీలను మాత్రమే ఉంచుతారు. అలాంటి జైలుకు అలెక్సీని తరలించారంటే భవిష్యత్తు ఎన్నికలకునవాల్నీ తనకు సుతరాము అడ్డంకి కాకూడదన్న లక్ష్యంతోనే పుతిన్ చేసారన్నది నిర్వివాదాంశం. వాస్తవానికి పుతిన్‌కు వ్యతిరేకంగా గళం విప్పిన నాయకులు అందరూ జైలుపాలు కావడమో లేక అదృశ్యం కావడమో జరిగిన సంఘటనలు కో కొల్లలు. ఇటీవలే ఉక్రెయిన్‌పై యుద్ధం నెరపిన వాగ్నర్‌చీఫ్ యెవగిని ప్రిగోజిన్ మరణం కూడా ఇదే కోవకు చెందిందని ఇప్పటికీ పుతిన్ ప్రత్య ర్థులు నమ్ముతుంటారు. ఏది ఎలా ఉన్నా ఒక్క నవాల్నీ తప్ప ఇప్పుడు రష్యా అధ్యక్షుడి చర్య లను నిరసించే గట్టి నాయకులు లేరు. ఇప్పుడు ఆ నవాల్నిని సైతం జనబాహుళ్యానికి దూరంగా ఉన్న సైబీరియా కాలనీకి తరలించారు. అక్కడే నిర్బంధించి ఉంచారు. ఈనెల ఆరవ తేదీనుంచి నవాల్నీ తమకు అందుబాటులోకి రాలేదని ఆయన తరపున న్యాయవాదులు, బంధువులు, మిత్రులు చెపుతున్నారు. ఎట్టకేలకు ఆయన ఆచూకీని గుర్తించి వెలుగులోకి తీసుకురావడంతో ఇపుడు అలెక్సీకి కొంతవరకైనా భద్రత ఏర్పడిం దని ఆయన మిత్రులు పేర్కొంటుండటం చూస్తే పుతిన్‌నుంచే నవాల్నీకి ఎక్కువ ముప్పు పొంచి ఉందని తెలుస్తోంది. 2021 నుంచి నవాల్నీ జైలులో ఉన్నారు. ఇప్పటివరకూ ఉన్న కలోనీ యల్ జైలునుంచి తరలించి ఉత్తర రష్యాలోని



అలెక్సీ నవాల్నీ

యామెలో నెనెట్స్ జిల్లాలోని ఖార్ప్‌ఔకె-3 పీనల్ కాలనీకి తరలించారని ఆయన అనుయాయులు చెపుతున్నారు. అంతకుముందు అలెక్సీని తూర్పు మాస్కోకు 235 కిలో మీటర్ల దూరంలోని మఎలెఖోవోలో ఉంచారు. పోలార్ వోల్ఫ్ కాలనీగా పేరున్న కొత్తజైలుకు నవాల్నిని తరలించడాన్ని చూస్తే ఆయన్ను ఒంటరి చేసి సాధ్యమైనంతగా నవాల్నీ జీవితాన్ని దుర్భ రంగా మార్చాలని రష్యా ప్రభుత్వం ప్రయత్ని స్తోందని ఆయన ఆయన సన్నిహితులు చేస్తున్న వాదనలకు ఇపుడు నవాల్ని ఉన్న పరిస్థితి మరింత బలం చేకూరుస్తోంది. అవినీతికి వ్యతి రేకంగాను, రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు వ్యతి రేకంగా ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు నిర్వహిం చారు. రష్యాలో అవినీతిపై అలుపెరగని పోరాటంచేసిన నవాల్ని రష్యా ఆఫ్‌ది ఫ్యూచర్ పార్టీని కూడా స్థాపించారు. అవినీతి వ్యతిరేక వేదికను ఏర్పాటుచేసి దేశవ్యాప్తంగా లక్షలాది మందిని కూడగట్టుకోగలిగారు. సోషల్ మీడి యాలో కూడా ఆయనకు 70లక్షలమందికిపైగా అభిమానులున్నారు. ప్రపంచదేశాల్లో ఆయన వాణిని వినేందుకు కోట్లాదిమంది ఆసక్తి చూపిస్తారు. కేవలం రష్యాలోనే కాకుండా ఇతర దేశాల్లోకూడా అభిమానులు కూడగట్టుకున్నారు. మొత్తంగా చూస్తే ఆయన రచనలు ఆయన వ్యాసాలను 140 కోట్లమందికిపైగా పాఠకులు న్నారన్నది పరిశీలకుల అంచనా. అందువల్లననేమో పుతిన్‌కు నవాల్ని అంటేనే గిట్టని పరిస్థితి ఎదురవుతోంది. కేవలం రెండున్నరేళ్ల జైలుశిక్ష తర్వాత ఏకంగా ఈ ఆగస్టులో పెరోల్ నిబంధనలు ఉల్లంఘించారని, యువతను రెచ్చగొడుతున్నారని, ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం చేస్తున్నారన్న అభియోగాలపై ఏకంగా 19 ఏళ్ల జైలు శిక్షను విధించారు. దీన్ని బట్టిచూస్తే నవాల్నికి 2038 వరకూ జైలు నుంచి విముక్తి అయ్యే పరిస్థితి లేదు. విదేశాల్లో ఉండగానే నవాల్నిని మట్టుబెట్టేందుకు ఆయనపై విష ప్రయోగం జరిగిందని అప్పట్లో వినవచ్చింది. బెర్లిన్ ఆసుపత్రిలో ఆయనకు చికిత్స జరిపించారని, ప్రభుత్వ ఏజెంట్లే ఈదురాగతానికి పాల్పడ్డారని అప్పట్లో పుతిన్ వ్యతిరేకులు విస్తృత ప్రచారం చేసారు. ఇపుడు వచ్చే మార్చిలో ఎన్నికలు జరుగుతున్నందున నవాల్ని గాలిసైతం సోకకుండా పుతిన్ జాగ్రత్తలు తీసుకుంటున్నారని ఆయన వ్యతిరేకులు చేస్తున్న ప్రచారాన్నికి తగ్గట్లుగానే అలెక్సీని రష్యాకు దూరంగా ఉన్న కఠోరమైన పీనల్ కాలనీకి తరలించారు. అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేసేందుకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ తరహాలోనే రష్యా అధ్యక్షుడు పుతిన్ సైతం రాజ్యాంగ సవరణలు తెచ్చి మరో రెండు పర్యాయాలు పోటీచేసేందుకు వెలుసుబాటు కల్పించుకున్నారు. ఈప్రకారంచూస్తే మరో రెండుసార్లు అంటే 12 ఏళ్లపాటు ఆయన అధికారంలో కొనసాగే వీలుంటుంది. ఉక్రెయిన్ యుద్ధప్రభావం, అమెరికా ఇతర పాశ్చాత్యదేశాల ఆంక్షల మధ్య మొండి ధైర్యంతో కొనసాగుతున్న పుతిన్ ఇపుడు తన ప్రత్యర్థుల ఏరివేత కార్యాచరణలో తలమునకలయ్యారన్నది నవాల్ని తరలింపును బట్టి తెలుస్తోంది. అదేకొనసాగితే రష్యాలో ఇక ప్రతిపక్ష నాయకులకు నూకలు చెల్లినట్లేనని చెప్పకతప్పదు. ●

# భద్రతా ప్రమాణాలు మెరుగుపడితేనే ప్రమాదాల నివారణ

డాక్టర్ నీలం సంపత్

నూట నలభై కోట్ల దేశ జనాభా, అందులో భాగంగా దాదాపు నాలుగు కోట్ల రాష్ట్ర జనాభా ప్రయాణ అవసరాలతోపాటు, సదరుజనాభా విద్య,వైద్య, ఆరోగ్య, వ్యవసాయ, పరిశ్రమ, వ్యాపార, సేవల తదితర రంగాల దైనందిన అవసరాలను తీర్చే బాధ్యతను నిర్వర్తించే అన్ని రకాల వస్తు,సేవలనూ, వాటిని ఉత్పత్తి చేసే వినిమయం చేసే వివిధరకాల ఉద్యోగులను దేశంలోని, రాష్ట్రంలోని ఒక ప్రాంతం నుండి మరోప్రాంతానికి చేరవేసే మేజార్టీ బాధ్యతను నిర్వర్తిస్తున్నది నిర్ద్వంద్వంగా రోడ్డు రవాణా రంగమేనని చెప్పకతప్పదు. ఈ నేపథ్యంలో దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలకు రోడ్డు రవాణాశాఖయే వెన్నెముకగా కొనసాగుతున్న వైనం బహిరంగ రహస్యమే. పెరుగుతున్న జనాభా, వారి అవసరాల దృష్ట్యా పెరుగుతున్న రహదారుల విస్తీర్ణత ఫలితంగా ఇబ్బడి ముబ్బడిగా కోట్ల సంఖ్యలో ఉత్పత్తియే సదరు రహదారులపై తిరుగుతున్న వివిధ రకాల వాహనాల ఉధృతి మూలాన గతేడాది నాలుగు లక్షల అరవై వేల రోడ్లు ప్రమాదాలు జరగడం అందులో ఒక లక్షాడెబ్బై వేల మంది ప్రాణాలు కోల్పోయిన వైనాన్ని జాతీయ నేరగణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.రహదారుల నిర్మాణంలో లోపాల మూలంగా అక్కడక్కడా ఏర్పడుతున్న బ్లాక్‌స్పాట్లు, ప్రమాదాలను నిలువరించలేని వాహనాల తయారీ, సిబ్బంది కొరతతో సదరు వాహనాల ఫిట్‌నెస్‌పై ఫోకస్ పెట్టకపోవడం, మారుతున్న వాహనాల ఫీచర్స్‌కి అనుగుణంగా డ్రైవర్లకు అవసరమైన పునశ్చరణ శిక్షణ ఇవ్వకపోవడం, వాహన చోదకులు మద్యం మత్తులో మితిమీరిన వేగంతో వాహనాలను నడపడం, నిద్రమత్తులో అలసటగా ఉన్నా విశ్రాంతి తీసుకోకుండా డ్రైవింగ్ చేయడం, లైసెన్సులను జారీ చేసేవిధానంలో అవినీతి ఫలితంగా ప్రాథమిక డ్రైవింగ్ నైపుణ్యాలు లేనివ్యక్తులు డ్రైవర్లుగా మరాడం, పొగమంచు, చీకటి లాంటి ప్రమాదాకర వాతావరణంలో వాహనాలను నడపడంతోపాటు ట్రాఫిక్ నిబంధనలను బేఖాతర్ చేస్తున్న రోడ్డు యూజర్ల ప్రవర్తన కూడా గంపగుత్తగా మెజార్టీ రోడ్డు ప్రమాదాలకు మూలంగా మారుతుండడం బాధాకరం. ఏతావాతా తేలేదేమిటంటే ఎనభైశాతం రహదారి ప్రమాదాలకు కారణం మానవ తప్పిదాలేనని చెప్పకతప్పదు. ఐక్యరాజ్య సమితి సూచనలప్రకారం ప్రపంచస్థాయిలో వివిధ దేశాలలో రోడ్డు ప్రమాదాలపై జరిపిన అధ్యయనాల ద్వారా ఇంజినీరింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎడ్యుకేషన్, ఎమర్జెన్సీ, మెడికల్ కేర్ లే కీలకాంశాలుగా గుర్తించిన ప్రపంచ బ్యాంకు సదరు విధానాలను ఉత్తమ విధానాలుగా అన్ని దేశాలు ఆచరణలో పెట్టాలని ఆదేశాలనివ్వడం గమనార్హం. అందులో భాగంగా మనదేశం 2014వ సంవత్సరంలోనే మోర్త్ నేతృత్వంలో పదమూడు రాష్ట్రాల్లోపదమూడు రోడ్‌సేఫ్టీ కారిడార్లలోసదరు ఉత్తమ విధానాలను ఆచరణలో పెట్టే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది.కేరళ రాష్ట్రంలోని శబరిమల రోడ్ కారిడార్‌తోపాటు మన తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్, బీజాపూర్ కారిడార్‌లు సైతంఅందులో చేర్చబడడంతోపాటు సదరు ప్రయోగాత్మక ప్రాజెక్టుల్లో అబ్బురపరిచే ఫలితాలను సాధించడం అభినందనీయం. అయితే సదరు రాష్ట్రాల్లోని 13రోడ్ సేఫ్టీ కారిడార్‌లు మినహా మిగిలిన ప్రాంతాలలో రహదారి ప్రమాదాలను ఆశించిన స్థాయిలో అరికట్టలేకపోతున్న సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు. అవస్థాపనా సౌకర్యాల లేమితో, పోలీస్, రవాణాశాఖ సిబ్బందికొరతతో మంచి రోడ్ సేఫ్టీ పాలసీకి వెన్నెముకగా భావించే ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం రహదారి భద్రత నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా రోడ్ యూజర్ల ప్రవర్తనను కట్టడి చేయలేకపోతుందనే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది.కోట్ల సంఖ్యలో వివిధ రకాలైన రహదారులపైన తిరగాడుతున్న వాహన చోదకులలో సిబ్బందికొరతతో తొంభైశాతంమంది ఎన్‌ఫోర్స్‌మెంట్ వలలో చిక్కకుండా తప్పించుకుంటున్న వైనం బహిరంగ రహస్యమే. ఇక ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలతో ఎన్‌ఫోర్స్‌మెంట్ వలలో చిక్కుతున్న అతితక్కువ శాతం వాహన చోదకులు సైతం ఏళ్లకేళ్లు గడిచినా తమ వాహనాలపై ప్రభుత్వం విధించిన ఛలాన్లను చెల్లించకపోవడం, అందులో రాష్ట్రంలో కార్యనిర్వాహక వ్యవస్థకు వెన్నెముకగా



కొనసాగుతున్న ఐఎయస్, ఐపియస్ అధికారులు కూడా ఉండడం దురదృష్టకరంగా భావించకతప్పదు. ఈ నేపథ్యంలో వాహనదారులు తమపై విధించబడుతున్న చలాన్లను చెల్లించాల్సిన బాధ్యతను బేఖాతర్ చేయడం, మరోవైపు వాహనదారుల నుండి చలాన్లను ముక్కుపిండి వసూలు చేసేశక్తి ప్రభుత్వ యంత్రాంగానికి లేకపోవడం శోచనీయమే. ఫలితంగా ఏ యేటికా యేడు పెండింగ్ చలానాలు గుట్టలు, గుట్టలుగా పెరిగిపోతున్నాయి. ఆర్థిక వనరుతల కొరతతో సతమతమవుతున్న ప్రభుత్వాలు పెండింగ్‌చలానాల చెల్లింపులో వాహనదారులకు భారీ రాయితీలను ప్రకటించి తద్వారా తమ రాబడిని పెంచుకోవడానికి చేసే ప్రయత్నం చేయడం తెలంగాణ రాష్ట్రంలోఇది రెండోసారి. గతేడాది తెరాస ప్రభుత్వం సైతం ఈ ప్యాకేజీలతో కోట్ల రూపాయల రాబడిని పోగు చేసుకున్న వైనంబహిరంగ రహస్యమే. అయితే భిన్నమైన కారణాలతో ప్రభుత్వం తీసుకున్న ఈచర్య ఓ కొత్త చర్చకు తెరదీస్తుందని చెప్పకతప్పదు.నిజానికి సైద్ధాంతికంగా ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారిపై ప్రభుత్వం విధించే జరిమానాలు నిబంధనలు ఉల్లంఘిస్తూ రహదారి ప్రమాదాలకు కారకులవుతున్న వాహనచోదకులలో మానసిక పరివర్తనకు దోహదపడి ఉల్లంఘనలు తగ్గి తద్వారా రోడ్డు ప్రమాదాలు సైతం గణనీయంగా తగ్గాలి. కాని ఆచరణలో పెండింగ్ ట్రాఫిక్‌చలానాల చెల్లింపునకు సంబంధించి ప్రభుత్వాలుతీసుకునే భారీరాయితీల ప్యాకేజీలతో పెనాల్టీల తక్షణ చెల్లింపునకు పూనుకునే మంచి అలవాటు గలిగిన వాహన చోదకులు సైతంసదరు పెనాల్టీలను ఒయేడాది రెండేళ్లపాటు చెల్లించకపోతే తొంబైశాతం రాయితీ పొందవచ్చునని భావించేలా వారి ఆలోచన సరళిని మార్చే ప్రమాదముందని రవాణా రంగ నిపుణులు అనుకుంటున్నారు. ఎందుకంటే ఏళ్లకేళ్లుగా జరిమానాలను కట్టనివారు కళ్లుచెదిరే డిస్కౌంట్లతో జరిమానాల బారినుండి బయటపడుతుంటే సరైన సమయంలో జరిమానాలు చెల్లించిన మేమెందుకు శిక్షించబడాలనే భావన వారిలో కలగడం మానవ సహజమే కదా! నిజానికి రహదారులపై ప్రమాదాలు తగ్గాలంటే వాటిపై వివిధ హోదాలలో సంచరించే రోడ్డు యూజర్ల ప్రవర్తనలో గణనీయమైన మార్పురావాలి. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడుతున్న వారికి జరిమానాల చెల్లింపులో భారీ రాయితీలు ఇవ్వడం చట్టాలను ఉల్లంఘించే వారిని అందలమెక్కించడమే కాకుండా చట్టాల పనితీరు ప్రశ్నార్థకమయ్యే ప్రమాదం లేకపోలేదు. వాహన చోదకుల నుంచి వాహన చోదకులుగా మార్చడానికి ఉల్లంఘనలకు పాల్పడుతున్న వారిపై అనివార్యంగా జరిమానాలను విధించి అమలు పరచడంతోపాటు అవసరమైతే వారి డ్రైవింగ్ లైసెన్సుల రద్దు లాంటి కఠినమైన శిక్షలను అమలుపరచాలి. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు పాఠశాలస్థాయి నుండేపాఠ్యప్రణాళికలో ట్రాఫిక్ నిబంధనలను చేర్చాలి.గతంలో ఈదేశ సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలకు అనుగుణంగా రహదారి ప్రమాదాల నివారణ కోసం మోర్త్ మార్గదర్శకాల ప్రకారంవివిధ స్టేక్ హోల్డర్లతో రాష్ట్ర,జిల్లా,మున్సిపల్ స్థాయి రహదారి భద్రత కమిటీలను ఏర్పాటు చేయడంతోపాటు అత్యంత క్రియాశీలకంగా సదరు కమిటీలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలి. అలా చేసినప్పుడే ఈ దేశ రహదారులపై ఘోర రోడ్డు ప్రమాదాల రూపంలో జరుగుతున్న మారణహోమానికి అడ్డుకట్టవేయగలుగుతాం.మరోవైపు అప్రకటిత యుద్ధం రూపంలో యేటా లక్షల సంఖ్యలో రహదారులపై జరుగుతున్న జనహననం నివారించబడుతుంది. వేలాది కోట్ల రూపాయల ఈ దేశ సంపద ప్రమాదాల బారినపడి విధ్వంసానికి గురి కాకుండా కాపాడబడుతుంది. రహదారి ప్రమాదాల నివారణ కోసం ప్రపంచ బ్యాంక్ సమకూరుస్తున్న నిధులతో అధిక శాతాన్ని ప్రభుత్వాలు కేవలం రహదారుల నిర్మాణం కోసమే అలా కాకుండా అందులో సముచిత మొత్తాన్ని రహదారి భద్రత పట్ల ప్రజల్లో చైతన్యాన్ని కలిగించడానికి అవసరమైన అవగాహన తరగతులను నిర్వహిస్తూ,రహదారి ప్రమాదాలనివారణ కోసం ఎంతో చిత్తశుద్ధితో కృషిచేస్తున్న యన్.జి.ఒలకు కేటాయిస్తూ అందులో వాటిని భాగస్వాములుగా మార్చడం ద్వారా ట్రాఫిక్ నియమాలను త్రికరణ శుద్ధిగా పాటించడం ద్వారా భద్రతతో కూడిన రహదారుల ప్రయాణానికి తెర దీయాలి. రహదారి ప్రమాదాల నివారణ కోసం పత్రికలూ, ప్రసార సాధనాలతో మమేకమై విస్తృతమైన రహదారి భద్రత ఉద్యమాన్ని నిర్మించగలిగినప్పుడే రహదారి ప్రమాదాలు గణనీయంగా తగ్గి ఈ దేశం, రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తాయని చెప్పక తప్పదు. ●

# అంతరిక్షంలో ఇస్రో సరికొత్త విన్యాసం



శ్రీహరికోటలో ప్రయోగానికి సిద్ధంగా పిఎస్ఎల్వి సి-58 రాకెట్

## రాకెట్ ప్రయోగం తర్వాత కక్ష్యలు మార్చుకుంటూ ప్రయాణం

## శ్రీహరికోటలో నేటి నుంచి కౌంట్‌డౌన్

**శ్రీహరికోట (తడ), డిసెంబర్ 30 ప్రభాతవార్త:** అంతరిక్ష ప్రయోగాల పరంపరలో భారత శాస్త్రవేత్తలు మరో సరికొత్త విన్యాసానికి శ్రీకారం చుట్టనున్నారు. జనవరి 1న ప్రయోగిస్తున్న పిఎస్ఎల్వి సి-58 రాకెట్ అత్యంత కీలకమైనది క్లిష్టమైనదిగా శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఈ రాకెట్ ద్వారా 469 కిలోల బరువు ఉన్న ఎక్స్‌పో శాట్ ఉపగ్రహాన్ని అంతరిక్షంలో ప్రవేశపెట్టడమే కాకుండా ఆ తర్వాత కొన్ని ఎక్స్‌పెరిమెంటల్ ప్రయోగాలు చేస్తున్నారు. ఇవి ఇస్రోకు కొత్త కాకపోయినా ఈ సారి సరికొత్తగా ఉంటున్నాయి. భూమి నుంచి 650 కిలోమీటర్ల ఎత్తులో ఎక్స్‌పో శాట్ ఉపగ్రహాన్ని విడిచిపెట్టిన తర్వాత రాకెట్‌లోని నాలుగవ ద్రవ ఇంధన దశ క్రమేణా కిందికి దిగి మరో ప్రత్యేక ఆర్బిట్‌ను ఏర్పాటు చేసుకుంటుంది. ఇందులో పిఎస్ఎల్వి ఆర్బిటల్ ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్-3ని ప్రత్యేకంగా శాస్త్రవేత్తలు కొన్ని రోజులు పనిచేసేలా ప్రత్యేక కక్ష్యను ఏర్పాటు చేస్తున్నారు. గతంలో ఇటువంటి మాడ్యూల్‌లో ఒక ఉపగ్రహం చేరి కొన్నిరోజులు పనిచేసిన సందర్భాలు ఉన్నాయి. అయితే ఈ సారి ఏకంగా 10 పేలోడ్లను ఇందులో అమర్చారు. 650 కిలోమీటర్ల అంతరిక్ష కక్ష్య నుంచి క్రమేణా కిందికి దిగి 350 కిలోమీటర్ల భూమి నుంచి ఎత్తులో ఏర్పాటు కానున్న ఈ కృత్రిమ ఆర్బిట్‌ను ఈ 10 పేలోడ్లు పనిచేసే అవకాశం ఉంది. అంతరిక్ష వ్యర్థాలను తప్పించడానికి ఆర్బిట్‌ను కిందికి మార్చడం ఒక కారణం కాగా, ఈ 10 పేలోడ్లు భూమికి అత్యంత తక్కువ ఎత్తులో నుంచి తమ పనితనాన్ని చూపించడానికి అవకాశం దొరుకుతుంది. ఈ పేలోడ్లు ఒక విధంగా నానో శాటిలైట్ల తరహాలో అతి చిన్నవిగా రూపొందించి ఉన్నారు. ఇందులో ఇస్రోకు సంబంధించిన విఎస్ఎస్‌సి రెండింటిని టిఆర్ఎల్ ఒక దానిని రూపొందించింది. ప్రముఖ ప్రైవేటు సంస్థ ధ్రువ స్పేస్ ఏజన్సీ కూడా మరో పేలోడ్‌ను రూపొందించింది. విభిన్న తరహా పేలోడ్లను కొన్ని ఏజన్సీలు రూపొందించాయి. వీటిలో ఎల్‌బిఎస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఉమన్ ఏజన్సీ తయారు చేసిన ఉమన్ ఇంజనీర్డ్ శాటిలైట్ కూడా ఉంది. డబ్ల్యుఇ శాట్‌గా పలవబడే ఈ శాటిలైట్ నిర్మాణంలో మహిళలు ఎక్కువగా పాలుపంచుకున్నట్లు సమాచారం.

**నేటి ఉదయం నుంచి షార్‌లో కౌంట్‌డౌన్**

పిఎస్ఎల్వి సి-58 రాకెట్ ప్రయోగానికి సంబంధించి ఆదివారం ఉదయం 8.10 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించనున్నారు. రాకెట్‌లోని రెండు, నాలుగవ దశలలో ద్రవ ఇంధనాన్ని నింపడం, మిగిలిన ఎలక్ట్రానికల్, ఎలక్ట్రికల్ వ్యవస్థలను సరిచూసుకుంటూ 25 గంటల తర్వాత రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేస్తారు. శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి పిఎస్ఎల్వి సి-58ని ప్రయోగిస్తున్నారు. శనివారం కీలకమైన ఎంఆర్ఆర్, ఎల్ఎబి సమావేశాలు ముగించారు. ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఆధ్వర్యంలో షార్ డైరెక్టర్ ఎ.రాజరాజన్ తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.



## ఉజ్వల లబ్దిదారు ఇంటికి వెళ్లి తేనీరు సేవించిన ప్రధాని మోడీ

**అయోధ్య, డిసెంబరు 30:** శ్రీరామజన్మభూమిలో అదునాతన రైల్వేస్టేషన్‌లోపాటు కొత్తగా నిర్మించిన ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రధానిమోడీ ఆకస్మికంగా ఒక టీస్టాల్ యజమాని ఇంటికి వెళ్లి అక్కడ తేనీరు సేవించారు. ప్రధాని ఉజ్వలస్కీమ్ పథకం కింద సిలిండర్లు పొందిన లబ్దిదారు కావడంతో ఆమె ఇంటికి వెళ్లి ప్రత్యేకించి ఆ కుటుంబ పరిస్థితులను వాకబుచేసారు. గ్రామీణ ప్రాంత మహిళలకు పిడకలు, కలప, బొగ్గు వినియోగించకుండా వారిలో స్వావలంబన తెచ్చేందుకు వీలుగా ప్రధాని ఉజ్వల స్కీం ఏర్పాటు చేసారు. అయోధ్యలోని ఇరుకు రోడ్లలో వెళుతూనే ప్రధాని ఈ మహిళ ఇంటికి వెళ్లి తేనీరు సేవించడంతో ఆకుటుంబం ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయింది. అనంతరం అక్కడినుంచి బయటకు వచ్చిన మోడీ తనకోసం వచ్చిన భారీ జనాన్ని ఉద్దేశించి అభివాదంచేసారు. ఈసందర్భంగానే ఒక బాలుడు వేసిన పెయింటింగ్‌ను చూసి ముచ్చటపడిన ప్రధాని ఆ పెయింటింగ్‌పై తన సంతకంచేసి ఇచ్చారు.

## ఇంజినీర్‌పై దాడి చేసిన టెస్లా రోబో!

**వాషింగ్‌టన్, డిసెంబరు 30:** టెక్నాలజీ మారిపోతోంది. గతంలో మనుషులు చేసిన పనులన్నీ ఇప్పుడు మెషిన్లు, రోబోలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చేస్తున్నాయి. ఈ క్రమంలో మనుషులకు శారీరక పని తగ్గి మానసిక ఒత్తిడి పెరిగింది. ఈ టెక్నాలజీయే మన కొంప ముంచుతుంది. తాజాగా ఓ రోబోచేసిన దాడిలో ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ప్రాణాపాయంనుంచి తృటిలో తప్పించుకున్నాడు. రజనీకాంత్ నటించిన రోబోసినిమాలో హీరో తలైవా రోబోను తయారుచేస్తాడు. అయితే విలన్ చిప్ అమర్చడంతో అది మంచి పనులకు బదులు కనిపించిన వారినందరిని చంపేస్తుంది. తాజాగా ఓ టెస్లా కంపెనీ తయారు చేసిన రోబో కూడా అలాగే చేసింది. సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేసే ఇంజనీర్‌ను కిందపడేసి తొక్కిపట్టినట్లు నివేదిక బయటకు వచ్చింది. ఈ ఘటనలో ఆ ఇంజనీర్ తీవ్రంగా గాయపడినట్లు తెలిపింది. అమెరికా టెక్సాస్ రాష్ట్రంలోఉన్న టెస్లా గిగా ఫ్యాక్టరీలో ఈ ప్రమాదం జరిగినట్లు వెల్లడైన ఒక నివేదికలో బయటపడింది. అయితే ఆస్టిన్‌లోని టెస్లా గిగా ఫ్యాక్టరీ పనులకు రోబోను వినియోగిస్తున్నారు. కారు విడిభాగాల తయారీకి అల్యూమినియం పలకలను కోయడం ఇతర పనులకు ఉపయోగిస్తున్నారు. ఈ క్రమంలో ఒక రోబో సాఫ్ట్‌వేర్ అప్‌లోడ్ చేస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఆ ఇంజనీర్‌ని తీవ్రంగా గాయపడినట్టు ప్రమాదాలపై ఆక్యూపేషనల్ సెఫ్టీ అండ్ హెల్త్ అడ్మినిస్టేషన్ విభాగానికి చెందిన ఒకనివేదికలో పేర్కొంది.

## చైనా నిఘా బెలూన్ ఘటన

## అమెరికా ఇంటర్నెట్‌ను వాడిన డ్రాగన్

**వాషింగ్‌టన్, డిసెంబరు 30:** ఈ ఏడాది ఆరంభంలో అమెరికా గగనంలో చైనా గూఢచర్య బెలూన్ తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఇది రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచింది. అమెరికా గగనతలంలో కదలాడిన ఆ బెలూన్..అగ్రరాజ్య ఇంటర్నెట్‌ను ఉపయోగించుకుందని సమాచారం. బెలూన్ నావిగేషన్ లొకేషన్‌కు సంబంధించిన డేటాను తిరిగి చైనాకు పంపేందుకు ఆ సదుపాయాన్ని ఉపయోగించుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఆ సర్వీసు ప్రొవైడర్ గురించిన సమాచారం మాత్రం వెల్లడికాలేదు. తమ దేశంపై నిఘా పెట్టేందుకే డ్రాగన్ ఆ బెలూన్‌ను ప్రయోగించిందని ఇదివరకే అమెరికా తేల్చి చెప్పింది. అణుక్షిపణుల ప్రయోగ కేంద్రం ఉన్న మోంటానాలో ఈ బెలూన్ కన్పించడంతో అగ్రదేశం దీనిని తీవ్రంగా పరిగణించింది. ఆ తర్వాత ఆ బెలూన్‌ను కూల్చివేసి శకలాలను సేకరించింది.

బెలూన్‌లో యూఎస్‌గేర్‌తో పాటు ప్రత్యేకమైన చైనీస్ సెన్సర్లు ఉన్నట్లు గుర్తించారు. ఈ సాంకేతికతతో అమెరికాలోని కీలక ప్రదేశాల ఫొటోలు, ఇతర సమాచారాన్ని సేకరించి బీజింగ్‌కు బదిలీ చేయాలని ప్రయత్నించిందని అమెరికా విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఇవి వాతావంణం కోసం ప్రయోగించిన బెలూన్ కాదని.. అమెరికాపై నిఘాపెట్టాలనే ఉద్దేశంతో దీన్ని పంపించారని దర్యాప్తులో తేలినట్లు అప్పట్లో అంచనావేశారు. ఈ బెలూన్ అలస్కా,కెనడాతో పాటు అమెరికాలోని కొన్ని రాష్ట్రాల గగనతలాల మీదుగా ఎనిమిది రోజుల పాటు ప్రయాణించింది. ఈ సమయంలో ఎలాంటి డేటాను ఈ బెలూన్ చైనాకు బదిలీ చేసినట్లు ఆధారాలు లభించలేదని అధికారులు చెప్పారు. కాగా ప్రస్తుత వ్యవహారంపై అటు అమెరికాకుచెందిన ఎఫ్‌బీఐ, ఆఫీస్ ఆఫ్ నేషన్ ఇంటెలిజెన్స్, ఇటు చైనావైపు నుంచి ఎలాంటి స్పందన రాలేదు. అది వాతావరణ పరిశోధనకోసం ప్రయోగించిన 'ఎయిర్‌షిప్' అని చైనా మొదటి నుంచి ఒకటే మాట చెప్తోంది. గాలులు కారణంగా లక్షిత ప్రాంతాన్ని దాటివచ్చిందని దీనిపై విచారం వ్యక్తం చేస్తున్నట్టు పేర్కొంది.

## శ్రీరాముడు అందరివాడే!

### ఎన్సీ అధినేత ఫరూక్ అబ్దుల్లా



**పూంఛ్(జమ్ము), డిసెంబరు 30:** అయోధ్య రాముడు కేవలం హిందువులకు మాత్రమే పరిమితం కాదని, ప్రపంచంలోని ప్రతి ఒక్కరికి చెందినవాడని జమ్ముకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా పేర్కొన్నారు. రికార్డు కాలంలో అయోధ్య రామ మందిరాన్ని నిర్మించిన అందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. మందిర నిర్మాణంలో పాలు పంచుకున్న అందరూ ధన్యులని అన్నారు. అయితే భారత్‌లో సోదరభావం అనేది తగ్గిపోతున్నదని, పునరుద్ధరించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. రాముడు అందరి దేవుడని ప్రపంచంలో ప్రతి ఒక్కరూ ఆరాధించదగిన దేవుడని అన్నారు. శ్రీరాముడు సోదరభావం, ప్రేమ, ఐకమత్యం, పరస్పర సహకారం ప్రబోధించారని గుర్తుచేసారు. కులమతాలలకు అతీతంగా అణగారిన అందరి అభ్యున్నతికి కృషిచేసారన్నారు. సర్వమానవ సమానత్వ సందేశం ఇచ్చారన్నారు. ఇపుడు క్షీణించిపోతున్న సోదరభావాన్ని పునరుద్ధరించాల్సిన అవసరం ఎంతో ఉందని, ఆదిశగా పాలకులు కృషిచేయాలని కోరారు. కాగా అయోధ్యలో రామ మందిర నిర్మాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసారు. వారణాసికి చెందిన లక్ష్మీకాంత్ దీక్షిత్ ప్రధాన పూజాకార్యక్రమాలను నిర్వహిస్తారు. జనవరి 14నుంచి 22వ తేదీవరకూ అయోధ్య అమృత్ మహోత్సవ్‌గా వేడుకలు నిర్వహిస్తారు. 1008 హుండా మహాయాగ్య కార్యక్రమం కూడా నిర్వహిస్తారు. అనేక టెంట్ సిటీలు అయోధ్యలో ఏర్పాటయ్యాయి. నాలుగువేలమందికిపైగా ఆహ్వానాలు వెళ్లాయి. పవిత్ర రాముని విగ్రహప్రతిష్ట 12.45 గంటలకు నిర్వహిస్తారు. వేదాచార్యులు లక్ష్మీకాంత్ దీక్షిత్ ఆకార్యక్రమం నిర్వహిస్తారు.

## జార్ఖండ్ సిఎం సోరెన్‌కు ఏడోసారి ఇడి సమన్లు

### ఇదే చివరిసారి అని హెచ్చరించిన కేంద్ర ఏజెన్సీ



**రాంచి, డిసెంబరు 30:** గనుల కుంభకోణం కేసుకు సంబంధించి విచారణకోసం వరుసగా ఏడోసారి జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్‌కు ఇడి అధికారులు సమన్లు జారీచేసారు. శనివారం తాజాగా ఈ భూముల కుంభకోణంపై విచారణకు రావాలని కోరింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం 2002 పరిధిలో ఆయన్ను విచారించి సిఎంనుంచి వాంగ్మూలం నమోదుచేయాల్సి ఉందని ఇడి తన సమన్లలో వెల్లడించింది. ఇప్పటివరకూ ఆరుసార్లు ఇడి జారీచేసిన సమన్లకు సోరెన్ హాజరుకాలేదు. దీనితో ఇడి ఇదే చివరి అవకాశం అని స్పష్టంచేస్తూ ఏడోసారి సమన్లు జారీచేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం సెక్షన్ 50కింద మీ వాగ్మూలం నమోదుచేసేందుకు మీకు ఇదే చివరి అవకాశంగా ఇస్తున్నట్లు ఇడి సమన్లలో వివరించింది ఈ సమన్లు అందుకున్న ఏడురోజుల్లోపు మీకు అనువైన రోజున ఇడి డైరెక్టరేట్ కార్యాలయానికి రావాల్సి ఉంటుందని వివరించింది. ఆరుసార్లు సమన్లు జారీచేసినప్పటికీ మీరు ఇడి ముందుకు రాలేదని ఏవేవో కారణాలుచెపుతూ వచ్చారని కూడా స్పష్టంచేసింది. దీని వల్ల విచారణప్రగతికి ఆటంకం కలుగుతోందని, అంతేకాకుండా ఈడీ సమన్లను గౌరవించడంలేదని భావించాల్సి ఉంటుందని తెలిపింది. ఆరోసారి సమన్లను ఈనెల 12వ తేదీ విడుదలచేసింది. మొట్టమొదటిసారిగా ఆగస్టుమాసంలో ఈ కేసుకు సంబంధించి జారీచేసిన సమన్లను సిఎం పట్టించుకోలేదని ఎందుకంటే తాను ఆగస్టు 15 వేడుకల్లో బిజీగా ఉన్నట్లు తెలిపారు. అదేనెల 24వ తేదీ ఒకసారి, సెప్టెంబరు 9వ తేదీ మరోసారి జారీ అయిన సమన్లకు కూడా హాజరుకాలేదు. తనకు ముందుగా ఏర్పాటయిన కార్యనరకమాలున్నందున రాలేనని స్పష్టంచేసారు. నాలుగోసారి సెప్టెంబరు 23వ తేదీ రావాలని ఈడీ అధికారులు కోరారు. అంతకుముందు ఒకదశలో సిఎం సెరెన్ తాను న్యాయపరంగా వెళతానని కూడా హెచ్చరించారు. తనపై జారీ అయిన సమన్లు ఉపసంహారించుకోకపోతే కోర్టుకెళతానని చెప్పారు. విచారణకోసం తాను అన్ని పత్రాలను ఇడి అధికారులకు అందచేసానన్నారు. మరింత సమాచారం ఏదైనా కోరితే అందిసానతమని అంతేకాని ముందుగా ఏర్పాటు చేసకున్న కార్యక్రమాలు ఎలా రద్దుచేసుకోగలుగుతానని చెప్పారు. ఈడీ అధికారులు కొందరు రాజకీయ నేతల ఒత్తిళ్లకు లోబడి తనకు సమన్లు జారీచేస్తున్నారని ఆరోపించారు.

## సినీనటి జయప్రద అరెస్టుకు ప్రత్యేక టీమ్

### ఎన్నికలకేసులో హాజరుకానందుకు వారంట్లు జారీ



**రాంపూర్(యుపి), డిసెంబరు 30:** బిజెపి నాయకురాలు, సినీనటి జయప్రదపై జారీ అయిన నాన్‌బెయిలబుల్ వారంట్‌కోసం ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్ పోలీసులు ముమ్మర యత్నాలు ప్రారంభించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఆమెపై నమోదయిన రెండు కేసులకు సంబంధించి ఆమెపై బెయిల్‌కు వీలుకాని వారంట్లు జారీ అయ్యాయి. రామ్‌పూర్ ఎస్‌పి రాజేశ్ ద్వివేది మాట్లాడుతూ ఈ నటిని గుర్తించలేకపోతున్నారని ఆమెను పట్టుకునేందుకు ముమ్మరయత్నాలు చేసిన ఫలించడంలేదని చెప్పారు. కోర్టు విచారణకు సైతం ఆమె హాజరుకాకపోవడంతో ఆమెపై నాన్‌బెయిల్‌బుల్ వారంట్లు జారీ అయినట్లు ఎస్పీచెప్పారు. ఇందుకోసం ఒక ఇన్‌స్పెక్టర్ నేతృత్వంలో ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటుచేసామని, జనవరి పదవ తేదీ లోపు జయప్రద కోర్టులో హాజరుకావాల్సి ఉందన్నారు. అయినా కూడా ఈ టీమ్ ఇప్పటికీ ఆమెను పట్టుకోలేకుండా ఉందన్నారు. లెక్కకు మించి ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోకుండా విచారణకు హాజరుకాకపోవడంతో న్యాయమూర్తి ఆమెపై నాన్‌బెయిల్‌బుల్ వారంట్లు జారీచేసారు. 2019 ఎన్నికల్లో ఆమె ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని రెండు క్రిమినల్ కేసులన మోదయ్యాయి. 2019 ఏప్రిల్ 19న కోడ్ అమలులో ఉండా ఆమె నూర్పూర్‌గ్రామంలో రోడ్డు ప్రారంభించారని కేసునమోదుచేసారు. రెండోకేసు పిపిల్య మిశ్రా గ్రామంలో అభ్యంతరకరమైన ప్రసం గాలుచేసారని ఆమెపై కేసునమోదుచేసింది. ఈ రెండుకేసుల్లో విచారణపూర్తి అయి ఛార్జిషీట్లను దాఖలుచేసారు. ఎంపిఎమ్మెల్యే కేసులవిచారణ ప్రత్యేక కోర్టుముందు ఆమె హాజరుకావాల్సి ఉంది.

## ఇజ్రాయెల్ ఎంబసీ సమీపంలో పేలుడు

### గుర్తుతెలియని వ్యక్తులపై కేసు నమోదు

**న్యూఢిల్లీ, డిసెంబర్30:** ఢిల్లీలోని ఇజ్రాయెల్ ఎంబసీ సమీపంలో పేలుడుకు సంబంధించి గుర్తు తెలియని వ్యక్తులపై కేసు నమోదైంది. దేశ రాజధానిలోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం సమీపంలో పేలుడు ఘటనకు సంబంధించిన కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. గుర్తు తెలియని వ్యక్తులపై శనివారం ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం .. ఈ నెల 26న ఢిల్లీలోని ఇజ్రాయెల్ దౌత్యకార్యాలయం సమీపంలోజరిగిన పేలుడు కలకలంరేపింది. నిందితులను పట్టుకునేందుకు పోలీసులు తీవ్రంగా యత్నిస్తున్నారు. సమీప ప్రాంతంలోని సిసిటివి ఫుటేజీని పరిశీలించారు. జామియానగర్ నుంచి ఆటోలో వచ్చిన ఓ వ్యక్తిని ఈ ఘటనకు బాధ్యుడిగా అనుమానిస్తున్నారు. దీంతో పలువురు ఆటో డ్రైవర్లను పోలీసులు ప్రశ్నించారు. ఈ క్రమంలోనే గుర్తు తెలియని వ్యక్తులపై తుగ్లక్ రోడ్ పోలీసులు కేసునమోదు చేశారు. అయితే, ఎంత మందిపై కేసు నమోదుచేశారో స్పష్టం చేయాల్సి ఉంది.

కాగా హమాస్ -ఇజ్రాయెల్ యుద్ధం నేప ధ్యంలో దౌత్యధికారిని బెదిరించడమే లక్ష్యంగా కుట్ర జరిగిందని పోలీసులు గుర్తించారు. పేలుడు రసాయనాలు,నమూనాలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. ఆ నివేదిక కోసం వేచి చూస్తున్నట్టు పోలీసులు వెల్లడించారు.

## దేశంలో కరోనా తాజా కేసులు - 743 మరో ఏడుగురు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 30:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 743 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఏడుగురు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,12,431కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,75,076మంది కోలుకోగా 3,997మంది దేశం లోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,358కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,72,533కి చేరగా, 80,23,487 మంది వరకు కోలుకున్నారు. 1,48,567 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,15,319కి చేరింది. అందులో 68,41,130 మంది కోలుకున్నారు. 72,070మంది మరణించారు.

## యుపి నుంచి ఎండు గంజాయి తీసుకువచ్చి విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

**హైదరాబాద్, డిసెంబరు 30 ప్రభాతవార్త :** నిబంధలనకు విరుద్ధంగా గుట్టు చప్పుడు కాకుండ ఉత్తర్ ప్రదేశ్ నుంచి ఎండు గంజాయిని తీసుకు వచ్చి గగన్ పహాడ్ ప్రాంతంలో విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను శంషాబాద్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి 2 కేజీల 700 గ్రాములు ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. శంషాబాద్ అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరిండెంట్ ఎ.శ్రీనివాస్‌రెడ్డి కథనం ప్రకారం యుపికి చెందిన అజయ్ పటేల్ కాటేదన్, బిహార్‌కు చెందిన అనిల్ కుమార్, హర్యానాకు చెందిన మహ్మద్ ఖలీల్ గగన్ పహాడ్‌లో నివాసంఉంటున్నారు. ముగ్గురు కలిసి సునాయాసంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో యుపి నుంచి ఎండు గంజాయిని కొనుగోలు చేసి ప్యాకెట్లలో విక్రయిస్తున్నారు. కాగా శంషాబాద్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ పోలీసులు శనివారం గగన్ పహాడ్‌లో దాడులు జరిపి ముగ్గురు నింధితుల వద్ద నుంచి 2 కేజిల 700 గ్రాముల ఎండు గంజాయితో పాటు ద్విచక్ర వాహనం, సెల్‌పోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా ఎండు గంజాయిని అమ్ముతున్న అజయ్ పటేల్, అనిల్ కుమార్, మహ్మద్ ఖలీల్‌ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. దాడులలో శంషాబాద్ ప్రొహిబిషన్ ఎకైజ్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బంది మలేష్, గణేష్ పాల్గొన్నారు.

## కెనడా గ్యాంగ్‌స్టర్‌ను ఉగ్రవాదిగా ప్రకటించిన కేంద్రం

**న్యూఢిల్లీ, డిసెంబరు 30:** కెనడాకు చెందిన గ్యాంగ్‌స్టర్ లఖ్‌బీర్‌సింగ్ లాండాను కేంద్ర హోం శాఖ ఉగ్రవాదిగా ప్రకటించింది. 33 ఏళ్ల లఖ్‌బీర్ ఖలిస్తానీ గ్రూప్ బబ్బర్‌ఖల్సా ఇంటర్నేషనల్‌కి చెందిన గ్యాంగ్‌స్టర్ అని వెల్లడించింది. 2021లో మొహాలిలోని పంజాబ్‌పోలీసు ఇంటెలిజెన్స్ హెడ్‌క్వార్టర్‌పై రాకెట్‌దాడి ప్రణాళికలో భాగస్వామి. అదేవిధంగా 2022డిసెంబరులో తరన్‌తరణ్‌లోని సర్హాలి పోలీస్ స్టేషన్‌లోజరిగిన ఆర్పీజీ దాడిఘటనలోను లాండాపాత్ర ఉంది. ఆతడు అనేక ఇతర తీవ్ర వాద కార్యకలాపాల్లోను కీలకపాత్రపోషించాడు. లఖ్‌బీర్ స్వస్థలం పంజాబ్‌కాగా గత కొన్నేళ్లుగా కెనడాలో స్థిరపడ్డాడు. భారత్‌కు వ్యతిరేకంగా జరిగిన కుట్రల్లో ఆతని హస్తం ఉంది. ఈక్రమంలో ఈఏడాది సెప్టెంబరులో లఖ్‌బీర్ సన్నిహితులతో సంబంధం ఉన్న 48 చోట్ల జాతీయ దర్యాప్తు సంస్థఎన్ఐఎపంజాబ్‌పోలీసులు దాడులుచేసారు. సోదాల తర్వాత కొందరిని అరెస్టుచేసారు. అయితే సెప్టెంబరు 21న ఒక వ్యాపారిపై ఇద్దరు దుండగులు దాడిచేయడంతో అధికారులు ఈచర్యలు తీసుకున్నారు.

## అమెరికాలో భారత్ సంతతి సంపన్న కుటుంబం అనుమానాస్పద మృతి!



**వాషింగ్‌టన్, డిసెంబర్30:** అమెరికాలో భారత సంతతికి చెందిన ఓ కుటుంబం ప్రాణాలు కోల్పోయింది. వారి మృతిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మసాచూసెట్స్‌రాష్ట్రంలోని వారి ఇంట్లో మృతదేహాలను గుర్తించారు. మృతులను రాకేశ్ కమల్(57), ఆయన భార్య టీనా(54),కుమార్తె అరియానా(18)గా పోలీసులు గుర్తించారు. రెండు రోజులుగా వారి నుంచి ఎలాంటి స్పందనా లేకపోవడంతో ఒక బంధువు పోలీసులకు సమాచారం ఇవ్వగా.. ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. రాకేశ్ కమల్ మృతదేహం వద్ద తుపాకీ ఉంది. దీంతో ఈ ఘటన గృహహింస వల్ల జరిగిందా? లేక ఆర్థిక సమస్యల కారణంగా ఆత్మహత్యనా? అని పోలీసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. బయటి వ్యక్తి ప్రమేయం ఉందా? అనే కోణంలోనూ పరిశోధిస్తున్నారు. రాకేశ్ కమల్ దంపతులు 2016లో ఎడ్యునోవా పేరిట విద్యారంగానికి చెందిన ఓ సంస్థను ప్రారంభించారు. అయితే 2021లో దాని కార్యకలాపాలు నిలిచిపోయాయి. ఎడ్యునోవా వెబ్ ప్రకారం రాకేశ్ బోస్టన్ విశ్వవిద్యాలయం, ఎంఐటీ సోలన్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్, స్టోన్ ఫోర్డ్ విశ్వవిద్యాలయాల నుంచి పట్టాలు పొందారు. ఆయనకు విద్యారంగంలో విశేష అనుభవం ఉంది. టీనా, హార్వర్డ్ యూనివర్సిటీ పూర్వవిద్యార్థి. ఆమెకు రెడ్‌క్రాస్ చారిటీ బోర్డులో పని చేసిన అనుభవం ఉంది. వారు నివసించే 11 పడకల గదుల విలాసవంతమైన భవనం విలువ 5 మిలియన్ డాలర్లుగా ఉంటుందని మీడియా కథనాలు పేర్కొన్నాయి. 19 వేల చదరపు అడుగుల వైశాల్యంలో ఉన్న ఆ భవంతిని 2019 లో కొనుగోలు చేసినట్లు వెల్లడించాయి. ప్రస్తుతం ఆ ఇంట్లో వారు మాత్రమే నివసిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వారి నివాసాన్ని తక్కువ ధరకే అమ్మివేసినట్లు తెలుస్తోంది. వీరు గతంలో దివాలా పిటిషన్ దాఖలు చేసినట్లు సమాచారం.

## పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ నామినేషన్ తిరస్కృతి

**కరాచి, డిసెంబరు 30:** పాకిస్థాన్‌సార్వత్రిక ఎన్నికల్లో మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ నామినేషన్‌ను ఎన్నికల సంఘం తిరస్కరించింది. 71 ఏళ్ల క్రికెటర్ రాజకీయవేత్త రాజకీయంగాను, న్యాయపరమైన పోరాటాలను ఎదుర్కొంటున్నారు. 2022 ఏప్రిల్‌లో ప్రధానిగా పదవీచ్యుతి పొందారు. మూడేళ్ల జైలుశిక్ష పడినప్పటినుంచి ఆయన బాహ్యప్రపంచానికి కనిపించకుండా ఉన్నారు. 2024 ఎన్నికల్లో పోటీచేసేందుకు దాఖలయిన నామినేషన్‌ను తాజాగా తిరస్కరించారు. రెండు నియోజకవర్గాలనుంచి పోటీచేసేందుకు ఇమ్రాన్ నామినేషన్లు దాఖలుచేసారు. ప్రభుత్వ హోదాలో ఉన్నపుడు వచ్చిన బహుమతులను తక్కువధరలకు కొనుగోలుచేసి అధిక ధరలకు ప్రైవేటు మార్కెట్‌లో అమ్మారన్న ఆరోపణలపై ఆయనకు తోషాఖానా కేసులో జైలుశిక్షపడింది. వచ్చే ఫిబ్రవరి 8వ తేదీ జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పోటీకి ఆయనపై అనర్హత వేటుపడింది. అవినీతికేసుల్లో ఆయనకు శిక్షపడటమే ఇందుకు కారణం. అయినా కూడా ఇమ్రాన్ నామినేషన్‌పత్రాలను దాఖలుచేసారు. పాకిస్థాన్ ఎన్నికల సంఘం తిరస్కరణకు కారణం చెపుతూ ఆయన లాహోర్‌లో రిజిస్టరు అయిన ఓటరు కాదని పేర్కొంది.

అంతేకాకుండా న్యాయ స్థానం ఆయన్ను దోషిగా ప్రకటించిందని, అనర్హత వేటు ఉందని చెపుతూ నామినేషన్లను తిరస్కరించింది. మైయిన్‌వాలినుంచి కూడా పోటీకి అర్హతలే దని తిరస్కరించింది. పాకిస్థాన్ ఆర్మీ ప్రభావం ఆయనపై ఎక్కువ ఉందని ఆయన్ను తిరిగిఎన్నికల్లో పోటీచేయకుండా ఆర్మీయే పనిచేస్తోందని ఇమ్రాన్ పార్టీనేతలు ఇప్పటికీ పేర్కొంటుంటారు. పాకిస్థాన్ సుప్రీంకోర్టు ఇమ్రాన్‌కు బెయిల్ మంజూరుచేసింది. అయితే అధికార రహస్యాల లీక్ కేసుకు సంబంధించి ఆయనకు బెయిల్ మంజూరు చేసింది.

# కాళేశ్వరంపై విచారణకు ఎందుకు ఆదేశించడం లేదు?: డా.లక్ష్మణ్



**హైదరాబాద్, డిసెంబరు 30 ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి ఎందుకు విచారణకు ఆదేశించడంలేదని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ ప్రశ్నించారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు బిఆర్ఎస్ హయాంలో స్కామేశ్వరంగా మారిపోయిందన్నారు. నిర్మాణంలో అనేక తప్పిదాలు, పొరపాట్లు జరిగాయన్నారు. ప్లానింగ్, డిజైన్‌కు విరుద్ధంగా నిర్మాణం జరిగిందన్నారు. కాళేశ్వరం ఉదతంలో గత రాష్ట్ర ప్రభుత్వాన్ని పూర్తిస్థాయి సమాచారాన్ని అందించమని అడిగితే అందించలేదన్నారు. కాళేశ్వరం వైఫల్యానికి గత ప్రభుత్వ నిర్లక్ష్య విధానాలే అన్నారు. రాష్ట్ర సంపద దోపిడికి గురయిందన్నారు. 23 అంశాల్లో జవాబు చెప్పమని డ్యామ్ సేఫ్టీ అథారిటీ అడిగితే కేవలం 11 అంశాలకు మాత్రమే జవాబులు చెప్పి తప్పించుకున్నారన్నారు. కాళేశ్వరం ఉదంతాన్ని కాంగ్రెస్ పార్టీ చిన్నదిగా చూపించడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి ఎందుకు విచారణ ఆదేశించడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెల రోజులు అవుతున్నా, మేడిగడ్డ ఘటనలో ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. గతంలో కాళేశ్వరంపై సిబిఐ విచారణ కోరిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఎందుకు సిబిఐ విచారణపై నోరుమెదపడం లేదన్నారు. కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరుపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. గుంపుగా మంత్రులు వెళ్లి, గుప్పడు మట్టిని తీసుకుని వచ్చినట్లు మంత్రుల వ్యవహారం ఉందన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కలిసి ప్రజల కళ్లలో మట్టికొట్టేందుకు చూస్తున్నా యన్నారు. బిఆర్ఎస్ దారిలోనే కాంగ్రెస్ వెళ్లుందన్నారు. ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐ విచారణకు ఆదేశించాలని, లేకపోతే కాంగ్రెస్‌ను కూడా ప్రజలు దోషిగా నిలబెడతారన్నారు.

## కీసర భూములపై విచారణ చేయించాలి

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి సీనియర్ నేత విహెచ్ వినతిపత్రం

**హైదరాబాద్, డిసెంబరు 30 ప్రభాతవార్త:** గత ప్రభుత్వం ధరణిపేరుతో ఇందిరాగాంధీ ఇచ్చిన భూములను తీసుకున్నారని ఈ భూములపై విచారణ చేయించాలంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు వినతిపత్రం అందించారు. అనంతరం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. కీసరలో 94 ఎకరాల భూమిని 10 మంది రైతులకు ఇందిరాగాంధీ సమయంలో భూములను ఇచ్చిందన్నారు. ఈ భూములను గతంలో ఉన్నన ప్రభుత్వం తీసుకుందన్నారు. ఈ విషయంలో జాయింట్ కలెక్టర్‌ను ప్రశ్నించినట్లు తెలిపారు. ఒక్కోక్క విల్లాను రెండున్నర కోట్లకు అమ్ముతున్నారని, కానీ ఆ భూముల వాళ్లు అడుక్కుతింటున్నారన్నారు. ధరణి అంటే ధనవంతులకు ఉపయోగపడేది అన్నారు. కోర్టు కేసులో ఉన్నప్పుడు హుడా లే అవుట్‌కు ఎలా అనుమతి ఇస్తుందని ప్రశ్నించారు. ఇప్పుడు ఆ భూమి విలువ రూ.500కోట్లు అన్నారు. ఈ విషయంపై న్యాయ విచారణ చేయించాలని మంత్రికి వినతి పత్రం అందించినట్లు తెలిపారు. ధరణి ద్వారా వాళ్ల భూములు లాక్కున్నారన్నారు. ఈ విషయంపై రెవెన్యూ సెక్రటరీ పిలిపించి మంత్రి ప్రశ్నించారని, ఇందుకు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఇందిరాగాంధీ ఇచ్చిన భూములు తిరిగి వాళ్లకు వచ్చినప్పుడే నిజమైన బడుగు బలహీన వర్గాల పార్టీ అవుతుందన్నారు. ఇందిరాగాంధీ ఇచ్చిన భూములు తిరిగి పేదలకు వచ్చేలా చేస్తామని ఖమ్మంం సభలో రాహుల్‌గాంధీ హామి ఇచ్చారన్నారు.

## ప్రజలను మభ్యపెట్టేందుకు దరఖాస్తులు తీసుకోవడంలేదు

### ఆరు గ్యారెంటీలు అమలు చేసి తీరుతాం

### బిఆర్ఎస్ నాయకులు నోరు జారి మాట్లాడొద్దు

### టిపిసిసి ఎస్టీసెల్ చైర్మన్ బెల్లయ్యనాయక్

**హైదరాబాద్, డిసెంబరు 30 ప్రభాతవార్త:** ప్రజలను మభ్యపెట్టేందుకు దరఖాస్తులను తీసుకోవడం లేదని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ స్కీంలను ఖచ్చితంగా అమలు చేసి తీరుతామని టిపిసిసి ఎస్టీసెల్ చైర్మన్ బెల్లయ్యనాయక్ పేర్కొన్నారు. ఈవిషయంలో కడియం శ్రీహరికి అనుమానం అవసరం లేదన్నారు. శనివారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కొత్త ప్రభుత్వంలో ప్రజలు ఆరు గ్యారెంటీ స్కీంల కోసం ప్రజలు దరఖాస్తు చేసుకుంటున్నారని, అయితే డిప్యూటీ సిఎంగా పనిచేసిన కడియం శ్రీహరిలాంటి వారు నోరు జారి మాట్లాడుతున్నారని, ఇలా మాట్లాడటం పద్ధతి కాదన్నారు. చెట్లకు, పుట్టకు రైతుబంధు ఇవ్వదలుచుకోలేదని, ముందు అది తేలాలన్నారు. 10 సంవత్సరాలుగా ఒక్క తెల్ల రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. భర్త చనిపోయి పెన్షన్ కోసం మహిళలు ఎదురు చూస్తున్నారని, ఒక్క పెన్షన్ అయినా ఇచ్చారా అంటూ ప్రశ్నించారు. 20 రోజులకే మాటలు జరుగుతున్నాయని ఎందుకు భయం అంటూ ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్ష కోట్లు నీళ్లలో పోశారన్నారు. 200 సంవత్సరాలు ఉండాల్సిన డ్యాంలు ఐదు సంవత్సరాలకే ఎందుకు కుంగుతున్నాయని ప్రశ్నించారు. సమీక్షలు చేస్తే డైవర్ట్ ఎలా అవుతుందని ప్రశ్నించారు. బిఆర్ఎస్ వాళ్లు పిచ్చి మాటలు బంద్ చేయాలన్నారు. మీకు దమ్ముంటే మీ నియోజకవర్గంలో ఉన్న వారికి ఎమ్మెల్యేగా దగ్గరుండి దరఖాస్తులు చేయించాలన్నారు. మీకు ఇచ్చిన ప్రతి హామిని అమలు చేస్తామంటూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రతిపౌరుడు దరఖాస్తు చేసుకోవాలని, బిఆర్ఎస్ మాటలు విని దరఖాస్తు చేయకపోతే నష్టపోతారన్నారు. ఇరిగేషన్‌లో జరి గిన అవినీతి లక్షకోట్లపైనే జరిగిందన్నారు. చెరువుల పూడికతీతకి రూ.25వేల కోట్లలో రూ.10 వేల కోట్లు కూడా ఖర్చుచేయలేదన్నారు. కాళేశ్వరం రీడిజైన్ చేయడం తప్పా అంటూ ప్రశ్నించారు. ఫేజ్ 3లో టెండర్ వేయకుండా 3వ టిఎంసికిఎలా కాంట్రాక్టర్‌కి కేటాయిస్తారని ప్రశ్నించారు. కెసిఆర్ ప్రభుత్వం కాళేశ్వరం రీడిజైన్ పేరుతో డైవర్ట్ చేసి కోట్లు వెనకేసుకున్నారని, ప్రభుత్వం విచారణ జరిపించాలని, తప్పు చేసిన వారు జైలుకు వెళ్లాల్సిందే అన్నారు.

## లోకసభ స్థానాలకు ఇంచార్జ్, కో-ఇంచార్జ్‌ల నియామకం

### యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా హెడ్ మను జైన్ ఖరారు

**హైదరాబాద్, డిసెంబరు 30 ప్రభాతవార్త:** లోకసభ ఇంచార్జ్, లోకసభ కో ఇంచార్జ్‌లను సోషల్ మీడియా తెలంగాణ ప్రదేశ్ యూత్‌కాంగ్రెస్ నేషనల్ హెడ్ మనుజైన్ నియమించారు. నిజామాబాద్-నారాల నిహార్, మహబూబ్‌నగర్-లక్ష్మికాంత్‌రెడ్డి, భువనగిరి రామకృష్ణయాదవ్, ఖమ్మం -బెల్లం కొండశరత్‌గౌడ్, మల్కాజిగిరి-సోని, చేవెళ్ల దుర్గం శ్రీహరిగౌడ్, నాగర్‌కర్నూల్-జయంత్, నల్గొండ-సుల్తాన్, ఆదిలాబాద్ రాజ్‌కుమార్, పెద్దపల్లి అరుణ్ వాల్మీకి, కరీంనగర్-కురుమయ్య, జహీరాబాద్ శివకుమార్, మెదక్-సంతోష్, సికింద్రాబాద్-రెహమాన్‌అన్సారీ, హైదరాబాద్ - అజీబ్ రహమాన్, వరంగల్- నూరుద్దీన్, మహబుబాబాద్ నవీన్, కో ఇంచార్జ్‌లుగా నిజా మాబాద్-లక్ష్మారెడ్డి, మహబూబ్‌నగర్- హుస్సేన్, ఫరీదుద్దీన్, భువనగిరి నితిన్, ఖమ్మం నూరుద్దీన్, మల్కాజిగిరి గణేష్‌నాయక్, నాగర్‌కర్నూల్ జయకర్‌రెడ్డి, నల్గొండ రమావత్ సేవాలు నియమించారు.

## గ్యారంటీల దరఖాస్తు ఫారాలను కొనుగోలు చేయొద్దు

### కొత్త రేషన్ కార్డుకు తెల్ల కాగితంపై దరఖాస్తు చేసుకోవచ్చు

### దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, డిసెంబరు 30 ప్రభాతవార్త:** ప్రజాపాలనకు సంబంధించిన దరఖాస్తులను ఎవరూ కూడా కొనుగోలు చేయవద్దని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ ప్రజలకు తెలిపారు. శనివారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా జిహెచ్ఎంసి పరిధిలోని అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను కమిషనర్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డుల కోసం ప్రభుత్వం ఎలాంటి దరఖాస్తు ఫారంలు విడుదల చేయలేదని స్పష్టం చేశారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోని చిక్కడపల్లి వార్డు కార్యాయం, రామ్‌నగర్‌లోని ఎస్ఆర్టీ క్వార్టర్స్ సామాజిక భవనంలో ప్రజాపాలన కేంద్రాలను ఆయన సందర్శించారు. సామాజిక మాధ్యమాల్లో కనిపిస్తున్న ఫారం నిజం కాదని, కొత్త రేషన్ కార్డుకు ఎవరైనా దరఖాస్తు చేయాలనుకుంటే తెల్ల కాగితంపై కుటుంబ సభ్యుల వివరాలు రాసి తమ సిబ్బందికి ఇవ్వాలన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో నగర వాసులు అభయహస్తం పథకానికి దరఖాస్తు చేసుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు జిహెచ్ఎంసి పరిధిలో 150వార్డులు, కంటోన్మెంట్‌తో కలిసి నగరంలో మొత్తం 650 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. వార్డుల వారీగా నిర్దేశించిన నాలుగు దరఖాస్తుల స్వీకరణ కౌంటర్లలో ప్రజల కోసం షామియానా, కుర్చీలు ఏర్పాటు చేశామన్నారు. మెట్రోవాటర్ బోర్డు ద్వారా తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. మహిళలు, వృద్ధులు, వికలాంగుల కోసం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు. దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా విల్‌చైర్‌లను ఏర్పాటు చేశామన్నారు. ఒక్క కేంద్రంలో నాలుగు కౌంటర్లను ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీరిస్తున్నామన్నారు. శుక్రవారం వరకు అభయహస్తం పథకం కింద 5,69,753 దరఖాస్తులు అందగా ఇతర దరఖాస్తులు 71,326 వచ్చాయన్నారు. అందరికి దరఖాస్తు ఫామ్స్‌లు అందేలా 40లక్షల దరఖాస్తులను ప్రింట్ చేశామన్నారు. తెలుగు, ఉర్దూ, ఇంగ్లీషు భాషల్లో హైదరాబాద్‌లో దరఖాస్తులు అందుబాటులో ఉంచామన్నారు. ప్రతి కౌంటర్ వద్ద ఈ ఫారాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఎవరు దరఖాస్తు ఫారాలను కొనుగోలు చేయవద్దని, దరఖాస్తులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డిసెంబరు 31, జనవరి 1వ తేది సెలవు కారణంగా రెండు రోజుల పాటు దరఖాస్తులు స్వీకరించబడవన్నారు. తిరిగి జనవరి 2 నుంచి 6వ తేదీ వరకు నిర్దేశించిన కౌంటర్‌లలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు.

# ప్రయాణికులకు మెరుగైన సేవలే లక్ష్యం

### త్వరలో 1000 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి తెస్తాం: మంత్రి పొన్నం ప్రభాకర్

### రాజధాని ఎసి, స్లీపర్ బస్సులను ప్రారంభించిన మంత్రి



శనివారం ఎన్టీఆర్‌మార్గ్ వద్ద రాజధాని ఎసి స్లీపర్ బస్సులను ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్. చిత్రంలో ఆర్టీసి ఎండి సజ్జనార్ తదితరులు

**హైదరాబాద్, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశలో త్వరలో 1000 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించనున్నట్టు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. శనివారం ఎన్టీఆర్ మార్గ్‌లో ఉన్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నూతనంగా అత్యాధునిక హంగులతో అందుబాటులోకి తీసుకువచ్చిన 50 ఎక్స్‌ప్రెస్, స్లీపర్ కమ్ సీటర్, రాజధాకి ఎసి బస్సులను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కమిషనర్ గద్వాల విజయలక్ష్మి, రవాణాశాఖ కమిషనర్ జ్యోతిబుద్ధ ప్రకాష్, ఆర్టీసి ఎండి విసి సజ్జనార్ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. బస్సులను ప్రారంభించిన అనంతరం మంత్రితో పాటు అధికారులు కొత్త బస్సుల్లో కొంత దూరం ప్రయాణించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, సిఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొదలుబెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు పథకానికి మహిళల నుంచి అనూహ్య స్పందన వస్తోందని, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన 20 రోజుల్లోనే 6 కోట్ల మంది మహిళలు బస్సుల్లో ప్రయాణం చేశారని చెప్పారు. ఉద్యోగుల సంక్షేమం, ఆర్టీసి పరిరక్షణకు పెద్దపీట వేస్తామని, ఉద్యోగులకు సంబంధించిన బకాయిలను వీలైనంత త్వరగా విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటామని పొన్నం వెల్లడించారు. బస్సుల్లో మహిళలకు భద్రత, మౌలిక సదుపాయాల కల్పనలో పెద్దపీట వేస్తామన్నారు.

ఆర్టీసీ అనేది ప్రజల సంస్థ అనీ కాపాడేందుకు ప్రభుత్వానికి సహకారం అందించాలని మంత్రి పిలుపునిచ్చారు. ఎండి సజ్జనార్ మాట్లాడుతూ ఈ నెల 9న ఉచిత బస్సు సేవలను ప్రారంభించిన తర్వాత గతంలో ఓఆర్ 69శాతం ఉండగా, ప్రస్తుతం 88 శాతానికి చేరుకున్నదని, కొన్ని డిపోలలో 100 శాతంకూడా వస్తోందన్నారు. ప్రభుత్వం ఆదేశాల తో కేవలం 48గంటల్లోనే ఉచిత బస్సు పథకాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు.

నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఆర్టీసిఅందరి జీవితాల్లో మిళితమైందని, బస్సు ఎక్కని వారు ఉండరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ కార్పోరేటర్ విజయారెడ్డి, ఆర్టీసి సిఓఓ డాక్టర్ రవిందర్, ఈడీలు మునిశేఖర్, వెంకటేశ్వర్లు, కృష్ణకాంత్, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గడీల నుండి గ్రామాలకు



### ఓరుగల్లులో ప్రజాపాలనకు విశేష స్పందన

### గ్రామాల్లో జనజాతర

### వేల సంఖ్యల్లో వినతులు

### గ్రామసభల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు బిజీ, బిజీ

### ప్రజాపాలనకు రెండు రోజులు బ్రేక్

### జనవరి 2 నుండి 6 వరకు

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలను అమలుపర్చడంలో సీఎం రేవంత్ టీమ్ దూకుడు పెంచింది. ఎన్నికల మ్యానిఫేస్టో సందర్భంగా సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామిని గడప గడపకు తీసుకెళ్ళడానికి డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్నాయి. ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో ఇంచార్జి మంత్రుల ఆధ్వర్యంలో 12 నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే గ్రామ సభలలో పాల్గొంటూ సుడిగాలి పర్యటన చేస్తున్నారు. కాగా గత 14 సంవత్సరాలుగా గూడు లేని నిరుపేదలు ఎప్పుడెప్పుడా ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు ప్రజల వద్దకే అధికారులు, ప్రజాప్రతినిధులు వచ్చి వినతులు స్వీకరిస్తున్న నేపథ్యంలో గ్రామంలో జనజాతర తలపిస్తుంది. ప్రజల నుండి వేల సంఖ్యల్లో వినతులు రావడం నూతనంగా ఎన్నికైనా ఎమ్మెల్యేలు, అధికారులు, గ్రామ సభల ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరిస్తున్నారు. కాగా ఒక హన్మకొండ జిల్లా వ్యాప్తంగా గత నాలుగు రోజులుగా 91622 దరఖాస్తులను స్వీకరించినట్లు అధికారులు శనివారం వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలనకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుంది. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు అవుతాయా లేదా అనే ప్రజల సందేహాలను నివృతి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుంది. ఇప్పటికే ఆరు గ్యారంటీలు రెండు గ్యారంటీలను అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. మిగతా గ్యారంటీలను ఒక్కొక్కటిగా వంద రోజుల్లో అమలు చేస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. పారదర్శక ప్రజాపాలన అందిస్తామని నూతనంగా ఎన్నికైన మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజలకు భరోసానిస్తుండటం గ్రామాల్లో నివేశన స్థలాలు లేక ఇండ్లు లేక ఎదురుచూస్తున్నటువంటి పేదలకు కొంత ఉపశమనం ఈ ప్రభుత్వం కల్పిస్తుందని గ్రామాల్లో ప్రజలు చర్చించుకోవడం విశేషం. ఆరు గ్యారంటీల్లో భాగంగా గత కొన్ని సంవత్సరాలుగా ఉమ్మడి కుటుంబంలో నుండి వేరుకాపురంగా జీవనం కొనసాగిస్తున్న నిరుపేదలకు కొత్తవారికి రేషన్ కార్డులు వస్తాయని, వంద యూనిట్ల నుండి 200 యూనిట్ల వరకు గృహ అవసరాలకు ఉచిత విద్యుత్ సదుపాయం కలుగుతుందని, 2వేల నుండి 4 వేల వరకు పెన్షన్ వస్తుందని, వికలాంగులకు 6వేలు రైతు బరోసా క్రింద ఎకరాకు 15వేల చొప్పున అందుతుందని, మహిళలకు దీపం పథకం కింద 500లకే గ్యాస్ సిలెండర్ వస్తుందని, మహిళకు చేయూతలతో భాగంగా 50 ఏండ్ల లోపు మహిళలకు 2500 వస్తాయని పేద ప్రజలు, లబ్ధిదారులు సంతోషాన్ని వెలిబుచ్చుతున్నారు. ఉద్యోగాలు లేక పట్టణాలకు వలస వెళ్లిన నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఏడాది లోపే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఇటీవలనే సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో నిరుద్యోగులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కౌలు రైతులకు సైతం, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12వేల రూపాయలు తప్పక అమలు చేస్తామని, అదేవిధంగా రెండు లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ చేస్తామని గ్రామ సభల్లో పాల్గొంటున్న అధికార పార్టీ ఎమ్మెల్యేలు భరోసానిస్తుండటంతో ప్రజలు సంతోషాన్ని వెలిబుచ్చుతున్నారు. కాగా నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేడు, రేపు రెండు రోజులు ప్రజాపాలనకు సెలవు ప్రకటించడంతో తిరిగి జనవరి 22 నుండి 6 వరకు మళ్లి ప్రజాపాలనతో దరఖాస్తులు స్వీకరిస్తామని మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు ప్రకటించారు.

# దేశంలో అప్పులు లేని రాష్ట్రాలు,విద్యుత్ సంస్థలు లేవు

### పాలన చేతగాకనే మంత్రులు అప్పుల గురించి మాట్లాడుతున్నారు

### బిఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్30:** దేశంలో అప్పులు లేని రాష్ట్రాలు,విద్యుత్ సంస్థలు లేవని, దేశానికి కూడా అప్పు ఉందని మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. అన్ని రాష్ట్రాల్లోని విద్యుత్ సంస్థలు అప్పులు,నష్టాల్లోనే ఉన్నాయని పేర్కొన్నారు. బిఆర్ఎస్ శాసనసభ పక్ష కార్యాలయంలో శనివారం సాయంత్రం మీడియాతో ఆయన మాట్లాడారు. మొన్నటి దాకా కాంగ్రెస్ ఏలిన రాజస్తాన్‌లో కూడా విద్యుత్ సంస్థలు రూ.89వేల కోట్ల అప్పుల్లో ఉన్నాయన్నారు. ప్రభుత్వాన్ని నడపలేక మంత్రులు అబద్ధాలాడుతున్నారని విమర్శించారు. ప్రతి పక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ మా అప్పుల గురించి చెప్పిందని, ప్రభుత్వంలోకి వచ్చాక కూడా అదే చెబుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలన చేతగాక పిచ్చి మాటలు చెబుతున్నారని, మేనేజ్‌మెంట్ చేతగాక అప్పుల గురించి మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అవకాశం ఇచ్చి 25 రోజుల పైనే అవుతుందని, పథకాలు ఎప్పుడు వస్తాయని ప్రజలు ఎదురు చూస్తుంటే అప్పులు అప్పులు అని పాడిందే పాడుతున్నారన్నారు. అసెంబ్లీలో శ్వేతపత్రాలు పెట్టారు, మేము సమాధానం కూడా చెప్పాం, ఈ రోజు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క జిల్లా పర్యటనలో అవే అప్పుల గురించి చెబుతున్నారని, కరెంట్ రంగంలో మేము సాధించిన ప్రగతి ఇప్పటికే వివరించామన్నారు. 2014లో విద్యుత్ రంగంలో మీరు మిగిల్చిన అప్పు రూ.22వేల కోట్లు అని, అయినా 3 గంటల కరెంట్ ఇవ్వలేక పోయారన్నారు. అదే అప్పుడు ఇప్పుడు నాలుగురెట్లు అయిందని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో చేసిన అప్పులే పెరిగిపోయాయని జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. దేశంలో 24 గంటల కరెంట్ ఇచ్చిన ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వమేనని, 24 గంటల కరెంట్‌ను ప్రజలకు ఇవ్వకుండా తప్పించుకునేందుకు యత్నిస్తున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేసినప్పటికీ రైతులకు 24 గంటల కరెంట్ నిరంతర విద్యుత్ అందించినున్నట్లు చెప్పారు. భద్రాద్రి పవర్ ప్రాజెక్టు సబ్ క్రిటికల్ టెక్నాలజీ గురించి భట్టి విక్రమార్క పదే పదే మాట్లాడుతున్నారని, సబ్ క్రిటికల్ టెక్నాలజీ ఆధారంగా ఇప్పటికీ కూడా 30కి పైగా విద్యుత్ కేంద్రాలు నడుస్తున్నాయన్నారు. చట్టంలోనే తర్వాత సబ్ క్రిటికల్ టెక్నాలజీని మార్చుకోవచ్చుని ఉందని, మేము ఫాలో అయ్యాం, గతంలో ఇదే విషయాన్ని అసెంబ్లీలో చెప్పామన్నారు. భట్టి విక్రమార్క లేని సమస్యను పెద్దదిగా చూపే ప్రయత్నం చేస్తున్నారని, కాంగ్రెస్ నాయకులు పాలన చేతగా కపోతే ఈ విషయం చెప్పాలని తప్పుపట్టారు. ప్రజాపాలన దరఖాస్తులో అకౌంట్ నెంబర్ ఇవ్వాలని ఎందుకు అడగలేదని ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ వచ్చింది కరెంట్ పోయిందని ప్రజలు మాట్లాడుకుంటున్నారన్నారు.

# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్లు



**హైదరాబాద్, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** కొత్త సంవత్సరం వేడుకల్లో గంజాయి వ్యసనసరులకు అమ్మి సొమ్ము చేసుకునేందుకు ఒడిషాలోని రాయగడ జిల్లా నుంచి గంజాయిని హైదరాబాద్‌కు తరలించిన ముగ్గురు అంతరాష్ట్ర స్మగ్లర్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి ఏడున్నర కిలోల గంజాయిని జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి శ్రీబాల శనివారం మీడియాకు వెల్లడించారు. ఆసిఫాబాద్‌కు చెందిన దేవర వంశీ (22) సెల్‌ఫోన్ల వ్యాపారి. అయితే ఇతను వారాసిగూడలో వుంటూ గంజాయి వ్యసనపరుడుగా మారాడు. ఇదే సమయంలో నగరం లోని అనేక ప్రాంతాలలో ఇతనికి గంజాయి వ్యసనసరులతో దోస్తానా వుంది. ఈ క్రమంలో ఒడిషాలోని రాయగడలో గంజాయికొని హైదరాబాద్‌కు తరలించే క్రమంలో అక్కడి పోలీసులకు చిక్కి జైలుపాలయ్యాడు. అక్కడి జైల్లో వున్న సమయంలో రాయగడకు చెందిన మానస్ రాజన్ (26), చందన్ కుమార్ (25) అనే స్మగ్లర్లతో పరిచయం ఏర్పడింది. వీరు తాముండే ప్రాంతంలో తక్కువ ధరకు గంజాయి కొని దానిని ఇతర ప్రాంతాలకు తరలించి అధిక ధరకు అమ్మేవారు. ఈ క్రమంలో వంశీ సూచనల మేరకు వీరిద్దరు ఏడున్నర కిలోల గంజాయికి కిలో ఐదు వేల రూపాయలకు రాయగడలో తమకు తెలిసిన స్మగ్లర్ వద్ద నుంచి ఖరీదు చేసి దానిని హైదరాబాద్‌కు తరలించి వంశీకి ఇచ్చారు. ఆది వారం నాడు జరిగే కొత్త ఏడాది వేడుకల్లో దీనిని అధిక ధరకు వ్యసనపరులకు అమ్మేందుకు యత్నిస్తుండగా దీనిపై సమాచారం అందుకున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్ నేతృత్వంలోని పోలీసు బృందంతో పాటు వారాసిగూడ పోలీసులు ఆదివారం ఉదయం వారాసిగూడలోని వంశీ ఇంటిపై దాడి చేయగా ముగ్గురు స్మగ్లర్లు దొరికిపోయారు. వీరి వద్ద నుంచి ఏడున్నర కిలోల గంజాయిని జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం వారాసిగూడ పోలీసులకు అప్పగించారు.

### ట్రాఫిక్ పెండింగ్ చలాన్ల అప్‌డేట్

## 33.81చలాన్ల క్లియర్, రూ.29.45 కోట్ల వసూలు

**హైదరాబాద్, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెండింగ్‌లో వున్న ట్రాఫిక్ చలాన్ల సమస్యను పరిష్కరించేందుకు సర్కారు ప్రకటించిన రాయితీకి ప్రజల నుంచి భారీ స్పందన వస్తోంది. శనివారం నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 33.81 లక్షల పెండింగ్ చలాన్లు క్లియర్ కాగా ఈ సందర్భంగా సర్కారు ఖజానాకు 29కోట్ల 45 లక్షల రూపాయల ఆదాయం వచ్చింది. ఇందులో హైదరాబాద్ కమిషనరేట్‌లో అత్యధికంగా 11.17 లక్షల చలాన్లకుగానూ ఏడు కోట్ల 70 లక్షల రూపాయలు, రాచకొండ పరిధిలో మూడు లక్షల 50 వేల చలాన్లకుగానూ రెండు కోట్ల 86 లక్షల రూపాయలు, సైబరాబాద్ పరిధిలో ఆరు లక్షల 23 వేల చలాన్లకుగానూ ఆరు కోట్ల 31 లక్షల రూపాయలు వసూలయ్యాయి. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో కూడా భారీగా పెండింగ్ చలాన్లు క్లియర్ అయ్యాయి.

## రవాణా శాఖలో ముగ్గురు జెటిసిల బదలీ

**హైదరాబాద్, డిసెంబర్ 30 , ప్రభాతవార్త :** రాష్ట్ర రవాణాశాఖలో ముగ్గురు జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్స్( జేటీసీ)లను బదలీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు రవాణాశాఖ ముఖ్యకార్యదర్శి కెఎస్ శ్రీనివాస రాజు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ జేటిసీగా ఉన్న పాండురంగా నాయక్‌ను హైదరాబాద్ జేటిసి అడ్మిన్‌గా, జేటిసి అడ్మిన్‌గా ఉన్న జి.మమతాప్రసాద్‌ను హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్ పోర్టు విజిలెన్స్ (ఐటి అండ్ వింగ్ )కు బదలీ చేశారు. హైదరాబాద్ జేటిసి (ఐటి ఆండ్ వింగ్)గా ఉన్న సి రమేష్‌ను హైదరాబాద్ జేటిసి అండ్ ఆర్టీఎగా బదలీ చేశారు.

## గిగ్ ,ప్లాట్‌ఫాం కార్మికులకు సామాజిక భద్రత బీమా

### ఆటో డ్రైవర్లు, హోంగార్డులు, జర్నలిస్టులకు కొనసాగింపు

**హైదరాబాద్,డిసెంబర్30,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఆటోడ్రైవర్లు, హోంగార్డులు, జర్నలిస్టులకు కల్పిస్తున్న సామాజిక భద్రత పథకాన్ని కొత్తగా గిగ్ , ప్లాట్‌ఫాం కార్మికులకు కూడా విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకంలో భాగంగా రూ. 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం వర్తిస్తుంది. ప్రమాదబీమా మొత్తం ప్రభుత్వమే చెల్లిస్తుంది. లబ్ధిదారుడు ప్రమాదవశాత్తు మంణిస్తే రూ. 5 లక్షల బీమాను ప్రభుత్వం చెల్లిస్తుంది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం శనివారం జారీ చేసింది.

## సీనియర్ అడ్వకేట్లుగా అర్హులు దరఖాస్తు చేసుకోండి

### జనవరి 31 ఆఖరు తేదీ: హైకోర్టు రిజిస్ట్రార్

**హైదరాబాద్, డిసెంబర్ 30,ప్రభాతవార్త:** సీనియర్ న్యాయవాదులుగా గుర్తింపుకు సంబంధించి అర్హులైన సీనియర్ న్యాయవాదులు దరఖాస్తు చేసుకోవాలని హైకోర్టు సూచించింది. ఈ మేరకు శుక్రవారం హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఉత్తర్వులు జారీ చేశారు. మార్గదర్శకాలను కూడా ఇచ్చారు. దరఖాస్తులను జనవరి 31 సాయంత్రం 5 గంటలలోగా రిజిస్ట్రార్ జనరల్‌కు సమర్పించాలని సూచించారు. సీనియర్ న్యాయవాదుల ఎంపికకు సంబంధించి ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో నలుగురు సభ్యులతో ఉన్న కమీటి ఆఫ్ డిసిగ్నేషన్ ఆఫ్ సీనియర్ అడ్వకేట్ కమిటి ఎంపిక చేస్తుంది. ఈ కమిటిలో సిజేతో పాటు ఇద్దరు సీనియర్ మోస్ట్ జడ్జీలు, అడ్వకేట్ జనరల్‌తో ఉంటారు. ఈ కమిటి మరొక సభ్యుడిని ఎంపిక చేస్తుంది. మొత్తం 5 మందితో కూడిన కమిటీ సినియర్‌అడ్వకేట్ల దరఖాస్తులకు పరిశీలించి హైకోర్టుమార్గదర్శకాల ప్రకారం అర్హులను ఎంపిక చేస్తుంది. ఇంకా అదనపు సమాచారం కోసం హైకోర్టు వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

## ఎఫ్ఎల్ఎన్, ఉన్నతి ప్రోగ్రామ్స్‌ను సమీక్షించాలి

### విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి టిపియూఎస్ విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న ఎఫ్ఎల్ఎన్, ఉన్నతి ప్రోగ్రామ్స్ వల్ల విద్యార్థులకు సరైన న్యాయం జరగడం లేదని.. వాటిపై సమీక్షించి మార్పులు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్) కోరింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మంతరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాతు సురేష్ విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశంకు శనివారం సచివాలయంలో విజ్ఞప్తి చేశారు. ఎఫ్ఎల్ఎన్, ఉన్నతి ప్రోగ్రామ్స్ వల్ల విద్యార్థులకు సరైన న్యాయం జరగడం లేదని ఉపాధ్యాయులకు బోధన సమయం తక్కువ అయిపోయి, రాతపని ఎక్కువ అవ్వడం వలన ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. వాటిపై పూర్తిస్థాయిలో సమీక్షించి రెండు, మూడు రోజుల్లో మార్పులు చేస్తామని అధికారులు హామీ ఇచ్చారని సంఘం నాయకులు తెలిపారు. కమిషనర్ ఒక విషయం చెబితే జిల్లా విద్యాశాఖ అధికారులు ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క మాదిరిగా మెసేజ్స్ పెడుతున్నారని అందుకు అలా కాకుండా చూస్తామని అధికారులు చెప్పారని తెలిపారు.

# ఉన్నత ప్రమాణాలతో ఐటిఐలు

**కాలం చెల్లిన కోర్సులకు మంగళం**

**ఉపాధి కల్పించే కోర్సులకు శ్రీకారం**

**రాష్ట్రంలో రూ.2వేల కోట్ల వ్యయంతో స్కిల్ డెవలప్‌మెంట్‌కు టాటా అంగీకారం**

**టాటా టెక్నాలజీ సంస్థ ప్రతినిధులతో సిఎం రేవంత్‌రెడ్డి సమావేశం**





**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్30:** ప్రపంచంతో పోటీపడే విధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలంగాణ యువతకు అందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సూచించారు. రాష్ట్రంలో యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో శిక్షణ నివ్వడం ద్వారా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అడుగులు ముందుకు వేశారు. ఈక్రమంలో దేశంలోని ప్రముఖ సంస్థల టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ ప్రతినిధులతో శనివారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటిఐలతో ఉన్నత ప్రమాణాలతో కూడిన ఆధునిక కోర్సులను ప్రవేశపెట్టాలని ఆయన సూచించారు. తెలంగాణలో యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలను కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. దీనికి అనుగుణంగా సాంకేతిక కోర్సులను పూర్తి చేసిన వెంటనే ఉద్యోగం,ఉపాధి,స్వంతంగా పరిశ్రమలను ఏర్పాటు చేసుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి అవసరమైన కోర్సులను ప్రవేశపెట్టాలని ఈ సమావేశంలో పాల్గొన్న టాటా సంస్థ ప్రతినిధులకు,అధికారులకు రేవంత్‌రెడ్డి సూచించారు. కాలం చెల్లిన కోర్సులతో యువత సమయాన్ని,విద్యను వృథా చేయకుండా ఆధునాతన కోర్సుల్లో శిక్షణ కోసం చర్యలు తీసుకోవాలన్నారు. దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుందన్నారు. రాష్ట్రంలోని 50 ప్రభుత్వ ఐటిఐలలోనూ రూ.1500 కోట్ల నుంచి రూ.2వేల కోట్ల వరకు వ్యయంతో ఉపాధి ఆధారిత పారిశ్రామిక శిక్షణ అందించడానికి టాటా టెక్నాలజీస్ ముందుకు రావడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వాగతించారు. రాష్ట్రంలోని 4.0 స్కిల్లింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడంతో పాటు వాటి నిర్వహణకు కావాల్సిన మిషనరీ,పరికరాలను, సాఫ్ట్ వేర్‌ను టాటా సంస్థ అందిస్తుంది. కాగా, రాష్ట్రంలో దాదాపు ఒక లక్ష మంది విద్యార్థులు శిక్షణ పొంది పలు పరిశ్రమలో ఉద్యోగాలు పొందే విధంగా తగు శిక్షణ అందించడానికి టాటా సంస్థ ముందుకు రావడం పట్ల సిఎం రేవంత్ స్వాగతించారు. టాటా సంస్థతో తమ ప్రభుత్వం కలిసి పనిచేస్తున్నదని,ఇందుకు కావాల్సిన ఏర్పాట్లను అందించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకుగాను కావాల్సిన ఎంఒయును కుదుర్చుకోవడానికి ఉన్నతాధికారులచే ఒక కమిటీని ఏర్పాటు చేయాలని సిఎస్‌ను కోరారు. యువతకు ఇండస్ట్రీయల్ ఆటోమేషన్,రోబోటిక్స్ తయారీ,ఆధునాతన సిఎన్‌సి మెషినింగ్ టెక్నీషియన్,ఈవీ మెకానిక్,బేసిక్ డిజైనర్,వర్చువల్ వెరిఫైయర్ లాంటి 4.0 పరిశ్రమ ఆధారిత కోర్సుల్లో తగు నైపుణ్యాన్ని ప్రభుత్వ ఐటిఐలలో అందించడానికి టాటా సంస్థ ముందుకు రాగా సిఎం ఇందుకు అంగీకరించారు. 4.0 పరిశ్రమల కోర్సుల నిర్వహణకు అవసరమైన యంత్రాలు,సాఫ్ట్‌వెర్ అందించడంతో పాటు ప్రతి ఐటీఐలో ఇద్దరు మాస్టర్ ట్రెయినర్లను టాటా సంస్థ అందిస్తుంది. ఈ ప్రాజెక్టును ఐదేళ్ల పాటు టాటా సంస్థ ఉచితంగా అందిస్తుంది. దీనిలో భాగంగా ఆధునిక సాంకేతిక వర్క్ షాపులు, అత్యధిక డిమాండ్ కలిగిన తయారీ రంగంలో ఉపాధికల్పించడానికి 22 నూతన స్వల్పకాలిక, 5 దీర్ఘకాలిక కోర్సులను పాలిటెక్నిక్,ఇంజనీరింగ్ విద్యార్థులకు ఈ ప్రాజెక్టులో టాటా సంస్థ అందిస్తుంది.ఇప్పటికే ఎంఒయు విధివిధానాలు ఖరారు చేయడానికి రాష్ట్ర ఉపాధి కల్పన,కార్మిక శాఖ టాటా టెక్నాలజీతో సంప్రదింపులు జరుపుతోంది. దీని ఆధారంగానే రాష్ట్రంలో 50 ప్రభుత్వ ఐటిఐలను గుర్తించడం జరిగిందని అధికారులు తెలియజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, కార్మిక,ఉపాధికల్పన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణి కుముదిని, ఐటీ పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్,విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి బుర్ర వెంకటేశం, సిఎంఒ అధికారులు శేషాద్రి,షానవాజ్, అజిత్‌రెడ్డిలతో సీనియర్ వైఎస్ ప్రసిడెంట్ పీవీ కౌల్గుడ్,గ్లోబల్ హెడ్ వైఎస్ ప్రసిడెంట్ సుశీల్‌కుమార్ సమావేశంలో పాల్గొన్నారు.

# తెగుళ్ల బారిన మిర్చి

**దెబ్బతీస్తున్న ప్రతికూల వాతావరణం: భారీగా నష్టపోతున్న రైతులు**

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణలోని గోదావరి పరివాహక ప్రాంతంతో పాటు, రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో మిర్చి పంటను తెగుళ్లు దెబ్బతీస్తున్నాయి. పంట చేతికొచ్చే సమయానికి ప్రతికూల వాతావరణ పరిస్థితులతో రైతులు భారీగా నష్టపోతున్నారు. పంట ప్రారంభంలో బాగానే ఉన్నా పలు చోట్ల కంకర తెగులు వస్తోంది. పూత దశలో నల్లతామర, గులాబీ రంగు పురుగు, వేరుకుళ్లు తెగులు, ఎండు తెగులు వంటి వ్యాధులు విజృంభిస్తున్నాయి. అయితే తెగులుళ్లు ఎక్కువగా హైబ్రిడ్ రకాలకే వ్యాపించినట్లు పలువురు రైతులు చెబుతున్నారు. నార్మల్ సీడ్స్, సెమీ హైబ్రిడ్‌ను వదలి కొత్తవాటినే రైతులు ఎంచుకుంటున్నారు. ఈ కొత్తవాటిలో చాలా రకాలు తెగుళ్లను తట్టుకోలేనివే ఉండడంతో నష్టం జరుగుతోంది. రాష్ట్రంలోని కొత్తగూడెం, ఖమ్మం, ఆదిలాబాద్, వరంగల్, కరీంగనర్, సూర్యాపేట్, నిజామాబాద్, మెదక్ భువనగిరి తదితర జిల్లాల్లో మిర్చి పంటకు తెగుళ్ల బెడత అధికంగా ఉంది. ప్రధానంగా కొత్తగూడెం, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతాల్లోని మండలాల్లోనకంకర తెగులు, నల్లతామర తెగులు ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. వేరుకుళ్లు తెగులుతో మిరప మొక్క నిలువునా ఎండిపోతుంది. దీంతో పాటు ఎండు తెగులు కూడా సోకుతుందని రైతులు వాపోతున్నారు. అలాగే వేరుకుళ్లు తెగులుతో మిరప మొక్క నిలువునా ఎండిపోతుంది. టేకులపల్లి, ఇల్లందు మండలాల్లో ఈ తెగుళ్లు ఎక్కువగా కనిపిస్తోంది. పురుగు మందులు స్ప్రే చేస్తునాన తెగుళ్ల ఉధృతి ఏ మాత్రం తగ్గడం లేదని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని చోట్ల మొక్కల ఎదుగుదలలో తేడా కన్పిస్తోందని అంటున్నారు. ఒక రైతు తన 3 ఎకరాల్లో మిరప సాగు చేశారు. అయితే 70 రోజులు అయినా ఎదుగుదల లేకపోవడంతో తోట మొత్తం పీకేశారు. దీంతో 1.70 లక్షల రూపాయల పెట్టుబడని నష్టపోయినట్లు వాపోయారు. ఇదే విధంగా చుట్టు పక్కల గ్రామాల్లో కూడా తెగుళ్లతో 50 లక్షల వరకూ పెట్టిన పెట్టుబడిని వదులుకోవాల్సి వచ్చిందని వాపోతూన్నారు. చర్ల మండలంలోని పలు గ్రామాల్లో మిరప తోటలకు తెగుళ్ల ప్రభావం ఎక్కువగా ఉంది. అలాగు నాగర్‌కర్నూలు జిల్లాలో మిర్చి రైతులు తెగుళ్లతో ఆగమాగం అవుతున్నారు.

# మాంసంలో మొదటి స్థానంలో తెలంగాణ

**పశు పోషణ గణాంకాల నివేదిక వెల్లడి**

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త :** దేశంలోనే మాంసం లభ్యతలో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. తాజాగా ప్రాథమిక పశు పోషణ గణాంకాల వార్షిక నివేదిక-2023 ఈ విషయాన్ని స్పష్టం చేసింది. దేశంలోని ఇతర రాష్ట్రాలలో కెలా తెలంగాణలో మాంసం లభ్యత విషయంలో మెరుగైన ఫలితాలు, వృద్ధి రేటును సాధించినట్లు అందులో పేర్కొంది. అయితే మాంసం ఉత్పత్తిలో మాత్రం అయిదో స్థానంలో ఉందని వెల్లడించింది. ఇక కోడిగుడ్ల తలసరి లభ్యతలో 2వ స్థానంలో ఉండగా, ఉత్పత్తిలో మాత్రం 3వ స్థానంలోను ఉంది. అంతేకాకుండా కోడిగుడ్ల లభ్యతలో కూడా దేశంలోనే తెలంగాణ 13వ స్థానంలో నిలిచింది. కాగా తెలంగాణలో గత నాలుగేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న గొర్రెల పంపిణీ పథకం కారణంగా రాష్ట్రంలో మాంసం ఉత్పత్తి, లభ్యతలో పెరుగుదల చోటు చేసుకుందని పశు సంవర్ధక శాఖ అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో గొర్రెల పంపిణీ పథకం కింద ఇప్పటి వరకూ 1.28 కోట్ల గొర్రెలను పంపిణీ చేసింది. అలాగే పౌల్ట్రీ రంగంలో కూడా ఆశించిన పురోగతి ఉంది. తెలంగాణలో ప్రతీ వ్యక్తికి సరాసరిన సంవత్సరానికి అత్యధికంగా 28.51 కిలోలు లభిస్తోందని అధికారులు పేర్కొంటున్నారు.ఇక ఉత్పత్తి పరంగా దేశంలో ఏటా 9.77 మిలియన్ టన్నులు ఉండగా, తెలంగాణలో 11.06 శాతం చొప్పున 1.08 టన్నులు ఉత్పత్తి జరుగుతోందని తెలిపారు.

# సిరీస్ నష్టపోయిన ఉమన్ ఇండియా

**మూడు పరుగుల తేడాతో గెలిచిన ఆసీస్ మహిళాజట్టు**




**ముంబయి, డిసెంబరు 30:** ఆస్ట్రేలియా మహిళా జట్టుతో ముంబయి వాంఖడేలో జరుగుతున్న మూడు వన్డేలసిరీస్‌లో టీమిండియా పరాజయాల పరంపర కొనసాగిస్తోంది. రెండుమ్యాచ్‌ల్లో ఓడిన హర్మన్‌ప్రీత్‌సేన మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 0-2తో సిరీస్ నష్టపోయింది. శనివారం జరిగిన రెండో వన్డేలో చెత్తఫీల్డింగ్, పేలవమైన బ్యాటింగ్‌తోమూడు పరుగుల తేడాతో ఓటమి పాలయింది. సులువుగా గెలిచేమ్యాచ్‌ను చేతులారా టీమిండియా నష్టపోయింది. ముందుగా బ్యాటింగ్‌చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 258 పరుగులుచేసింది. ఫొబె లిట్జ్‌ఫీల్డ్ 98 బంతుల్లో ఆరు ఫోర్లతో 63 పరుగులుచేస్తే, ఎల్లిస్ పెర్రీ 47 బంతుల్లో ఐదుఫోర్లు సిక్స్‌తో 50పరుగులుచేసి అర్ధసెంచరీలతో రాణించారు. ఈమ్యాచ్‌లో భారత ఫీల్డర్లు ఏకంగా ఏడు క్యాచ్‌లు నేలపాలుచేసారు. దాంతో ఆసీస్ భారత్‌ముందు పోరాడే లక్ష్యాన్ని ఉంచింది. భారత బౌలర్లలో పూజావస్త్రావకర్, శ్రేయాంక పాటి, స్నేహ్‌రాణా తలో వికెట్ తీయగా దీప్తిశర్మ 5/38తో ఐదు వికెట్లు తీసింది. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన భారత మహిళల జట్టు నిర్ణీత 50 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 255 పరుగులేచేసి ఓటమి పాలయింది. వికెట్‌కీపర్ రిచాఘోష్ 117 బంతుల్లో 13 ఫోర్లతో 96పరుగులుచేసి సెంచరీ చేజార్చుకుంది. జెమీమా రోడ్రిగ్స్ 55 బంతుల్లో మూడు ఫోర్లతో 44 పరుగులతో అర్ధసెంచరీ మిస్‌చేసుకుంది. ఇతర బ్యాటర్లలో దీప్తిశర్మ 24 నాటౌట్ స్మృతి మంధాన 34 పరుగులమినహా అంతా విఫలం అయ్యారు. ఆసీస్ బౌలర్లలో అన్నా బెల్ సదర్లాండ్‌మూడు వికెట్లు తీయంగా జార్జియో వేర్‌హమ్ రెండు వికెట్లుతీసింది. ఆష్లే గార్డనర్; కిమ్‌గార్త్ తలోవికెట్‌తీసారు. లక్ష్యఛేదనలో రిచాఘోష్, జెమీమాల మంచి భాగస్వామ్యం అందించడంతో టీమిండియా విజయం దిశగా సాగింది. 44వ ఓవర్‌లో రిచాఘోష్ కానయచ్ ఔట్ కావడంతో టీమిండియా ఇన్నింగ్స్ పేకమేడలా కూలింది. దీప్తిశర్మ 24పరుగులకే నాటౌట్‌గా నిలిచింది. ఒంటరిపోరాటంచేసినా మరో ఎండ్‌లో హర్మన్‌ప్రీత్‌కౌర్ ఐదు, అమన్‌జ్యోత్‌కౌర్‌నాలుగు, పూజావస్త్రావకర్ ఎనిమిది, హర్లీన్ డియోల్ ఒకే ఒక్కపరుగుతో దారుణంగా విఫలం అయ్యారు. చివరి 12 బంతుల్లో భారత్ విజయానికి 19 పరుగులు అవసరం కాగా ఆష్లే గార్డనర్ 49వ ఓవర్ కట్టడిగా బౌలింగ్‌చేసి ఒక వికెట్‌తీయడంతోపాటు మూడుపరుగులే ఇచినచంది. దీనితో టీమిండియా ఓటమి ఖాయం అయింది.

# 3 రోజుల్లో 40,57,592 ఆరు గ్యారంటీల దరఖాస్తులు స్వీకరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్30:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్మాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలకు సంబంధించి నిర్వహిస్తున్న ప్రజా పాలనా కార్యక్రమం మూడవ రోజు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలియజేశారు. ఈ మూడు రోజుల్లో మొత్తం 40,57,592 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. శనివారం ఒక్కరోజే రాష్ట్రంలోని 1991 గ్రామాలు, 1877 మున్సిపల్ వార్డులో నిర్వహించిన ప్రజాపాలనలో మొత్తం 18,29,107 దరఖాస్తులు స్వీకరించామని అన్నారు. వీటిలో 5 గ్యారంటీలకు చెందినవి 15,88,720 దరఖాస్తులు కాగా, ఇతర అంశాలకు సంబంధించినవి 2,40,387 ఉన్నాయని వివరించారు. ఇప్పటి వరకు 3868 గ్రామ పంచాయితీలు, 8697 మున్సిపల్ వార్డుల్లో ప్రజాపాలన సదస్సులు పూర్తయ్యాయని అన్నారు.

# కెయూలో 82వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ ముగింపు




**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 30 ప్రభాతవార్త :** విశ్వవిద్యాలయ చారిత్రక అంశంగా 82వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ నిర్వహణ సువర్ణ అక్షరాలతో లిఃంచదగిన సందర్భం అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. శనివారం సాయంత్రం విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన 82వ హిస్టరీ కాంగ్రెస్ ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొనగని డెలిగేట్స్, చరిత్రకారులు, పరిశోధకులు, విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. మూడు రోజుల కాంగ్రెస్‌లో ఫలవంతమైన చర్చలు, ప్రసంగాల ద్వారా నూతన విజ్ఞానము, పరస్పర ఆలోచనల మార్పిడిలు చోటుచేసుకున్నాయని, అవి విధానపరంగా, విద్యాపరంగా భవిష్యత్ తరాలకు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. ఇంతటి గొప్ప కాంగ్రెస్ నిర్వహణ ద్వారా యావత్తు భారతదేశం దృష్టిని కాకతీయ విశ్వవిద్యాలయ ఆకర్షించిందన్నారు. ఈ మూడు రోజుల హిస్టరీ కాంగ్రెస్‌లో మూడు సమాంతర సెషన్‌లు, ఆరు సెక్షనల్ సెషన్‌లు, రెండు ప్రత్యేక లెక్చర్‌లు, ఒక సింపోజియంలలో మొత్తం 1500మందికి దేశవ్యాప్తంగా మలేషియా, సింగపూర్, అమెరికా, ఉజ్జెకిస్తాన్ దేశాల నుంచి పాల్గొన్నారు. వివిధ సెషన్‌లలో 1146కు పైగా పరిశోధన పత్రాలు సమర్పణ జరిగిందని, ఇంతటి పెద్ద అకాడమిక్ ఈవెంట్‌ను తెలంగాణ ప్రజలు ముఖ్యంగా కాకతీయ విశ్వవిద్యాలయం గుర్తుంచుకుం టుందని, ఇది సమిష్టి విజయం అని, ఈ ప్రతిష్టాత్మక హిస్టరీ కాంగ్రెస్‌ను విజయ వంతం కావడంలో సహకరించిన అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, నాన్‌టీచింగ్ సిబ్బంది, పోలీస్‌శాఖ ముఖ్యంగా వరంగల్ సీపీ అంబర్‌కిషోర్ ఝూ, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలను అభినందించారు. ఈసందర్భంగా విశ్వవద్యాలయ చరిత్ర విభాగానికి, దేశ చరిత్ర విభాగాల అకాడమిక్ సంస్థలకు విశిష్ట సేవలు అందించిన విశ్రాంత విశ్వవిద్యాలయ ఆచార్యులు దివంగత ఆచార్య బొబ్బిలి ఝాపకార్థం విశ్వవిద్యాలయ చరిత్ర విభాగ సెమినార్‌హాల్‌కు ఆచార్య బొబ్బిలి సెమినార్ హాల్‌గా నామకరణం చేశారు. ఈ ముగింపు సమావేశంలో ఇండియన్ హిస్టరీకాంగ్రెస్ జనరల్ ప్రెసిడెంట్ ప్రొ.ఆదిత్య ముఖర్జీ, ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ ప్రొఫెసర్ ఎస్ ఎ నదీం రేజవి, ప్రొఫెసర్ ఎస్.రేఫి, ప్రొఫెసర్ మహమ్మద్ జాఫ్రి, ప్రొఫెసర్ ఎస్.శ్రీనాథ్ పాల్గొనగా ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ లోకల్ సెక్రటరీ ప్రొఫెసర్ టి.మనోహర్ వందన సమర్పణ చేశారు.అంతకుముందు ప్రజాసంబంధాల అధికారి డాక్టర్‌వల్లాల పృథ్వీరాజ్ వేదికపైకి ఆహ్వానించగా, ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్‌లో పాల్గొన్న డెలిగేట్స్ విశ్వవిద్యాలయ ఆతిథ్యం, లోకల్ ట్రాన్స్పోర్ట్, సదస్సుల నిర్వహణ,మొత్తంగా 82వ ఇండియన్ హిస్టరీకాంగ్రెస్‌నిర్వహణను అభినందించారు.



# స్విగ్గీ బాయ్ కుటుంబానికి రూ.2లక్షల సాయం అందించిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్30:** నాలుగు నెలల క్రితం విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన స్విగ్గీ డెలివరీ బాయ్ కుటుంబానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ.2లక్షల ఆర్థిక సాయం అందించారు. ఇచ్చిన మాట ప్రకారం కేవలం వారం రోజుల్లోనే ఆ కుటుంబానికి సిఎం ఆర్థిక భరోసా అందించారు.ముఖ్యమంత్రి సహాయ నిధినుంచి రూ.2లక్షల చెక్‌ను శనివారం సచివాలయంలో బాధిత కుటుంబానికి అందించారు. ఈనెల 23న గిగ్ వర్కర్స్‌తో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నాలుగు నెలల క్రితం ఫుడ్ డెలివరీ కోసం వెళ్లి ప్రమాదవశాత్తు మరణించిన స్విగ్గీ బాయ్ అంశాన్ని సిఎం ప్రస్తావించారు. గత ప్రభుత్వం ఆ కుటుంబానికి ఏదైనా సాయం చేస్తుందని తాను ఎదురు చూశానని, కానీ బిఆర్‌ఎస్ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఆకుటుంబ వివరాలు తెలుసుకుని ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.2లక్షలు ఆ కుటుంబానికి అందించాలని అధికారులను సిఎం ఆదేశించారు. కేవలం వారంరోజుల్లో అధికారులు ఈ కుటుంబ వివరాలు తెలుసుకున్నారు. శనివారం బాధిత స్విగ్గీ బాయ్ కుటుంబాన్ని సచివాలయానికి పిలిపించి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆ కుటుంబానికి రూ.2లక్షల ఆర్థిక సాయాన్ని అందించారు. ముఖ్యమంత్రి సాయం చేయడంపై ఆ కుటుంబం హర్షం వ్యక్తం చేసింది.

# చుక్కల్లో సన్నాలు

**క్వింటాల్ రూ.900 పెరిగిన బియ్యం, సాగు విస్తీర్ణం తగ్గడమే కారణం**

**తెలంగాణలో సన్నాల పట్ల ఆసక్తి చూపని రైతాంగం**

**వర్షాభావం, వరదలతో పలు రాష్ట్రాల్లో దెబ్బతిన్న వరి**

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త :** తెలంగాణలో సన్న బియ్యం ధరలు చుక్కలు చూపుతున్నాయి. ఇప్పటికే వీటి ధరలు పెరిగిన నేపథ్యంలో కేవలం వారం రోజుల్లో మళ్లీ ఇప్పుడు క్వింటాల్‌కు 600 రూపాయల నుండి 900 రూపాయల వరకూ పెరిగాయి. సోనామసూరి, బీపీటీ తదతర రకాలు 6,600 రూపాయలు పలుకుతుంటే, హెచ్‌ఎంటీ, జైశ్రీరం వంటి రకాలు 7,000 రూపాయల నుండి 7,200 రూపాయల వరకూ పెరుగుదల చోటు చేసుకుంది. హైదరాబాద్‌లో శనివారం జైశ్రీరాం రకం పాత బియ్యం 25 కిలోల బ్యాగ్‌ను 2 వేల రూపాయల చొప్పున వ్యాపారులు అమ్మారు. ఈ లెక్కన క్వింటాల్ 8 వేల రూపాయలు చొప్పున అమ్మకాలు జరిగడం విశేషం. కాగా ఈ ఖరీఫ్ సీజనులో వర్షాభావ పరిస్థితుల వల్ల తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల్లో వరి విస్తీర్ణం పడిపోవడం, ఇదే సీజనులో తుఫాను ప్రభావంతో వరదలు కారణంగా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో వరి పంట దెబ్బతినడంతో ధాన్యం ఉత్పత్తి తగ్గి డిమాండ్ పెరిగింది. మరోపక్క తెలంగాణలో సన్న రకం వరి పట్ల రైతులు ఆసక్తి చూపడం లేదు. రాష్ట్రంలో గత వానాకాలం (ఖరీఫ్) సీజనులో వరి సాధారణ విస్తీర్ణం 49.98 లక్షల ఎకరాలకు గాను 65 లక్షల ఎకరాల్లో సాగు చేశారు, ఇది గత ఏడాదికి కంటే 54 వేల ఎకరాలు ఎక్కువ. గత ఏడాది 64.47 లక్షల ఎకరాల్లో వరిని సాగు చేశారు. ఈ వానాకాలంలో సాగైన 65 లక్షల ఎకరాల వరిలో దాదాపు 25 లక్షల ఎకరాల్లో సన్నాలు వేయగా మిగిలిన 40 లక్షల ఎకరాల్లో దొడ్డు రకాలను సాగు చేశారు. మరోపక్క దేశ, విదేశాల్లో అత్యధికంగా సన్న రకం వరినే వినియోగిస్తుండడంతో వీటికి పెద్ద ఎత్తున డిమాండ్ ఉంది. అయితే తెలంగాణలో మాత్రం సన్న రకాల వరి వంగడాల సాగు రైతాంగానికి భారంగా తయారైంది.

ప్రధానంగా సన్న రకాలకు విత్తన రాయితీని రద్దు చేయడం, అధిక ధరలకు ప్రైవేటు సంస్థలు అమ్మడం, మద్దతు ధరలకు కొనుగోలు చేయకపోవడం, వ్యవసాయ శాఖ విత్తన సబ్సిడీలు ఎత్తేయడం వంటి వాటితో రైతులు ఈ వానాకాలం సీజనులో సన్న రకాల ఆసక్తి చూపడం లేదు. దీనికి తగినట్లుగా సన్నాల కన్నా దొడ్డు రకాల సాగుకు పెట్టుబడి తక్కువ కావడంతో సన్నాలను అంతంత మాత్రంగానే చేపట్టారు. అంతేకాకుండా రెండేళ్ల క్రితం వానాకాలం సీజనులో సన్న రకం వరి ధాన్యాం కొనుగోలు చేయడంలో పౌరసరఫరాలు, మార్కెటింగ్ అధికారులు రైతాంగాన్ని ముప్పుతిప్పలు పెట్టడంతో వాటితో విసుగెత్తిన రైతులు తదుపరి వానాకాలం సీజనులో సన్నాలు సాగు చేసేందుకు ముందుకు రాలేదు. వీటితో పాటు ధాన్యం మద్దతు ధర దొడ్డు రకాలకు, సన్నాలకు మధ్య పెద్ద తేడా లేకుండా ఉంది. సాధారణ రకానికి క్వింటాలు 2,183 రూపాయలు కాగా, ఏ గ్రేడ్‌కు 2,203 రూపాయలుగా ఉంది. ఈ లెక్కన దొడ్డు, సన్న రకాలకు మధ్య ధరలో కేవలం 20 రూపాయలు మాత్రమే తేడా ఉండటం వంటి కారణాలతో ఈ ఏడాది వానాకాలం సీజనులో రైతులు దొడ్డు రకం వరినే సాగు చేశారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని తెలంగాణలో అత్యధిక మంది వ్యాపారులు రైతుల నుండి సన్న రకం వడ్లను కొనుగోలు చేసి నిల్వలు పెట్టుకున్నారు. ఇప్పుడు అదను చూసి వారం వ్యవధిలో సన్న బియ్యం ధరలను అడ్డగోలుగా పెంచేశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

# రాష్ట్ర వ్యాప్తంగా లోక్ అదాలత్ విజయవంతం

**హైదరాబాద్, డిసెంబర్ 30 , ప్రభాతవార్త :** జాతీయ న్యాయసేవల సంస్థ పిలుపు మేరకు శనివారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన లోక్ అదాలత్ విజయవంతమైంది. హైకోర్టుతో పాటు, జిల్లా, కింది స్థాయి కోర్టుల్లో లోక్ అదాలత్ దిగ్విజయంగా ముగిసింది. రాష్ట్ర వ్యాప్తంగా వేలాది కేసులు పరిష్కారమయ్యాయి. జరిమానా విధించదగ్గ క్రిమినల్ కేసులు, ఎన్ఐ యాక్టు, కార్మిన వివాదాలు, వివాహ వివాదాలు, రెవెన్యూ, విద్యుత్ సంబంధిత జరిమానా కేసులు పెద్ద సంఖ్యలో పరిష్కారమయ్యాయి. హైకోర్టు న్యాయసేవల సంస్థ, తెలంగాణ న్యాయ సేవల సంస్థ కార్యదర్శులు ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేశారు.

# కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్30:** సిఎం రేవంత్‌రెడ్డి నియోజకవర్గం కొడంగల్ అభివృద్ధికి బాటలు వేసేందుకు రంగం సిద్ధమైంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కొడంగల్‌లో అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు కోసం కాడా(కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ)ని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. వికారాబాద్, నారాయణపేట జిల్లాల పరిధిలోని కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ఈ అథారిటీ పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ నియోజకవర్గ అభివృద్ధికి నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన ఆర్డీవో స్థాయి అధికారి వెంకట్‌రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# సుప్రీంకోర్టులో రాష్ట్రం తరఫున స్టాండింగ్ కౌన్సిల్, అడ్వకేట్ ఆన్ రికార్డ్ నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్30:** సుప్రీంకోర్టులో తెలంగాణ రాష్ట్రం తరఫున స్టాండింగ్ కౌన్సిల్‌గా బాధ్యతలు నిర్వహించేందుకు సుప్రీంకోర్టు అడ్వకేట్ కరణం శ్రావణ్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ న్యాయ వ్యవహారాల కార్యదర్శి ఆర్.తిరుపతి ఉత్తర్వులు జారీ చేశారు. శ్రావణ్‌కుమార్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని గద్వాల వాసి. ఆయన కొంతకాలంగా సుప్రీంకోర్టులో అడ్వకేట్‌గా ప్రాక్టీస్ చేస్తున్నారు. సుప్రీంకోర్టులో రాష్ట్రం తరఫున అడ్వకేట్ ఆన్ రికార్డ్ బాధ్యతలు నిర్వహించేందుకు అడ్వకేట్ దేవిన సెహగాల్‌ను నియామకం చేశారు. తెలంగాణ హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరఫున గవర్నమెంట్ ప్లీడర్‌గా దివ్యా అడేపును నియామకం చేశారు.

సిఎం రేవంత్‌రెడ్డి వద్ద ఓస్డీగా ఇటీవల నియామకమైన అజిత్‌రెడ్డి హోదాను ప్రభుత్వం మార్చింది. అయనను సిఎంఓలో స్పెషల్ సెక్రటరీగా నియామకం చేసింది.

# అగ్రిగోల్డ్ బాధితులకు తక్షణమే సొమ్ములు చెల్లించాలి:లోకేష్

**అమరావతి, డిసెంబర్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** అగ్రిగోల్డ్ బాధితులకు తక్షణమే సొమ్ములు చెల్లించి వారికి న్యాయం చేయాలని కోరుతూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి రాసిన లేఖలో విజ్ఞప్తిచేశారు. లేఖ సారాంశం ఇలా ఉంది.. మీరు ప్రతిపక్షనేతగా ఉన్నపుడు అగ్రిగోల్డ్ విషయంలో మా టిడిపి ప్రభుత్వంపైనా, నాపైనా చేసిన ఆరోపణలు, చిమ్మిన విషయం మీరు మర్చిపోయిఉంటారని పేర్కొన్నారు. నాటి సిఎం వైఎస్ పాలనలో పుట్టిన అగ్రిగోల్డ్ ఆయన హయాంలోనే స్కాం చేసిందన్నారు.. 2014లో టిడిపి అధికారంలోకి వచ్చాక అగ్రిగోల్డ్ ఆస్తులు 21 వేల ఎకరాలు అటాచ్ చేసి, యాజమాన్యాన్ని అరెస్టు చేయించి, బాధితులకు న్యాయంచేసిందని పేర్కొన్నారు. అయినా మాపై తప్పుడు ఆరోపణలు చేశారని తెలిపారు. ప్రతిపనేతగా హామీలిచ్చి, గద్దెనెక్కా మీరు చేసిన మోసంతో రోడ్డునపడిన అగ్రిగోల్‌నడ బాధితులు యువగళం పాదయాత్రలో నన్ను కలిసి గోడు వెళ్లబోసుకున్నారన్నారు. అధికారంలోకి వచ్చినవారం రోజుల్లో అగ్రిగోల్డ్ బాధితులకు ఇస్తామన్న సొమ్ములేవీ? అని ప్రశ్నించారు.. మా టిడిపి ప్రభుత్వం డిపాజిటర్లకి ఇవ్వటానికి సిద్ధంచేసిన రూ.250 కోట్లు పంపిణీ చేయకుండా అడ్డుకుని, తీరా అదే సొమ్ములో 14 కోట్లు తగ్గించి, 22 వారాల తర్వాత రూ.236 కోట్లే పంపిణీ చేసి చేతులు దులుపుకున్న మీ తీరుతో బాధితులు మరింత బాధపడ్డారని పేర్కొన్నారు. మానవత్వంతో పనిచేసే ప్రభుత్వం అని ప్రచారం చేసుకున్న మీ పాలనలో చనిపోయిన 600 మంది అగ్రిగోల్డ్ బాధితుల్లో ఏ ఒక్కరి కుటుంబానికైనా ఇస్తానన్న రూ.10లక్షల పరిహారం ఇచ్చారా? అని ప్రశ్నించారు..కనీసం పరామర్శ చేశారా? అని పేర్కొన్నారు. 2014-19 మధ్యల బలవన్మరణాలకు పాల్పడిన 142మంది అగ్రిగోల్డ్ బాధితుల కుటుంబాలకు 5లక్షల వరకూ ఎక్స్‌గ్రేషియో నాటి మా టిడిపి ప్రభుత్వం అందించిందని తెలిపారు... అగ్రిగోల్డ్ ఆస్తులు అటాచ్ చేసిన టిడిపి ప్రభుత్వంపై మీరు చేయని ఆరోపణ లేదని పేర్కొన్నారు. నేను అగ్రిగోల్డ్ భూములు కొట్టేశానని, బరితెగించి రాయించారని, మీరు సిఎం అయి ఐదేళ్లయినా అగ్రిగోల్డ్‌కు చెందిన ఒక్క సెంటు ఆస్తి అయినా అటాచ్ చేయలేదు ఎందుకు అని ప్రశ్నించారు..అగ్రిగోల్డ్ ఆస్తులపై మీరు, మీ అనుచరగణం కన్నేసి దక్కించుకోవటానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారని , అగ్రిగోల్డ్ బాధితులు తీవ్రాందోళనలో ఉన్నారని లోకేష్ తన లేఖలో పేర్కొన్నారు. ఔ




# సూపర్ మాస్ సాంగ్: కుర్చీ మడతపెట్టి...

ప్రముఖ నిర్మాణ సంస్థ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ భారీస్థాయిలోనిర్మిస్తున్న చిత్రం గుంటూరు కారం.. కోసం సూపర్ స్టార్ మహేష్‌బాబు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ముచ్చటగా మూడోసారి చేతులు కలిపారు.. అతడు, ఖలేజా వంటి క్లాసికల్ చిత్రాలను అందించిన నటుడు దర్శకుడు కలయికలో వస్తున్న సినిమా కావటంతో గుంటూరు కారంపై అంచనాలు ఆకాశాన్ని తాకాయి... చిత్రం బృందం ఇప్పటికే ధమ్ మసాలా,,, హే బేబీ,,, అనే రెండు పాటలను , అలాగే మునుపెన్నడూ లేనివిధంగా మహేష్‌బాబు యొక్క మాస్ అవతార్‌ను పరిచయం చేస్తూ టీజర్‌ను విడుదల చేశారు. సంక్రాంతి పండుగకు ప్రపంచ వ్యాప్తంగా బాక్సాఫీసు వద్ద భారీ ఎత్తున రమణ గాడి రుబాబు ...ఉంటుందని మేకర్స్ హామీ ఇస్తున్నారు.. ప్రముఖ స్వరకర్త థమన్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు.. దమ్ మసాలా పాట విడుదల కాగానే సోషల్‌మీడియాలో వైరల్ అయ్యింది. హే బేబీ పట కూడ సోషల్ మీడియాలో ఊపందుకుంది.. పాటపై అనేక రీల్స్, షారన్టలు వస్తున్నాయి. ఇపుడు యూనిట్ మూడో పాటగా హై ఓల్టేజ్ మాస్ నంబర్ కూర్చీ మడతపెట్టి.. పాటను విడుదల చేశారు. న్యూఇయర్ సెలబ్రేషన్స్‌ను మరింత మాస్‌గా మరియు ఎనర్జిటిక్‌గా చేయాలనే లక్ష్యంతో యూనిట్ ఈ పాటను విడుదలచేసింద.. ఈపాటలో అదిరిపోయే బీట్‌లు, గ్రామీణ ప్రాంతాల్లోమనం వినే జానపద శైలి సాహిత్యం ఉన్నాయి. రామజోగయ్యశాస్త్రి ఈ పాటకు సాహిత్యం అందించారు..యువ అందాల తార శ్రీలీల ఈసినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది.. మహేష్‌తో కలిసి ఆమె వేసిన డ్యాన్స్ స్టెప్పులు చాలా ఎనర్జిటిక్‌గా ఉన్నాయి.. ఈ స్టెప్పులకు థియేటర్లు కచ్చితంగా షేక్ అవుతాయని అంటున్నారు. ఈచిత్రంలో మీనాక్షిచౌదరి మరో హీరోయిన్‌గా నటిస్తోంది... రమ్యకృష్ణ, ప్రకాష్‌రాజ్ సహా పలువురు ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. గుంటూరుకారం చిత్రం ఇటీవలే షూటింగ్ పూర్తిచేసుకుంది.. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది.

# 'తండేల్' షూటింగ్‌లో సాయిపల్లవి జాయిన్

యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, సక్సెస్‌ఫుల్ డైరెక్షన్ చందూ మొండేటి, ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ క్రేజీ కాంబినేషన్‌లో మోస్ట్ అవైటెడ్ ఫిల్మ్ తండేల్... ఇటీవలే సెట్స్‌పైకి వెళ్లింది.. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు.. ఈసినిమా షూటింగ్ ఉడిపిలో ప్రారంభమైంది.. షూటింగ్ ఇపుడు గోకర్ణకు షిఫ్ట్ అయ్యింది.. ఈచిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న సాయిపల్లవి టీంలో జాయిన్ అయ్యింది.. ఈచిత్రంలో రాజు అనే జాలరి పాత్రలో నాగచైతన్య నటిస్తున్నారు... ఆయన మనసుని గెలుచుకున్న అమ్మాయిగా సాయిపల్లవి



కన్పించనుంది.. ఇందులో అద్భుతమైన మ్యాజికల్ లవ్‌స్టోరీని చూడబోతున్నారు. తండేల్ వరల్డ్ నుంచి హీరోయిన్ స్నీక్ పీక్ విడుదలచేశాను.. ఈఇమేజ్‌లో సాయిపల్లవి బీచ్‌లో నిలబడి సూర్యోదయాన్ని ఆస్వాదిస్తున్నట్టు కన్పిస్తోంది... అందమైన పల్లెటూరి అమ్మాయిగా సాయిపల్లవి ఆకట్టుకుంటోంది.. యదార్థ సంఘటలన కథ ఆధారంగా ఈచిత్రం తెరకెక్కుతోంది.. షూట్ ప్రారంభంచేముందు టీం ఇంటెన్స్ ప్రీప్రొడక్షన్ వర్క్‌చేసింది..నాగచైతన్య తనపాత్ర కోసం కంప్లీట్ మేకోవర్ అయ్యారు.. అత్యున్నత సాంకేతిక నిపుణులు ఈచిత్రానికి పనిచేస్తున్నారు. కథలో సంగీతానికి మంచి స్కోప్ ఉన్నందున ,జాతీయ అవార్డు విన్నింగ్ కంపోజర్ రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ తన సౌండ్‌ట్రాక్‌లు, బ్యాగ్రౌండ్ స్కోర్‌తో ప్రేమకథను అందంగా తీర్చిదిద్దుతున్నారు..

# సంక్రాంతికి ఫస్ట్‌లుక్, టైటిల్

మరికొద్ది రోజుల్లో రానున్న సంక్రాంతి రెబలస్టార్ ఫ్యాన్స్‌కు రెట్టింపు సంతోషానిన తీసుకురా బోతోంది.. ప్రభాస్, డైరెక్టర్ మారుతి కాంబినేషన్‌లో రూపొందుతున్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌మూవీ ఫస్ట్‌లుక్, టైటిల్‌ను సంక్రాంతి సందర్భంగా రిలీజ్ చేయబోతున్నారు.. ఈసినిమా లో ప్రభాస్ ఇప్పటి దాకారా చూడని కొత్తలుక్‌లో , క్యారెక్టర్‌లో కన్పించ బోతున్నారు.. ప్రభాస్‌తో చేస్తున్న ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్టు గురించి నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అప్‌డేట్‌ను షేర్ చేసింది.. డైనోసార్ డార్లింగ్ గా ఎలా మారాడో తెలుసుకునేందుకు రెడీగా ఉండండి.. సంక్రాంతి రోజున ఫస్ట్‌లుక్, టైటిల్ అనౌన్స్ చేస్తున్నాం.. అంటూ ఈసంస్థ ట్వీట్ చేసింది.. టాలీ వుడ్ సూపర్‌డైరెక్టర్ మారుతి, ప్రభాసనను సరికొత్తగా సిల్వర్ స్క్రీన్‌పై నరపజెంట్ చేస్తాడనే నమ్మకం ప్రతి ఒక్కరిలో ఉంది.. డార్లింగ్ ఫ్యాన్స్‌కు ఒక స్పెషల్ మూవీ ఇవ్వాలనే స్ట్రాంగ్ కన్విక్షన్‌తో ఈ ప్రాజెక్టుకోసం బ్లడ్ అండ్ స్వెట్ పెట్టి పనిచేస్తున్నారు




మారుతి.. ప్రభాస్, మారుతి మూవీ రెగ్యులర్ షూటింగ్‌లో ఉన్నా ఇప్పటి దాకా ఈసినిమా నుంచి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఏదీ రాలేదు.. ఇపుడు ఈమూవీ నుంచి ఫస్ట్‌లుక్, టైటిల్ ప్రకటన రావటంతో రెబల్‌స్టార్ ఫ్యాన్స్ హ్యాపీగా ఫీలవుతున్నారు.. ఈసినిమాను టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు.. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.





# ఫ్యాన్స్ గుండెల్లో కుంపటి....

అందాల నటి రకుల్‌ప్రీత్ సింగ్... తన తాజా చిత్రాలతో ఇపుడు సోషల్‌మీడియాలో సంచలనం రేపుతోంది.. ఈ ఫొటోలు ఆమె స్టైలిష్ అందాలకు మరింత వన్నెతెస్తు న్నాయి. ఫ్యాషన్ వేర్‌తో ట్రెండీ గాగుల్స్‌తో ఆమె వేషధారణ ప్రాధాన్యతలను తెలియజేస్తున్నాయి. ఆమె పచ్చగడ్డిపై ఫోజులు ఇస్తూ,కూర్చీపై కూర్చున ఫొటోలు ఫ్యాన్స్ గుండెల్లో అలజడి రేపేలా ఉన్నాయనే కామెంట్స్ విన్పిస్తున్నాయి.

# ఓటిటి స్ట్రీమింగ్ డేట్ లాక్

నాని హీరోగా, మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా రూపొందిన తాజా చిత్రం హాయ్‌నాన్న.. శౌర్యున్ తెరకెక్కించారు.. బ్యూటిఫుల్ ఎమోషనల్ డ్రామాగా అలరించింది.. నాని కెరీర్‌లో బెంచ్ మార్క్ చిత్రమిది.. 30వ ప్రాజెక్టుగా ఆకట్టుకుంది.. ఈచిత్రంతో నాని తన కెరీర్‌లోమరో హిట్ తన ఖాతాలో వేసుకున్నారు. ఈ ఏడాదిలో తన నుంచి రెండు సినిమాలు రిలీజ్ హిట్ అందుకున్నారు..




ఇక ఈచిత్రం ఇపుడు ఓటిటి రిలీజ్‌కు డేట్‌ను ఫిక్స్‌చేసుకుది.. ఈసినిమాను దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకుంది.. ఈచిత్రం జనవరి 4నుంచి స్ట్రీమింగ్‌కు రానున్నట్టు నెట్‌ఫ్లిక్స్ ఇపుడు అధికారికంగా ప్రకటించింది.. ఈసినిమా పాన్‌ఇండియా భాషల్లో రిలీజ్ చేస్తున్నట్టుగా తెలిపారు.



# స్ట్రీమింగ్‌కు వచ్చేసింది..

తమిళనాట పెద్దహిట్ అందుకున్న చిన్న సినిమాల్లో నటుడు హరీష్ కళ్యాణ్, సీనియర్ నటుడు ఎంఎస్ భాస్కర్‌లు కలిసి నటించినచిత్రం పార్కింగ్ కూడ ఉంది.. ఈచిత్రానికి రామ్‌కుమార్ బాలకృష్ణన్ దర్శకత్వం వహించారు. ఈచిత్రం రెండు తరాల మధ్య ఈగో నేపథ్యంలో ఉందనే సంగతి తెలిసిందే. తమిళనాట భారీ హిట్ అయ్యిది. ఈసినిమా ఇపుడు ఎట్టకేలకు ఓటిటిలో స్ట్రీమింగ్‌కు వచ్చేసింది.. డిస్నీప్లస్ హాట్ స్టార్ ఈచిత్రం హక్కులు సొంతం చేసుకుంది. శనివారం నుంచి తమిళ్‌తోపాటు తెలుగులో కూడ స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చేసింది.. ఈచిత్రానికి సామ్ సిఎస్ సంగీతం అందించారు. సుధన్ సుందరం నిర్మాణం వహించారు.

# 'సైంధవ్' సెన్సార్ కంప్లీట్

విక్టరీ వెంకటేష్, శైలేష్ కొలను, వెంకట్ బోయనపల్లి, నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు సైంధవ్ సెన్సార్ పూర్తిచేసుకుని యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది.. జనవరి 13న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. విక్టరీ వెంకటేష్ మైల్‌స్టోన్ 75 మూవీ సైంధవ్... యూనిక్ యాక్షన్ ప్యాక్డ్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. పాటల్లో చూసినట్టుగా, తండ్రీ కూతుళ్ల బంధం సినిమాలో ప్రధాన అంశం.. ఇందులో వెంకటేష్ , శ్రద్ధా శ్రీనాథ్ మధ్య



మెచ్యూర్ రిలేషన్‌షిప్ కూడ మనం చూడవచ్చు.. తన కూతురితో కలసి సింగిల్ పేరెంట్‌గా ఉన్న వెంకటేష్‌కు సహాయం చేయాటానికి ఆమె వస్తుంది.. నవాజుద్దీన్‌సిద్దిఖీ, ఆర్య, రుహానీశర్మ, ఆండ్రియా జెరెమియా లాంటి ప్రముఖ నటులు ఈచిత్రంలో కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. ఈ పాన్‌ఇండియా మూవీని నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి భారీస్థాయిలో నిర్మిస్తున్నారు.. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు.

# '105 మినిట్స్' పోస్టర్ రిలీజ్

హన్సిక హీరోయిన్‌గా రాజుదుస్సా దర్శకత్వంలో 105 మినిట్స్ మూవీ మోషన్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.. రుద్రాంశ్ సెల్యులాయిడ్స్, మాంక్ ఫిలిమ్స్ సంయుక్తంఆ బొమ్మక్ శివ నిర్మాత గా నిర్మిస్తున్నారు. ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా సింగిల్ షాట్ సింగిల్‌క్యారెక్టర్ మూవీగా ఈసినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. మోషన్ పోస్టర్‌లో రక్తపు గాయాలతో కుర్చీలోకూర్చున్న హన్సిక ఒక ఇంటెన్సిఫైడన లుక్‌తో కన్పిస్తోంది.. శ్యాంసిఎస్ సంగీతం అంది



స్తున్నారు. రిలీజ్ అయిన మోషన్ పోస్టర్ మూవీ పైన అంచనాలను పెంచేసింది.. హన్సిక ఇంతకుముందు ఎన్నడూ కన్పించని గెటప్‌లో చాలా కొత్తగా కన్పించింది. హీరోయిన్ ఓరియెంటెడ్ రోల్ అందులోనూ ఇలాంటి ఒక డిఫరెంట్ రోల్ చేయటం హన్సికకు ఇదే మొదటిసారి.. మాంక్ మరియు పనోరమ స్టూడియోస్ సంయుక్తంగా డిస్ట్రిబ్యూట్ చేస్తున్న ఈసినిమా జనవరి 26న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..

# ఇంటెన్స్ కంటెంట్‌తో ఫ్యామిలీ డ్రామా

దేవ్, ప్రియచౌహాన్, సరిత ప్రధాన పాత్రల్లో ప్రేమ పిసాసి ఫేం మురళి రామస్వామి దర్శకత్వంలో రూపొందిన చిత్రం దీనమ్మ జీవితం.. వై.మురళీకృష్ణ. వై.వెంకటలక్ష్మి, డి.దివ్య సంతోషి, బి.సోనియా నిర్మించారు. జనవరి 5న ఈచిత్రం థియేటర్లలో విడుదల కానుంది. ఈనేపథ్యంలో యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌నునిర్వహించింది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను దర్శకుడు మురళి రామ



స్వామి ఆవిష్కరించి మాట్లాడారు.. ఈచిత్రం ఫ్యామిలీ డ్రామాగా ఉంటుందన్నారు. చాలా డిఫరెంట్ కంటెంట్‌తో వస్తున్న చిత్రమన్నారు.. మలయాళం, తమిళ పరిశ్రమలే కాదు తెలుగులో కంటెంట్‌తో సినిమా చెప్పగలరని, నిరూపించే చిత్రమన్నారు. ఈసినిమా కోసం నా ఫ్యామిలీ చాలా సపోర్ట్‌చేసిందన్నారు. దేవ్ అద్భుతంగా నటించాడని, నటీనటులంతా చక్కటి ప్రతిభ చూపారన్నారు. జనవరి 5న సినిమా రాబోతోందని అన్నారు.. తప్పకుండా అందరూ థియేటర్లలో చూసి ఆనందించాలని అన్నారు.దేవ్ మాట్లాడుతూ, టీం అంతా కష్టపడి పనిచేశామన్నారు. దర్శకుడు రామస్వామిగారు తనను చక్కగా తీర్చిదిద్దారన్నారు. నిర్మాతలు ఎక్కడా రాజీపడకుండా ఈచిత్రాన్ని నిర్మించినట్టు తెలిపారు. కార్యక్రమంలోప్రియా చౌహాన్, తదితరులు మాట్లాడారు.

# అంతరిక్ష పరిశోధనల్లో సత్తాచాటి ..

జాబిల్లి కలను నిజం చేశారు.. ఆదిత్యుడిపై అభిమానం చాటుకున్నారు. అంగారకుని అంతరంగాన్ని శోధించారు. అంతరిక్ష పరిశోధనల్లో మన సత్తాచాటి ప్రపంచదేశాల్లో భారత్ స్థానాన్ని అగ్రపథాన నిలిపిన గొప్పతనం మహిళా శాస్త్రవేత్తలదే !

2023 స్త్రీ శక్తి



నిగర్

**ఆదిత్యకు రథసారథి ....** ప్రతిష్ఠాత్మక ఆదిత్య-ఎల్-1 ప్రాజెక్టుకి డైరెక్టర్‌గా వ్యవహరించిన నిగర్ షాజీ.. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చారు. సొంతూరు తమిళనాడులోలని సెంగోట. మదురై కామరాజ్ విశ్వవిద్యాలయం నుంచి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ లో ఇంజినీరింగ్ చేశారు. ఇస్రోలో 1987లో తన ఉద్యోగ ప్రస్థానాన్ని మొదలు పెట్టారు నిగర్. బెంగళూరులోని యూఆర్‌రావు శాటిలైట్ సెంటర్‌లో వివిధ హోదాల్లో పనిచేస్తూ.. ఆదిత్య-ఎల్ 1 ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్నారు. అంతకు ముందు రిమోట్ సెన్సింగ్, కమ్యూనికేషన్ అండ్ ఇంటర్ ప్లానెటరీ ఉపగ్రహాల రూపకల్పనలో వివిధ హోదాల్లో భాగస్వాములయ్యారు. 'ఈ రంగంలో అడుగడుగునా సవాళ్లుంటాయి. కానీ ఇష్టం ముందు ఇవి కష్టంగా అనిపించవు' అంటారు నిగర్ .



కల్పన.

**చంద్రయాన్-3లో మన కల్పన..** చంద్రయాన్-3 ప్రాజెక్టని ముందుండి నడిపించారు కల్పన. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని తడుకు ఆమె స్వస్థలం. మద్రాసు విశ్వ విద్యాలయంలో బిటెక్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్‌లో ఇంజినీరింగ్ చదివిన కల్పన చంద్రయాన్-2 ప్రాజెక్టు సహా పలు కీలక ప్రాజెక్టులకు తన సేవలు అందించారు. చంద్రయాన్-3 ప్రాజెక్టుకి అసోసియేట్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా వ్యవహరించారు. 'ఈ రోజున్న సవాల్ మరుసటి రోజు ఉండేది కాదు. మరో కొత్త సవాల్ మా కోసం ఎదురుచూస్తుండేది. వాటికి పరిష్కారం కావాలంటే ఎంతో అంకితభావంతో పనిచేయాల్సిందే. అందుకే గడియారాన్ని చూడకుండా పనిచేసిన రోజులు న్నాయి. అనే కల్పన చంద్రయాన్ 3 విజయంతో ఎంతోమంది ఆడపిల్లల్లో అంతరిక్ష పరిశోధనలపట్ల స్ఫూర్తిని నింపారు.

**అందరూ కాదన్నా.. సాధించింది..** అంగారక గ్రహంపై మానవ నివాసయోగ్యతను అంచనా వేయ డానిక ఇనాసా ప్రయోగాలు చేస్తోంది. అందులో భాగంగా దానిపై రోవర్‌ను నడపనున్న తొలి భారతీయురాలిగా చరిత్రకెక్కింది అక్షతా కృష్ణమూర్తి. 'ప్రిజర్వెన్స్ రోవర్ ద్వారా అక్కడి శాంపిళ్లను భూమి మీదకు తెప్పించడం ఇప్పుడు అక్షర బాధ్యత. తనది బెంగళూరు 13 ఏళ్ల క్రితం నాసాలో పని చేయాలన్న చిన్ననాటి కలను వెంటపెట్టుకొని అమెరికా చేరింది. తన కలను చేరుకోవడం అంత సులువు కాదని కొన్నాళ్లకే అర్థమైంది. మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో చదివితే అవకాశముంటుందంటే దానిలో సీటు సంపాదించింది. ఏరోనాటిక్స్ అండ్ ఆస్ట్రో నాటిక్స్‌లో పిహెచ్‌డి చేసింది. అనుకున్నట్టుగానే 2020లో కొలువు సాధించింది. సైంటిస్ట్‌గా ఆమె చూపిన ప్రతిభకు నిదర్శనమే ఈ రోవర్‌ను నడిపే అవకాశం.



అక్షతా

**విక్రమ్‌ని నడిపించి...** ఓషన్‌శాట్-2, మంగళయాన్, చంద్రయాన్-2 ఉపగ్రహాలనలకి పనిచేసిన అనుభవమే ఎంవి రూపకి చంద్రయాన్ 3కీ డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పనిచేసే అవకాశం కల్పించింది. పుట్టి, పెరిగింది మైసూరులో. జైచామ రాజేంద్ర కాలేజ్‌లో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ లో ఇంజినీరింగ్ చేసి, కంప్యూటర్ సైన్స్‌లో ఎంటెక్ చేశారు. కోకో, ఈతల్లో జాతీయ స్థాయి క్రీడాకారిణి, స్పేస్ క్రాఫ్ట్ కంట్రోలర్ డివిజన్‌లో సైంటిస్ట్‌గా బెంగళూరు ఇస్రోలో తన ప్రస్థానం మొదలు పెట్టారు. శాటిలైట్ లాంచ్ అయ్యాక అది ఎన్నేళ్లు అంతరిక్షంలో ఉంటే అన్నేళ్లు దానిని గమనిస్తూ.. అదిచ్చే డేటా ఆధారంగా నివేదికలు తయారు చేస్తారు రూపజ. విక్రమ్, ప్రజ్ఞాన్ రోవర్‌లకూ ఆపరేషన్ డైరెక్టర్‌గా చేశారీమె.



రూప

**ఫ్రాన్స్ పురస్కారం....** ఇస్రో టాప్ ఇంజినీర్‌లలో ఒకరైన వీఆర్ లలితాంబిక ఈ ఏడాది అత్యున్నత ఫ్రెంచ్ పౌర పురస్కారం 'ది లెజియన్ డి ఆనర్ ఆఫ్ ఫ్రాన్స్'ను అందున్నారు. ఫ్రాన్స్, మన దేశాల మధ్య అంతరిక్ష సహకారాన్ని పెంపొందించడంలో చేసిన విశేష కృషికి ఈ అవార్డుని అందుకున్నారు. ఇస్రోలో.. డైరెక్టరేట్ ఆఫ్ హ్యూమన్ స్పేస్ ఫ్లైట్ ప్రోగామ్‌కి డైరెక్టర్‌గా పనిచేశారామె. కేరళలోని తిరువనంతపురం లలితాంబిక స్వస్థలం. 1998లో తిరువనంతపురంలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్‌లో చేరారు. మొదట్లో చాలా వైఫల్యాలు ఎదుర్కొన్నాం.కానీ ప్రతి ఫెయిల్యూర్ కొత్త పాఠం నేర్పేది. ప్రతి విజయం కొత్త శక్తిని ఇచ్చేది' అంటారు లలిత. స్త్రీ, పురుషులను వేరు వేరుగా చూసే సంస్కృతి ఇస్రోలో కనిపించదు. అదే తన విజయానికి కారణం అంటారామె. ❑



లలితాంబిక

# 15వ పాశురం



ఎల్లే! ఇళంకిళియే! ఇన్న మురంగుదియో,
శిల్లెన్ఱళై యేన్మిన్ నంగైమీర్! పోదరుకిన్ఱేన్
వల్లై ఉన్‌కట్టు రైకళ్ పండేయున్
వాయరితుమ్
వల్లీర్‌కళ్ నీంగళే నానేదా నాయిడుగ
వల్లైనీపోదాయ్! ఉనక్కెన్న వేఱుడైయై
ఎల్లారుమ్ పోన్దారో? పోన్దార్ పోన్దెణ్ణిక్కొళ్
వల్లా నై కొన్ఱానై మాత్తారై మాత్తళిక్క
వల్లానై, మాయనై ప్పాడేలో రెమ్బావాయ్॥

**పదిహేనవ పాట**

లే చిలుక పలుకులా ఓ చిన్నదానా!
లేచిరాకున్నావు ఇది నీకు తగునా?

## తిరుప్పావై

ఉన్న ఉదుటున లేప కారణంబేమి?
లేచి వచ్చి నేను చేయునది ఏమి?
కువలయా పీడమును కూల్చివేసినవాని,
కంసాది రాక్షసుల కాలరాసినవాని,
పలుకు పలుకున చిలుక పలుకు చున్నట్లు
తేనె బలుకుచున్నట్లు, మధుర మధురముగ
పరమాత్మ లీలలు పాడి వినిపించు
పడుచులందరు వచ్చిరి పరిగణించు.

**భావం:** లోనిగోపికకు, వెలుపలి గోపికల మధ్య ఈవిధముగా సంవాదము జరుగు తున్నది. వె.గో: ఓ లేత చిలుక వంటి కంఠ మాధుర్యము కలదానా ఇంకను నిదురించు చున్నావా?లో.గో: సమర్థులయిన గోపికలారా, గొడవ చేయకండి, నేను వస్తున్నాను కదా!వె.గో: నీవు చాలా నేర్పు కలదానవు. మాటలలో నైపుణ్యం ఉంది. కాఠిన్యమూ ఉంది. లో.గో: మీరే మంచివారు. సరే. నేను కఠినురాలను.వె.గో: నీ ప్రత్యేకత ఏంటట? ఒకదానవే ఉంటావేంటి? తొందరగా రా!లో.గో: అందరు వచ్చారా?వె.గో: వచ్చారు లేవోయి. కావాలంటే లెక్కించుకో.లో.గో: సరే, నే వచ్చి ఏం చేయాలో చెప్పండి. వె.గో: బలిష్టమగు కువలయా పీడనమను ఏనుగును చంపినవాడు, శత్రువుల దర్పము అణిచినవాడు, మాయావి అయిన కృష్ణుని కీర్తిని గానము చేయుదము రావమ్మా!

**ఫలం:** పరిపూర్ణ జ్ఞానం కలుగుతుంది.

# న్యూ ఇయర్ షాపింగ్‌కు వెళుతున్నారా?

**కొత్త సంవత్సరం వస్తోంది.. ఏదన్నా కొందామని షాపింగ్‌కి బయలుదేరారా? అయితే ఈ విషయాలను గుర్తు పెట్టుకోవాల్సిందే..**

వంటింటి వస్తువులు, గ్యాడ్జెట్లపై న్యూ ఇయర్ డిస్కౌంట్‌లు ఊరిస్తుంటే.. కొనకుండా ఎలా ఉంటాం? కొనడం తప్పుకాదు. కానీ అది మన బడ్జెట్‌లోనే ఉండటం తప్పనిసరి. లేదంటే లోటు బడ్జెట్‌తో అప్పు చేయాల్సిన పరిస్థితి వస్తుంది. ఈ సమస్య రాకుండా ఉండాలంటే మార్కెట్‌కు వెళ్లే ముందే అత్యవసరమైనవి. రాయితీలున్నవాటికి మాత్రమే ప్రధాన్యతనివ్వాలి. దీంతోపాటు నాణ్యతకూ పెద్దపీట వేస్తే కొన్న వస్తువూ.. ఎక్కువకాలంల మన్నుతుంది. మనం పెట్టిన ఖర్చుకు అర్థం ఉంటుంది.



**ఎదుటివారిని చూసి...** స్నేహితులు, పక్కింటి వాళ్లు కొన్నారని మనం షాపింగ్ చేయా కూడదు. ఆ వస్తువులు మనకెంత అవసరమో ఆలోచించుకోవాలి. మనవద్ద ఉన్న వస్తువు బాగానే పనిచేస్తుంటే దాని స్థానంలో మరొక వసుతవును తేవాలి అనుకోకూడదు. అది డబ్బు వృథా చేయడమే అవుతుంది. అలాగే ఇతరులవద్ద ప్రదర్శించడానికి తాహతుకు మించి షాపింగ్ చేయడం అసలే మంచిది కాదు. షాపింగ్‌కు బదులు స్నేహితులు, బంధువులతో కలిసి గెట్‌టుగెదర్ ప్రణాళిక చేస్తే ఆ సంతోషం పదికాలాలపాటు గుర్తుంటుంది. డబ్బూ మిగులుతుంది.

**ప్రణాళిగా...** మన ఆర్థిక పరిస్థితి తగినట్లుగా ఓ లిస్ట్ తయారుచేసుకోండి. వాటిలో కూడా అత్యవసరం అనుకున్న వాటితో మరో జాబితా తయారుచేసుకోండి. క్రెడిట్‌కార్డు వినియోగించానుకొంటే రివార్డ్ పాయింట్స్ ఉన్నాయేమో చెక్ చేసుకోవాలి. క్యాష్‌బ్యాక్ సౌకర్యాన్ని వినియోగించుకొంటే అనుకున్న బడ్జెట్‌లో షాపింగ్ పూర్తవుతుంది. అలాగే డిస్కౌంట్‌ను లెక్కలోకి తీసుకుంటూ తక్కువ ధరకొస్తుందని చవకబారు వస్తువులు తీసుకోకూడదు. నాణ్యతనూ దృష్టిలో ఉంచుకోవాలి. షాపింగ్‌కు వెళ్లేముందు కచ్చితంగా బడ్జెట్‌నిర్ణయించుకోవడమే కాదు. దాన్ని దాటకుండా ఉండటానికి ప్రయత్నిస్తే చాలు. అప్పు లేకుండా కొత్త సంవత్సరాన్ని సంతోషంగా ఆహ్వానించొచ్చు. ❑

# న్యూఇయర్ కేక్స్

న్యూఇయర్ అనగానే కేక్సే గుర్తొస్తాయి. నోరూరించే కేక్ లేకుండా క్రిస్మస్ పూర్తి కాదు. అయితే బయట ఎన్ని రకాల కేక్స్ అందుబాటులో ఉన్నా, కొంతమందికి మాత్రం ఇంట్లో స్వయంగా కేక్ తయారు చేయకపోతే ఏదో వెలితిగా అనిపిస్తుంది. అలాంటివారి కోసమే ఈ వెరైటీ కేక్స్.

## ఎగ్‌నాగ్ కేక్



**కావాల్సినవి :** వెన్న-అరకప్పు, చక్కెర-ఒకటింపావు కప్పు, గుడ్లు-మూడు, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్- అర టీస్పూన్, మైదా-రెండు కప్పులు, ఉప్పు-టీస్పూన్, ఎగ్‌నాగ్ (మార్కెట్లో దొరుకుతుంది)- కప్పు.

**ఫ్రాస్టింగ్ కోసం :** మైదా-పావు కప్పు, ఉప్పు-చిటికెడు, ఎగ్‌నాగ్-ఒకటిన్నర కప్పులు, వెన్న-కప్పు, చక్కెర-ఒకటిన్నర కప్పులు, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్-ఒకటిన్నర టీస్పూన్, రెడ్ జెల్ ఫుడ్ కలర్ - 3-4 చుక్కలు (ఆప్షనల్).

ముందుగా ఎగ్‌నాగ్ ఎలా తయారు చేయాలో చూద్దాం..

**కావాల్సినవి :** గుడ్లు-నాలుగు (తెల్లసొన, పచ్చసొన వేరుచేసి పెట్టుకోవాలి) , చక్కెర-ముప్పావు కప్పు, పాలు-అరలీటర్, హెవీ క్రీం-కప్పు, రమ్-100 ఎంఎల్, జాజికాయ పొడి- టీస్పూన్, దాల్చిన చెక్కపొడి-కొద్దిగా

**తయారీ :** ముందుగా పచ్చసొనలను తీసుకొని బీట్ చేసుకొని, అందులో ముప్పావు కప్పు చక్కెర కొద్దికొద్దిగా వేస్తూ కరిగిపోయేవరకూ బీట్ చేసుకోవాలి. అందులో పాలు, క్రీం, రమ్, జాజికాయ పొడి, దాల్చిన చెక్క పొడి కలుపుకోవాలి. ఇప్పుడు మరో బౌల్‌లో ఎగ్ వైట్స్ తీసుకొని బీట్ చేసుకోవాలి. టేబుల్ స్పూన్ చక్కెర వేసి అది కరిగే వరకు బీట్ చేసుకోవాలి. ఇందాక తయారుచేసుకున్న మిశ్రమంలో ఈ ఎగ్‌వైట్స్‌ని కూడా కలుపుకొని ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి. అంతే.. ఎగ్‌నాగ్ రెడీ.

**ఎగ్‌నాగ్ కేక్ తయారీ :...** ముందుగా ఒక గిన్నెలో మైదా, బేకింగ్ పౌడర్, ఉప్పు వేసి కలుపుకోవాలి. ఇప్పుడు మరొక వెడల్పాటి గిన్నెలో వెన్న. చక్కెరను వేసి కలుపుకోవాలి. గుడ్లను ఒక్కొక్కటిగా వేసుకుంటూ బాగా బీట్ చేసుకొని, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్, రన్ ఎక్స్‌ట్రాక్ట్‌లను వేసి కలుపుకోవాలి. దీనిలో మైదా మిశ్రమం, వ్‌నాగ్ కొద్దికొద్దిగా వేసుకుంటూ కలుపుకోవాలి. ఈ కేక్ మిశ్రమాన్ని బేకింగ్ ప్యాన్‌లో వేసి అవెన్‌లో 350 డిగ్రీల ఫారన్‌హీట్ వద్ద 25-30 నిమిషాల పాటు బేక్ చేసుకోవాలి. కేక్‌ను టూత్‌పిక్‌తో చెక్ చేశాక బయటకు తీసి చల్లారనివ్వాలి. ఇప్పుడు ఫ్రాస్టింగ్ కోసం ఒక ప్యాన్‌లో మైదా, ఉప్పు, ఎగ్‌నాగ్ వేసి సన్నని మంట మీద కలుపుకోవాలి. ఇది కాస్త ఉడికి చిక్కబడ్డాక స్టవ్ ఆఫ్ చేసిచల్లారనివ్వాలి. ఇప్పుడు ఇంకొక గిన్నెలో వెన్న, చెక్కరను బాగా కలుపుకొని వెనీలా ఎక్స్‌ట్రాక్ట్, చల్లబడ్డ ఎగ్‌నాగ్ మిశ్రమాన్ని వేసి బాగా కలుపుకోవాలి. చివరిగా ఫుడ్ కలర్ వేసికలుపుకంటే ఫ్రాస్టింగ్ రెడీ. ఈ ఫ్రాస్టింగ్‌ను బేక్ చేసుకున్న కేక్ పైభాగం మొత్తం అప్లై చేసుకుంటే సరి. క్రిస్మస్ స్పెషల్ ఎగ్‌నాగ్ కేక్ సిద్ధం.

## ఫ్లోర్‌లెస్ చాక్లెట్ కేక్

**కావాల్సినవి :** డార్క్ చాక్లెట్-200 గ్రాములు, వెన్న-200 గ్రాములు, కాఫీపొడి-టీస్పూన్, గుడ్లు - ఆరు, చక్కెర-250 గ్రాములు, కోకోవా పౌడర్-100 గ్రాములు, ఉప్పు-చిటికెడు, స్ట్రాబెర్రీలు-5-10



**తయారీ :....** ముందుగా అవెన్‌ను 160 డిగ్రీల వద్ద ప్రిహీట్ చేసుకోవాలి. ఆ తర్వాత స్టవ్‌పై ఒక ప్యాన్‌లో డార్క చాక్లెట్, వెన్నను కలిపి కరిగించుకోవాలి. ఇప్పుడు కాఫీ పొడి వేసి బాగా కలుపుకొని చల్లారనివ్వాలి. గుడ్లని పగలగొట్టి తెల్లసొనని, పచ్చసొనని వేరువేరు గిన్నెల్లో పెట్టుకోవాలి. ముందుగా అవెన్‌ను 160 డిగ్రీల వద్ద ప్రిహీట్ చేసుకోవాలి. ఆ తర్వాత స్టవ్‌పైఉ ఒక ప్యాన్‌లో డార్క్ చాక్లెట్, వెనన్నను కలిపి కరిగించుకోవాలి. ఇప్పుడు కాఫీ పొడి వేసి బాగా కలుపుకొని చల్లారనివ్వాలి. గుడ్లని పగలగొట్టి తెల్లసొనని, పచ్చసొనని వేరువేరు గిన్నెల్లో పెట్టుకోవాలి. ఇప్పుడు గుడ్ల తెల్లసొనని బాగా బీట్ చేసుకొని పక్కన పెట్టుకోవాలి. ఆపై గుడ్ల పచ్చసొనని, చక్కెరను కలిపి 5-10 నిమిషాల పాటు బాగా గిలక్కొట్టాలి. ఇందులో ఉప్పు, ముప్పావు భాగం కొకోవా పౌడర్‌వేసి కలుపుకోవాలి. దీనిలో ముందుగా కరిగించుకొన్న చాక్లెట్, వెన్న మిశ్రమం వేసి 5 నిమిషాల పాటు కలపాలి. చివరిగా, బీట్ చేసుకున్న గుడ్ల తెల్లసొనను ఇందులో వేసి బాగా కలుపుకొని, బేకింగ్ ట్రేలోకి పోసి 50-60 నిమిషాల వరకు అవెన్‌లో బేక్ చేసుకోవాలి. ఇప్పుడు కేక్‌ను అవెన్‌లో నుంచి బయటకు తీసి చల్లార్చుకొని మిగిలిన కొకోవా పౌడర్‌ను కేక్‌పై చల్లుకొని, స్ట్రాబెర్రీలతో గార్నిష్ చేసుకుంటే సరి. యమ్మీ ఫ్లోర్‌లెస్ చాక్లెట్ కేక్ రెడీ. ఇందులో ఎలాంటి పిండీ కలపకపోవడం దీని ప్రత్యేకత.

## ఇటాలియన్ క్రీమ్ కేక్ ...



**కావాల్సినవి :** మజ్జిగ-కప్పు, బేకింగ్‌సోడా-టీస్పూన్, వెన్న-కప్పు, చక్కెర-రెండు కప్పులు, గుడ్లు- అయిదు, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్-టీస్పూన్, కోకోనట్ ఫ్లేక్స్ (సూపర్ మార్కెట్‌లో దొరుకుతాయి)-కప్పు, మైదా-రెండు కప్పులు, బేకింగ్ పౌడర్-టీస్పూన్, బేకింగ్ ప్యాన్లు-మూడు.

**ఫ్రాస్టింగ్ కోసం ...**క్రీం చీజ్ - కప్పు, వెన్న-అర కప్పు, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్-టీస్పూన్, విప్డ్ క్రీం (సూపర్ మార్కెట్‌లో దొరుకుతుంది)-రెండు టేబుల్ స్పూన్లు, చక్కెరపొడి - నాలుగు కప్పులు, తరిగిన వాల్‌నట్స్-అర కప్పు, స్వీటెన్డ్ కోకోనట్ ఫ్లేక్స్ (సూపర్ మార్కెట్‌లో దొరుకుతాయి)-కప్పు.

**తయారీ :..** ముందుగా అవెన్‌ను 350 డిగ్రీల ఫారన్‌హీట్‌కు ప్రిహీట్ చేసుకోవాలి. ఒక గిన్నెలో మజ్జిగ, బేకింగ్ సోడాని కలుపుకొని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక పెద్ద వెడల్పాటి గిన్నెలో వెన్న, చక్కెర వేసి బాగా కలుపుకొని, గుడ్లు ఒకొక్కటిగా వేసుకొని ఆగా కలుపుకోవాలి. తరువాత వెనీలా ఎక్స్‌ట్రాక్ట్, కోకోనట్ ఫ్లేక్స్, బేకింగ్ పౌడర్, మైదా, మజ్జిగ వేసి ఉండల్లేకుండా కలుపుకోవాలి. ఇప్పుడు బేకింగ్ ప్యాన్లను కొద్దిగా వెన్నతో గ్రీజ్ చేసుకొని, ఈ కేక్ మిశ్రమాన్ని అన్నిట్లోనూ సమానంగా పోసుకొని, అవెన్‌లో 30-35 నిమిషాల పాటు బేక్ చేసుకోవాలి. టూత్‌పిక్‌తో గుచ్చితే కేక్ మిశ్రమం అంటుకోకుండా వస్తే, కేక్ తయారైనట్లే ఇప్పుడు కేక్స్‌ను అవెన్‌లో నుంచి బయటకు తీసి చల్లార్చుకోవాలి. ఈలోపు ఫ్రాస్టింగ్ తయారుచేసుకోవాలి. దీనికోసం, క్రీం, చీజ్, వెన్న, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్, విప్డ్ క్రీం, పొడిగా చేసిన చక్కెర వేసి బాగా మృదువుగా కలుపుకోవాలి. తరువాత తరిగిన వాల్‌నట్స్, స్వీటెన్డ్ కోకొనట్ ఫ్లేక్స్ వేసి కలుపుకొంటే ఫ్రాస్టింగ్ క్రీం సిద్ధం. ఇప్పుడు ఒక కేక్‌ను ప్లేట్‌లోకి తీసుకొని తయారుచేసుకున్న క్రీంను కేక్‌పై అప్లై చేసుకోవాలి. దీనిపై మరో కేక్‌ను పెట్టుకొని క్రీంను అప్లై చేసుకొని, దీనిపై మూడో కేక్‌ను పెట్టి క్రీంను కేక్ అన్నివైపులా గార్నిష్ చేసుకోవాలి. అంతే ఎంతో రుచికరమైన ఇటాలియన్ క్రీమ్ కేక్ రెడీ.

## వెనీలా బన్ట్ కేక్



**కావాల్సినవి :** వెన్న-మూడు కప్పులు, చక్కెర-రెండు కప్పులు, గుడ్లు - నాలుగు, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్-టేబుల్ స్పూన్, ఆల్మండ్ ఎక్స్‌ట్రాక్ట్-అర టీస్పూన్, మైదా - మూడు కప్పులు, కార్న్‌స్టార్చ్-ఆరు టేబుల్ స్పూన్లు, బేకింగ్ పౌడర్-రెండు టీస్పూన్లు, ఉప్పు-చిటికెడు, పాలు-కప్పు, బన్ట్ ప్యాన్ 'ఇదొక కేక్ ప్యాన్, మార్కెట్‌లో దొరుకుతుంది) కేక్‌పై గ్లేజ్ కోసం : చక్కెరపొడి-రెండున్నర కప్పులు, పాలు - 5 టేబుల్ స్పూన్లు, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్ - అర టీస్పూన్, ఉప్పు-చిటికెడు.

**తయారీ :** ముందుగా అవెన్‌ను 350 డిగ్రీల ఫారన్‌హీట్‌కు ప్రిహీట్ చేసుకోవాలి. ఒక వెడల్పాటీ గిన్నెల మైదా, కార్న్‌స్టార్చ్, బేకింగ్ పౌడర్, ఉప్పు వేసికలుపుకోవాలి. ఇప్పుడు మరొక గిన్నెలో వెన్న, చక్కెర వేసి బాగా కలుపుకొని, గుడ్లు ఒక్కొక్కటిగా వేసికలపాలి. ఆపై, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్, ఆల్మండ్ ఎక్స్‌ట్రాక్ట్, మైదా మిశ్రమం, పాలు వేసిఉండల్లేకుండా కలుపుకోవాలి. ఈ కేక్ మిశ్రమాన్ని బన్ట్ ప్యాన్‌లో వేసుకొని గంట పాటు బేక్ చేసుకోవాలి ఈ ఒప్పు కేక్‌పై గ్లేజ్‌ను సిద్ధం చేసుకోవాలి. ఒక గిన్నెలో చక్కెర పొడి, పాలు, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్, ఉప్పు వేసి బాగా కలుపుకొంటే గ్లేజ్ సిద్ధం. ఇప్పుడు తయారు చేసుకున్న కేక్‌ను బయటకు తీసి దానిపై ఈ గ్లేజ్‌ను పోసుకుంటే సరి. నోరూరించే వెనీలా బన్ట్ కేక్ సిద్ధం. హ్యాపి న్యూఇయర్. ❑

# ముత్యాల ముగ్గు



2. 12 చుక్కలు సరి చుక్క
2 వచ్చే వరకు




జె. అర్చన,
హైద్రాబాద్

**ముగ్గులకు ఆహ్వానం....** మా చిరునామా:
ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్,
లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.
మెయిల్: cheli@vaartha.com



శాంతి కుమారి
హైద్రాబాద్



17 చుక్కలు
3 వరుసలు
ఇటు అటు వదిలి
3 వరకు

# విరిగిన పాలతో..

- సాధారణంగా చపాతీ పిండిలో నీళ్లు కలుపుతాం. ఈ సారి విరిగిన పాల నుంచి తీసిన నీటిని కలిపితే చపాతీలు చక్కగా వస్తాయి. రుచిగానూ ఉంటాయి.
- కూరగాయలు వండేటప్పుడు సూప్ కోసం విరిగిన పాలలోని నీళ్లను వాడవచ్చు. ఈ నీళ్లతో కూడ చేస్తే కూ రుచిగా ఉంటుంది. అలానే పప్పుదినుసులు వండినప్పుడు ఈ నీళ్లు పోస్తే కూర టేస్టీగా వస్తుంది.
- విరిగిన పాలలోని నీటిలో కొద్దిగా వెచ్చని నీళ్లు కలపాలి. ఈ నీటిని అన్నం వండేందుకు ఉపయోగిస్తే అన్నంలో పోషకాలు, ప్రొటీన్లు చేరతాయి. అన్నం రుచీ పెరుగుతుంది. అంతేకాదు విరిగిన పాల నీటిని వాడితే నూడిల్స్ టేస్టీగా వస్తాయి. ❑

# రెండోటెస్ట్‌లో పరీక్షకు టీమిండియా రె'ఢీ'



**కేప్‌టౌన్:** దక్షిణాఫ్రికాతో తొలిటెస్ట్‌లో ఓటమి చవిచూసిన టీమిండియా రెండోటెస్ట్‌లో ధీటుగా జవాబిచ్చేందుకు సిద్ధం అవుతోంది. ఈ సిరీస్ లోని చివరిమ్యాచ్‌కు సిద్ధం అయింది. మూడోతేదీ జరిగే రెండో టెస్ట్‌లో ఆతిథ్యజట్టుతో అమీతుమీ తేల్చుకోవాలనిచూస్తోంది. ఘోరపరాజయంతో ఈ ఏడాదిని ముగించిన టీమిండియా రెండోటెస్ట్‌లోభారీ విజయం సాధించి కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలనే పట్టుదలతో ఉంది. బ్యాటింగ్, బౌలింగ్‌లో విఫలం అయిన యువపేసర్లు ప్రసిద్‌కృష్ణ, శార్దూల్‌ఠాకూర్‌లపై వేటు వేసేందుకు సిద్ధం అవుతోంది.

ప్రసిద్‌కృష్ణ స్థానంలోముకేష్‌కుమార్‌ను తీసుకుంటున్నారు. ఠాకూర్‌ప్లేస్‌లో ఆవేశ్‌ఖాన్‌ను ఆడించే ఛాన్స్ ఉంది. ఇక మహనమద్‌షమీ స్థానంలో ఆవేశ్‌ఖాన్‌నున జట్టులోకి తీసుకున్నట్లు బిసిసిఐ ప్రకటించింది. బ్యాటింగ్ డెప్త్‌కోసం ఠాకూర్‌ను ఆడిస్తే ముఖేష్, ఆవేశ్ ఎవరో ఒకరు బెంచ్‌కు పరిమితం అవుతారు. ఫిట్‌నెస్ సమస్యలతో చివరి నిమిషంలో జట్టుకు దూరం అయిన రవీంద్ర జడేజా కేప్‌టౌన్ టెస్ట్‌తో రీ ఎంట్రీ అవుతున్నాడు.

దాంతో అశ్విన్‌ను తుదిజట్టునుంచి తప్పించే అవకాశం లేకపోలేదు. ఓపెనర్లుగా రోహిత్‌శర్మ, యశస్విజైస్వాల్‌లు వస్తారు. శుభ్‌మన్‌గిల్ ఫస్ట్‌డౌన్‌లో వస్తాడు. పుజారాలోటును గిల్ తీర్చలేకపోతున్నాడు. నాలుగోస్థానంలో కోహ్లీఐదోస్థానంలో శ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్‌చేస్తారు. ఇక పేసర్లపరంగా టీమిండియా నలుగురితో వస్తోంది. బుమ్రా, పసిరాజ్‌కు అండగా ముఖేష్‌కుమార్; శార్దూల్‌ఠాకూర్‌పేస్ బాధ్యతలు తీసుకుంటారు. దక్షిణాఫ్రికాతో రరెండోటెస్టులో రోహిత్‌శర్మ, యశస్విజైస్వాల్, శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజా, శార్దూల్‌ఠాకూర్ ఆవేశ్‌ఖాన్, జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌సిరాజ్, ముకేష్‌కుమార్‌లు ఉంటారు.



## రెండో టెస్ట్‌కు గెరాల్డ్ కోయెట్జీ దూరం

**కేప్‌టౌన్:** భారత్‌తో తొలిటెస్ట్‌లో విజయం సాధించి మంచి జోష్‌మీదున్న దక్షిణాఫ్రికాజట్టుకు షాక్ తగిలింది. రెండో టెస్టుకు ఆజట్టుయువపేసర్ 213 ఏళ్ల గెరాల్డ్ కొయెట్జీ దూరం అయ్యాడు. గాయం కారణంగా గెరాల్డ్ దూరం అవుతున్నట్లుక్రికెట్‌బోర్డుప్రకటించింది. తొలిటెస్టులో రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్‌చేస్తూ కొయెట్జీ గాయపడ్డాడు. గజ్జలభాగంలో వాపురావడంతో ఆతడు రెండో ఇన్నింగ్స్‌లో కేవలం ఐదు ఓవర్లు మాత్రమేవేసాడు. మళ్లీగ్రౌండ్‌లోకి రాలేదు. మ్యాచ్ అనంతరం నిర్వహించిన పరీక్షల్లోగాయం తీవ్రత ఎక్కువ ఉందని నిర్ధారించడంతో ఆతనికి రెస్ట్ ఇవ్వాలనినిర్ణయించారు. అయితే ఆతనిస్థానంలో మరొకరిని తీసుకోలేదు. ఇప్పటికే గాయం కారణంగా రెగ్యులర్ కెప్టెన్ టెంబా బవుమా అందుబాటులోకి రాకపోవచ్చని తేలింది. కెరీర్‌లో చివరి టెస్ట్‌మ్యాచ్ ఆడుతున్న డీన్ ఎల్గార్‌కు దక్షిణాఫ్రికా క్రికెట్‌బోర్డు కెప్టెన్సీ పగ్గాలిచ్చింది. ఆతనికి గ్రాండ్‌గా వీడ్కోలు పలకాలనికూడా దక్షిణాఫ్రికా బోర్డు నిర్ణయించింది.

## కర్తవ్యపథ్‌లో అవార్డులు వదిలేసిన వినేశ్‌ఫొగట్



**న్యూఢిల్లీ:** భారత మహిళా రెజ్లర్ వినేశ్‌ఫొగట్ అన్నట్లుగానే తనకు వచ్చి, జాతీయ క్రీడా అవార్డులను వెనక్కి ఇచ్చేసారు. శనివారం వినేశ్ ఢిల్లీలోని కర్తవ్యపథ్ మార్గంలో అర్జున అవార్డు, ఖేల్‌రత్న అవార్డులను వదిలేసి వెళ్లారు. తొలుత వినేశ్ తన అవార్డులను ప్రధాని కార్యాలయం ముందు వదిలిపెట్టేందుకు ప్రయత్నించారు. అయితే కర్తవ్యపథ్‌మార్గం వద్ద ఆమెను పోలీసులు అడ్డుకున్నారు. దీనితో వినేశ్ అవార్డులను కర్తవ్యపథ్ మార్గంలో విడిచివెళ్లారు. బజరంగ్‌పూనియా కూడా తన పద్మశ్రీ అవార్డును వెనక్కి ఇచ్చేసాడు. కర్తవ్యపథ్ మార్గంలోనే తనకు వచ్చిన అవార్డును వదిలివెళ్లాడు. ఏక్రీడాకారునికి జీవితంలో ఇలాంటిరోజు రాకూడదు. దేశంలోని మహిళా రెజ్లర్లుకఠిన దశను ఎదుర్కొంటున్నారని భజరంగ్‌పూనియా వినేశ్‌కర్తవ్యపథ్‌కు వస్తున్న విడియోను ఎక్స్ మీడియాలో పోస్టుచేసారు. మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపుల ఆరోపణలపై బ్రిజ్‌భూషణ్‌సింగ్‌కు వ్యతిరేకంగా సాక్షి మాలిక్, భజరంగ్‌పూనియా, వినేశ్‌ఫొగట్ ఇతర రెజ్లర్లు తీవ్రపోరాటంచేసిన సంగతి తెలిసిందే. ఇటీవల సమాఖ్య ఎన్నికల్లోబ్రిజ్‌భూషణ్ సన్నిహితుడు సంజయ్‌సింగ్ ఎన్నికకావడాన్ని వీరంతా నిరసన వ్యక్తంచేసారు. తాను రెజ్లింగ్‌నుంచి వైదొలుగుతున్నట్లు సాక్షిమాలిక్ ప్రకటించింది. డెఫ్లింపిక్స్ పసిడి విజేత వీరేందర్‌సింగ్‌యాదవ్ కూడా పద్మశ్రీ అవార్డు వెనక్కి ఇచ్చేస్తానని ప్రకటించాడు.



## ప్రాక్టీస్‌సెషన్‌లో వార్నర్ కుమార్తె ఉద్వేగం

### గ్రిల్స్‌లోనుంచి వెళ్లి హాగ్‌చేసుకున్న ఇస్లారోజ్

**సిడ్నీ:** పాకిస్థాన్‌తోజరుగుతున్న సిరీస్‌లో రిటైర్ కాబోతున్న సీనియర్ ఆసీస్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ విశేష ప్రతిభ చూపిస్తున్నాడు. తొలిమ్యాచ్‌లో వార్నర్ 164 పరుగులు భారీ స్కోరుచేసాడు. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం డకౌట్ అయ్యాడు. రెండో టెస్ట్‌లో 36, 3రుపరుగులేచేశాడు. జనవరి 3నుంచి సిడ్నీ వేదికగాజరిగే మూడోటెస్ట్‌కు వార్నర్ రెడీ అవుతున్నాడు. ఈ మ్యాచ్‌తోనే సుదీర్ఘ ఫార్మాట్‌కు వార్నర్ గుడ్‌బై చెప్పనున్నాడు. సాధనచేస్తున్న సందర్భంగా వార్నర్‌కోసం ఆతని చిన్నకూతురు ఇస్లారోస్‌చేసినపని ఇపుడు నెట్టింట వైరల్‌గా మారింది. నాన్నను హాగ్‌చేసుకునేందుకు ఈచిన్నారి ఏకంగా గ్రిల్స్‌లోపలినుంచి వెళ్లి తండ్రిని హాగ్‌చేసుకుని మళ్లీ వెనక్కి అదే గ్రిల్స్‌లోపలినుంచి వచ్చింది. ఈ విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. నాన్నా నువ్వునాప్రాణం అనినా అనే సాంగ్‌తో ఫ్యాన్స్ ఈవిడియోను షేర్‌చేస్తున్నారు. టెస్ట్‌క్రికెట్‌లో వార్నర్ 111 మ్యాచ్‌లు ఆడి 44.58 పసగటుతో 8695 పరుగులుచేసాడు. వీటిలో 26 శతకాలు, 36 అర్ధసెంచరీలున్నాయి. ఈ ఏడాది మూడు ఫార్మాట్లలోకలిపి డేవిడ్ వార్నర్ 40 ఇన్నింగ్స్‌లో 37.45 సగటుతో 1498 పరుగులుచేసాడు. ఇందులో నాలుగుశతకాలతోపాటు ఎనిమిది అర్ధసెంచరీలున్నాయి.



## మిస్టర్‌కూల్‌కు పాక్ యాంకర్ ఆహ్వానం

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్‌ధోనీ తన ఆటతీరు వ్యక్తిత్వంతో అందరినీ ఆకట్టుకున్నాడు. ధోనీకి పాకిస్థాన్‌నుంచి ఆహ్వానం వచ్చింది. ఎందుకంటే పాకిస్థాన్‌లో ఆహారం ఎంతో బాగుందని తనకు నచ్చిందంటూ కెప్టెన్‌కూల్ చెపుతున్న విడియో ఒకటి సోషల్‌మీడియాలో వైరల్ అయింది. అక్కడికి వెళ్లండంటూ విడియోలో ఒక వ్యక్తి ధోనీకి సలహాకూడా ఇచ్చాడు. ఈ విడియోపై పాకిస్థాన్ స్పోర్ట్స్ యాంకర్ ఫకర్ ఆలం స్పందించారు. పాకిస్థాన్ ఆహారాన్ని దోనీ ఇష్టపడటంపై ఆయన సంతోషం వ్యక్తంచేసారు. కేవలంక్రికెట్‌కోసమే కాకుండా ఆహారం తినేందుకు ఓసారి పాకిస్తాన్‌కు రావాలని హృదయపూర్వకంగా ధోనీని ఆహ్వానించారు. ఈమేరకు ఆయన ఎక్స్ మీడియాలో వెల్లడించారు. ధోనీ ఇటీవల తన హెయిర్‌స్టైల్‌గురించి ఆసక్తికర విషయాలుకూడా వెల్లడించాడు. గతంలో తాను యాడ్‌ఫిలంకోసం వెళ్లినపుడు మేకప్, హెయిర్‌స్టైల్‌కోసం కొన్ని నిమిషాల సమయమే తీసుకునేవాడినని అన్నాడు. కానీ ఇపుడు మాత్రం గంటకుపైగా పడుతోందన్నాడు. దీన్ని కొనసాగించడం కాస్త కష్టమే అయినా తన అభిమానులకోసంమరికొంతకాలం ఆస్టైల్‌లోనే ఉంటానన్నాడు.




## సమష్టిగా రెండోస్థానంలో హారిక

**సామర్‌ఖండ్(ఉజ్బెకిస్తాన్):** ప్రపంచ బ్లిట్జ్ చెస్ ఛాంపియన్‌షిప్ మహిళల విభాగంలో తొమ్మిదోరౌండ్ తర్వాత భారత గ్రాండ్ మాస్టర్ద్రోణవల్లి హారిక ఏడుపాయింట్లతోమరో నలుగురితో కలిసి ఉమ్మడిగా రెండోస్థానంలో నిలిచింది. హారిక ఆరు గేముల్లో గెలిచి, రెండుగేమ్‌లు డ్రాచేసుకుని ఒక గేమ్‌లో ఓడిపోయింది. నేడు మిగిలిన ఎనిమిది రౌండ్‌గేమ్‌లు జరుగుతాయి. భారత్‌కే చెందిన దివ్యదేశ్‌ముఖ్ ఆరుపాయింట్లతో 13వ ర్యాంక్‌లో, ఆరుపాయింట్లతో నూతక్కిప్రియాంక 24వ రానయంక్‌లోక ఒనసాగింది. రక్షిత కోనేరు హంపి 5.5 పాయింట్లతో వరుసగా 28వ 31వ ర్యాంకుల్లో ఉన్నారు. ఓపెన్ విభాగంలో 11 రౌండ్ల తర్వాత గ్రాండ్ మాస్టర్లు నిహాలత్ సరీన్, ఇరిగేశి అర్జున్ 8.5 పాయింట్లతోమరోఐదుగురితో కలిసి ఉమ్మడిగా అగ్రస్థానంలో ఉన్నారు. మిగిలిన పదిరౌండ్లు కూడా కొనసాగుతున్నాయి

# వాణిజ్యం

## రూ.25 కోట్లు కట్టాల్సిందే అంటున్న విప్రో


**ముంబై, డిసెంబరు 30:** ఐటి కంపెనీల మధ్య పోటీ కారణంగా ఏర్పడుతున్న సమస్యలు ప్రస్తుతం తారా స్థాయికి చేరుకుంటున్నాయి. ఇందుకు కాగ్నిజెంట్ అసలు కారణంగా నిలుస్తోంది. వాస్తవానికి ఐటి దిగ్గజం విప్రో మాజీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ జతిన్ దలాల్ కంపెనీని వీడి ప్రత్యర్థి కాగ్నిజెంట్‌లో చేరటంతో వివాదం మొదలైంది. విప్రో దీనిని చాలా సీరియస్‌గా తీసుకుని బెంగళూరు కోర్టులో వ్యాజ్యం దాఖలు చేసింది. జతిన్ కంపెనీలో ఉద్యోగం మానేసిన తర్వాత యేడాది గడవక ముందరే ప్రత్యర్థి సంస్థలో చేరడం నాన్-కాంపిటేట్ నిబంధనల ఉల్లంఘన అంటూ కోర్టుకు తెలిపింది. నిబంధనలు పాటించనందుకుగాను దలాల్ నుంచి నష్టపరిహారంగా రూ.25.15 కోట్లను విప్రో డిమాండ్ చేసింది. పైగా ఈ యేడాది కాలానికి 18శాతం వడ్డీని కూడా డిమాండ్ చేసింది. వాస్తవానికి సుదీర్ఘ కాలం కంపెనీలో పనిచేసిన దలాల్ విప్రోలో చివరిగా పనిచేసిన తేదీ నవంబరు 30, 2023. వాస్తవానికి కాగ్నిజెంట్‌లో తన కొత్త పాత్రలో 2024 ప్రారంభంలో పదవీ విరమణ చేయాలనుకుంటున్న జాన్ సీగ్మండ్ బాధ్యతలు స్వీకరించనున్నారు. సెప్టెంబరులో రాజీనామా చేస్తున్న



తరుణంలో దలాల్ తన ఇతర కెరీర్ అవకాశాలను కొనసాగించడానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో అప్పట్లో కంపెనీ ఆయన స్థానంలో అపర్ణసి అయ్యర్‌ను సిఎఫ్‌ఓగా నియమించింది. కాగ్నిజెంట్‌లో తన కొత్త పాత్రలో దలాల్ ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక ప్రణాళిక అండ్ విశ్లేషణ, అకౌంటింగ్ అండ్ కంట్రోలర్‌షిప్, పన్ను, ట్రెజరీ, అంతర్గత ఆడిట్, కార్పొరేట్ అభివృద్ధి, పెట్టుబడిదారుల సంబంధాలు అండ్ ఎంటర్‌ప్రైజ్ రిస్క్ మేనేజ్‌మెంట్ వంటి వివిధ ఆర్థిక విధులను పర్యవేక్షిస్తారు. అయితే వరుస రాజీనామాలు కంపెనీని ఇటీవల ఆందోళనకు గురి చేస్తున్నాయి.

## పిఐడిఎఫ్ పథకం గడువు పొడిగించిన ఆర్‌బిఐ


**న్యూఢిల్లీ, డిసెంబరు 30:** పేమెంట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ (పిఐడిఎఫ్) పథకాన్ని రెండేళ్లపాటు ఆర్‌బిఐ పొడిగించింది. ఈ పథకం 31 డిసెంబరు 2025 వరకు అందుబాటులో ఉంటుంది. దాని లబ్ధిదారుల కవరేజీని పెంచడానికి సిఎం విశ్వకర్మ యోజన లబ్ధిదారులను పిఐడిఎఫ్ పథకం కింద వ్యాపారులు రెండేళ్లపాటు డిసెంబరు 2025 వరకు పొడిగించింది. దీంతో పాటు 'సౌండ్ బాక్స్' పరికరాలు, 'ఆధార్'తో అనుసంధానించబడిన బయోమెట్రిక్ పరికరాలను చేర్చడం ద్వారా సబ్సిడీ ఇచ్చే పరిధిని విస్తరించింది. నవంబరు 30, 2023 నాటికి పిఐడిఎఫ్ కార్పస్ రూ.1,026.37 కోట్లుగా ఉంది. భారతీయ రిజర్వ్ బ్యాంకు పిఐడిఎఫ్ పథకాన్ని జనవరి 2021లో మూడేళ్లపాటు ప్రారంభించింది. టైర్-3 నగరాల నుంచి టైర్-6 నగరాలు, ఈశాన్య రాష్ట్రాలు, జమ్మూకశ్మీర్, లఢఖ్‌లకు చెల్లింపుల మౌలిక సదుపాయాలను పెంచడం ఈ పథకం లక్ష్యం. పేమెంట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ పథకాన్ని రెండేళ్లపాటు ఆర్‌బిఐ పొడిగించింది. ఈ పథకం 31 డిసెంబరు 2025 వరకు అందుబాటులో ఉంటుంది. దాని లబ్ధిదారుల కవరేజీని పెంచడానికి పిఎం విశ్వకర్మ యోజన లబ్ధిదారులను పిఐడిఎఫ్ పథకం కింద వ్యాపారులుగా చేర్చారని ఆర్‌బిఐ ఒక ప్రకటనలో తెలిపింది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా జనవరి 2021లో మూడేళ్ల కాలానికి పిఐడిఎఫ్‌ని ప్రారంభించింది. దిగువ శ్రేణి నగరాలు, పట్టణాలు, ఈశాన్య రాష్ట్రాలు, జమ్మూకశ్మీర్, లఢఖ్ రాష్ట్రాల్లో పాయింట్




గా చేర్చారని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఒక ప్రకటనలో తెలిపింది. మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి (పిఐడిఎఫ్) పథకాన్ని ఆఫ్ సేల్ టెర్మినల్, క్యూఆర్ కోడ్ మొదలైన చెల్లింపు అంగీకార సౌకర్యాలను స్వీకరించడాన్ని ప్రోత్సహించడం పిఐడిఎఫ్ పథకం లక్ష్యం. ఈ పథకంలో ప్రభుత్వం పెట్టుబడి పెట్టిన మొత్తం ప్రస్తుతం వెయ్యి కోట్ల రూపాయల కంటే ఎక్కువ.

## ఇన్నోవా క్యాప్టాబ్ బంఫర్ లిస్టింగ్..

**ముంబై, డిసెంబరు 30:** ఇంటిగ్రేటెడ్ ఫార్మాస్యూటికల్ కంపెనీ ఇన్నోవా క్యాప్టాబ్ షేర్లు స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ అయ్యాయి. ఈ స్టాక్ బిఎస్‌ఇలో రూ.456.10వద్ద లిస్ట్ కాగా ఎన్‌ఎస్‌ఇలో రూ.452 వద్ద లిస్టయింది. దీని ఇష్యూ ధర రూ.448తో పోలిస్తే ఇది 1.81శాతం ప్రీమియంలో లిస్ట్అయింది. ఇన్నోవా క్యాప్టాబ్ గ్రే మార్కెట్ ప్రీమియం ఎక్కువగా ఉన్నప్పటికీ స్టాక్ మార్కెట్‌లో తక్కువ ప్రీమియంలోనే లిస్ట్ అయింది. కానీ తర్వాత పెరిగింది. ఇన్నోవా క్యాప్టాబ్ ఐపిఒ కోసం డిసెంబరు 21 నుంచి డిసెంబరు 26 తెరచి ఉంది. ఈ ఐపిఒ ఎక్కువ సార్లు సబ్‌స్క్రైబ్ అయింది. 22 ప్రీమియంలో ట్రేడవుతున్నాయి. ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌లో రూ.320కోట్ల వరకువిలువైన తాజా ఈక్విటీ షేర్లు, 5,580,357 షేర్ల విక్రయానికి ఆఫర్ ఉన్నాయి. ఐపిఒ ధరలశ్రేణి ఒక్కో షేరుకు రూ.426-448గా ఉంది. ఇన్నోవా క్యాప్టాబ్ ఒక ఇంటిగ్రేటెడ్ మెడిసిన్ కంపెనీ.పరిశోధన, అభివృద్ధి, తయారీ, ఔషధపంపిణీ, ఎగుమతితో సహా ఔషధాల యొక్క వివిధ రంగాల లో ఇది ఉనికిని కలిగిఉంది. ఐపిఒ ప్రతి షేరు ముఖవిలువ రూ.10. ఇన్వెస్టర్లు కనిష్టంగా 33షేర్లను కొనుగోలుచేయాలని కంపెనీ షరతు విధించింది.




## జనవరి నుంచి మారిపోతున్న రూల్స్..

**ముంబై, డిసెంబరు 30:** ప్రతి నెల ప్రారంభంలో కొత్త నిబంధన అమల్లోకి వస్తుంటాయి. అయితే ఇవి సాధారణ ప్రజలపై ఆర్థికంగా కూడా ప్రభావితం చేస్తుంటాయి. ముందుగా వీటి ప్రభావాన్ని మనం తెలుసుకోవాల్సి ఉంటుంది. కాబట్టి 2024 కొత్త సంవత్సరంలో జనవరి 1 నుంచి అమలు చేయ బోయే కొత్త నిబంధనలను పరిశీలిస్తే, సిమ్ కార్డుల విషయంలో కొత్త నిబంధనలు అమల్లోకి వస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న పేపర్ ఆధారిత కెవైసి రిజిస్ట్రేషన్ పద్ధతుల స్థానంలో పేపర్‌లెస్ కెవైసి సిస్టమ్ ప్రవేశపెట్టబడుతోంది. అయితే కొత్త మొబైల్ కనెక్షన్ల కొనుగోలు నిబంధనలలో ఎలాంటి మార్పులేదు. అలాగే బ్యాంకుల్లో కెవైసి సమర్పించేందుకు ఇకపై వాట్సాప్ లేదా ఇ-మెయిల్‌లో అవసరమైన వివరాలను పంపొచ్చు.ముఖ్యంగా యుపిఐ వినియోగదారులకు ముఖ్యమైన అప్‌డేట్ ఉంది. ఎన్‌పిసిఐ ఆదేశాల మేరకు పేమెంట్స్ సర్వీస్ ప్రొవైడర్లు యేడాది నుంచి వినియోగంలో లేని యుపిఐ ఐడిలను డీయాక్టివేట్ చేయనున్నాయి. అందువల్ల నిర్దేశించిన కాలంలో ఒక్క ట్రాన్సాక్షన్ కూడా చేయని యుపిఐ ఐడిలను డిజిటల్ చెల్లింపులకు కొత్తయేడాది నుంచి అందుబాటులో ఉండవని ఖాతాదారులు గుర్తించుకోవాలి. రాజస్థాన్ రాష్ట్రంలోప్రధాన మంత్రి ఉజ్వల యోజన కింద ప్రస్తుతం ఉన్న సిలిండర్ ధర రూ.500 నుంచి రూ.450కి ఇవ్వబడుతుంది. దీంతో వినియోగదారులకు ఒక్కో సిలిండర్‌కు రూ.50ని అదనంగా ఆదా చేసుకోనున్నారు. ఆదాయపు పన్ను విషయంలో అత్యంత ముఖ్యమైన అప్‌డేట్ ఉంది. ఆలస్యపు రిటర్న్ లేదా సవరించిన పన్ను రిటర్నులను దాఖలు చేయడానికి చివరి తేదీ డిసెంబరు 31గా ఉంది. సాధారణంగా ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయడానికి జులై 31 చివరి తేదీ అని గుర్తుంచుకోవాలి. అయితే గడువులోపు రిటర్న్ దాఖలులో విఫలమైతే రూ.5వేలు జరిమానా విధించబడుతుంది. కానీ సవరించిన రిటర్న్ ఫైలింగ్ ఉచితమే. సకాలంలో దాఖలు చేసిన పన్ను రిటర్న్‌లలో తప్పులు లేదా లోపాలు ఉన్నట్లయితే వాటిని సవరించేందుకు ఇది వెలుసుబాటు కల్పిస్తుంది. చివరిగా కొత్త యేడాదిలో బ్యాంకు లాకర్ల నిబంధనలు మారుతున్నాయి. దీని ప్రకారం బ్యాంకుల్లో లాకర్లను కలిగి ఉన్న కస్టమర్లు రివైజ్డ్ బ్యాంకు లాకర్ అగ్రిమెంట్‌పై సంతకం చేయాల్సి ఉంటుంది. అలా చేయడంలో విఫలమైతే మరుసటి రోజువారి లాకర్లు నిలిపివేయబడతాయి. డిసెంబరు 31లోగా ఈ ఒప్పందంపై సంతకం చేయాలని బ్యాంకులు ఖాతాదారులకు సూచించాయి.




## బంగారం పెట్టుబడిలో వెనకబడిన ఉత్తర భారతం..

**ముంబై, డిసెంబరు 30:** భారతీయ కుటుంబాలకు అత్యంత ఇష్టమైన లోహం బంగారం. అందంగా కనిపించడంతో పాటు భవిష్యత్తును తీర్చిదిద్దు కోవడానికి కూడా ఇది చాలా ఉపయోగపడుతుంది. భారతీయ కుటుంబాలు తమ పొదుపును బంగారంలో పెట్టుబడి పెడుతున్నా యి. గత యేడాది కాలంగా ఇదిబాగా పెరిగింది. 2022 లో 15శాతం కుటుంబాలు బంగారంలో పొదుపు చేయగా, 2023నాటికి ఈసంఖ్య 21 శాతానికి పెరిగిందని మనీ9 సర్వే వెల్లడించింది. బంగారంపై పొదుపు చేసేవారు పెరగడానికి ధరల పెరుగుదల ఒక కారణంగా గత యేడాది కాలంలో బంగారం అద్భుతమైన రాబడిని ఇచ్చింది. సావరిన్ గోల్డ్ బాండ్ వంటి ప్రయత్నాలు కూడా ప్రభుత్వం చేసింది. దీంతో బంగారం వైపు ఎక్కువ మంది మొగ్గుచూపారు. బంగారం కొనుగోళ్ల తీరు చూస్తుంటే, ఉత్తర, దక్షిణ భారతాల మధ్య తేడా స్పష్టంగా కనిపిస్తోంది. గత యేడాది ఇక్కడ వెస్ట్ ఇండియా ఆధిపత్యం కనిపించింది. 2022 సర్వేలో 51శాతం కుటుంబాలతో సూరత్ నంబర్‌వన్ నగరంగాఉంది. రెండవ, మూడవ నగరాలలో కృష్ణ, థానే పేర్లు ఉన్నాయి. అయితే ఈ యేడాది మూడు నగరాలు కొత్తవే. బెంగళూరు 2023లో 69శాతం కుటుంబాలతో ముందంజలో ఉంది. దీని తర్వాత తిరువనంతపురం వస్తుంది. ఇక్కడ 66శాతం కుటుంబాలు బంగారంలో పొదుపు చేస్తున్నాయి. ఈ సారి అత్యంతషాక్ ఇచ్చే పేరు ఒకటి బయటకు వచ్చింది. అదే డార్జిలింగ్. దీనిని బట్టి డార్జిలింగ్‌లో ప్రజల ఆదాయం ఎలా పెరిగిందో తెలుస్తోంది. బంగారంలో పెట్టుబడులు పెట్టే నగరాల గురించి చెప్పాలంటే, ఇక్కడ తూర్పు, దక్షిణ భారతదేశాల స్పష్టమైన ఆధి పత్యం కనిపిస్తుంది. 57శాతం కుటుంబాలు బంగారంపై పెట్టుబడి పెట్టడంతో జల్‌పైగురి నాలుగో నగరంగా అవతరించింది. దీని తర్వాత శివమొగ్గ, పశ్చిమ మేదినీపూర్ వస్తాయి. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో కూడా బంగారంలో పెట్టుబడులు పెట్టే టాప్ 10 నగరాల్లో చేరింది. రాజ్‌కోట్, కోయంబత్తూర్, ఫరీదాబాద్ వంటి ఇతర నగరాలు టాప్ 10 రాష్ట్రాల్లో ఉన్నాయి. ప్రఖ్యాత గ్లోబల్ ఏజెన్సీ ఆర్‌టిఐ ఇంటర్నేషనల్ ఈ సర్వే చేసింది.




## యేడాది చివరిలో బ్యాంకులకు గట్టి షాక్..

**న్యూఢిల్లీ, డిసెంబరు 30:** దేశీయ పన్నుల వసూళ్ల వేగం పుంజుకున్నాయి. ఆదాయపు పన్ను శాఖ ఏఐ వినియోగం కాసులు కురిపిస్తుండగా, అటు జిఎస్‌టి అధికారులు సైతం ఏమాత్రం వెనకకు తగ్గకుండా రావాల్సిన బకాయిలను ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. రెండు ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజాలకు జిఎస్‌టి విభాగం గట్టి షాక్ ఇచ్చింది. భారీ మొత్తంలో ట్యాక్స్ చెల్లించాలంటూ నోటీసులు పంపించింది. ఐసిఐసిఐ బ్యాంకును 26.8 కోట్లు, కోటాక్ మహీంద్రా బ్యాంకును 62.3 లక్షలు కట్టాలని ఆదేశించింది. ఈ మేరకు ఇరువురు రుణదాతలూ డిమాండ్ నోటీసులు అందుకున్నారు. 24.37 కోట్ల పన్నులనుగానూ 2.43 కోట్ల జరిమానా కలిపి మొత్తం 26.8 కోట్లు పే చేయాలని తమిళనాడు జిఎస్‌టి డిపార్ట్‌మెంట్ నోటీసులు అందించినట్లు ఐసిఐసిఐ బ్యాంకు తన స్టాక్ ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో పేర్కొంది. ఇక ఒడిశాకు చెందిన జిఎస్‌టి మరియు ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ నుంచి తమకు షోకాజ్ కమ్ డిమాండ్ ఆర్డర్స్ వచ్చినట్లు కోటాక్ మహీంద్రా బ్యాంకు స్పష్టం చేసింది. 5.1 లక్షల జరిమానాతో పాటు 57.20 లక్షల టాక్స్ చెల్లించాలని అందులో పేర్కొన్నట్లు వెల్లడించింది. కాగా ఇరు బ్యాంకులూ ఈ వ్యవహారంపై అప్పీల్ దాఖలు చేయనున్నట్లు ప్రకటించాయి. తమ వాదనలకు మద్దతుగా తగిన ఆధారాలు ఉన్నట్లు తెలిపాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.